A-000~~17~~

172



THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT

Fiftieth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 11th September, 1967.

The House met at Three of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

REPUBLIC FORGE COMPANY

726—

*1479-(X) Q.— Sarvasri Y. Venkat Rao (Vemur) Badri Vishal Pitti (Maharajgunj), K. Butchi Rayudu (Kovvuru), B. Ratnasabhapathy (Rajampeta), Ahmed Hussain (Sitarambagh):— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government proposes to take over the Republic Forge Company and run it as a public sector undertaking and if so, when;

(b) whether the Government of India have offered any financial assistance by way of loans to the State Government to take over and run it and if so, how much; and

(c) the total amount of money invested either as loans or guarantees so far in the company by the State Government?

The Chief Minister (Sri K. Brahmananda Reddy):— (a); (b) and (c) A Statement is placed on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE.

[Vide Answer to Clauses (a), (b) and (c) of L. A. Q. No. 726 *1479-(X)]

Ms. Republic Forge Company Limited, is an industrial undertaking in Hyderabad licensed for the manufacture of special Steel and Alloy Forgings. The Company entered into a contract with M/s. Renault Engineering Company, Paris, for the supply of plant and machinery for 17.2 million N F (Rs. 1.69 crores before devaluation)

for their Forging Plant at Hyderabad. The payment for the plant and machinery was to be made in 20 equal half yearly instalments commencing from a date six months after the date of the last shipment. This agreement between Republic Forge Company and Renault Engineering Company was concluded on the 31st July, 1962. Article 10 of the Agreement provides for the issue of an irrevocable guarantee by the Andhra Pradesh Industrial Corporation on behalf of Republic Forge Company to Renault Engineering Company guaranteeing the repayment of the principal and interest on the value of the machinery in accordance with the deferred payment arrangements.

2. At the request of Republic Forge Company and with the approval of the State Government, the Andhra Pradesh Industrial Development Corporation (an undertaking wholly owned by the State Government) issued on May 2, 1963 a Letter of Guarantee in favour of Renault Engineering Company guaranteeing that in case the Republic Forge Company failed to effect payment of any of the instalments of deferred payment, the Corporation would make such payment. Subsequent to the issue of the guarantee by the Corporation to Renault, Engineering Company the original agreement between Renault Engineering Company and Republic Forge Company was altered in respect of the items of machinery to be inspected and their prices. A revised list of machinery was substituted for the original list and the total price of the revised list of machinery is lower by about Rs. 13 lakhs. When consulted by the Andhra Pradesh Industrial Development Corporation, the National Indutrial Development Corporation expressed the view that the revised machinery was more modern and was expected to give the same out-turn.

3. M/s. Republic Forge Company, had carried on negotiations with the Central Financing Institutions for several months for having capital underwritten and for securing loan assistance. Excepting the Industrial Financial Corporation of India which had agreed to underwrite a small portion (Rs. 5 lakhs) of the capital issue (Rs. 120 lakhs) and to grant a loan of Rs. 40 lakhs the other institutions viz. Life Insurance Corporation, Industrial Credit and Investment Corporation of India Ltd, evinced no interest in the project. Early in February 1966, the Managing Director of the Company informed the Andhra Pradesh Industrial Development Corporation that the promoters were diffident of getting the capital underwritten and were unwilling to contribute further sums for the execution of the project.

4. Meanwhlie, the machinery to be suppiled by Renault arrived at Bombay Port, the last consignment reaching there about November, 1965. Since the Company was not in a position to pay all the dues and take charge of the machinery, demurrage started to accrue. As the machinery constituted the main security for the Andhra Pradesh Industrial Development Corporation for the guarantee given by it, the Corporation, with the approval of the State Government, advanced sufficient money to the company to enable it to pay the ocean freight, port charges, and demurrage etc., and to remove the machinery to a bonded warehouse. Customs duty on a part of the machinery was paid about a year ago. The balance of the customs duty was also paid recently with the aid of a short term loan of Rs. 05 lakhs (for a period of 6 months) taken by the Corporation from the State Bank of Hyderabad on the guarantee of the Government. The

Corporation has also been advancing money to the Republic Forge Company to enable it not only to meet other essential obligations, e. g., deferred payments to the machinery suppliers which fell due in May and November 1966 and May 1967, contractors' bills for civil construction, steel structures etc., but also to proceed with the civil constructions and the installation of the machinery. After taking delivery of the machinery it was open to the Corporation not to have done anything further in regard to the project; it might have left further civil construction and installation of machinery to such new party as might take over the project. Such a step would, however, have been fatal, as the heavy burden of interest charges resulting from delay would have made the project unattractive. The total amount so far advanced by the Andhra Pradesh Industrial Development Corporation to the Company is about Rs. 100 lakhs. Nearly 80% of the work on the construction of the factory buildings has been completed and the rest of the work is expected to be finished by the end of July. The machinery has also been erected in part and is being used for executing small local orders. So far 12 units have been erected in the Tool Room, 6 units have been erected in the Forge Shop while 1 unit has been erected in the treatment shop. All 129 cases containing machinery have been received at site. The project is likely to be ready for production by November–December this year.

5. While advancing money to the Republic Forge Company the Andhra Pradesh Industrial Development Corporation also arranged for the co-option of a sufficient number of its nominees on the Board of Directors of Republic Forge Company so that it could have control over the management of the Company's affairs. An officer of the State Industries Department has also been nominated as a Director of Republic Forge Company Limited to be in-charge of the day-to-day working.

6. While according approval to the Andhra Pradesh Industrial Development Corporation to advance money to the Republic Forge Company for the purposes mentioned above, the State Government at the same time asked the Government of India whether they would be interested in taking over the project and implementing it. The Ministry of Defence Production was requested in March 1966 to consider whether the Praga Tools Factory at Hyderabad (which is a Public Sector Undertaking controlled by that Ministry) could take over the plant as one of its activities. The State Government were informed by the Government of India that the Ministery of Defence Production was not interested in this proposal. In view of the fact that the State Government did not have adequate resources to take over the project entirely and run it in the public sector, the Industrial Development Corporation was then advised to negotiate with private parties who may be interested in investing the necessary amount and operating the enterprise. The Corporation conducted discussions with a number of parties as to the quantum of investment required and the means by which the enterprise could be operated in the private sector by any one of them.

7. Meanwhile, the Government of India informed the State Government early in June, 1967 that they would be prepared to provide the amount necessary for the implementation of the project as a loan if the State Government were willing to operate it in the public

sector. In view of this development, it was considered that further negotiations with the private parties were unnecessary and that with the assistance kindly made available by the Government of India, it would be possible to operate the Republic Forge Plant in the public sector itself. After discussions between the representatives of the State and Central Governments, it has now been agreed that an amount of Rs. 2.5 crores in the shape of a loan would be made available from the Government of India to the State Government for investment by the latter directly or through any agency, in the Forge project and that the management of the project would be taken over by the State Government or any of its agencies.

8. The State Government propose to entrust the management of the project to the Andhra Pradesh Industrial Development Corporation which has already assumed control of the Company since April, 1966. The terms and conditions of the loan from the Government of India are awaited and the exact manner in which the loan assistance being provided by the Government of India should be made available to the Republic Forge Company is now under consideration of the State Government. The Government of India have been requested to release the loan assistance during the current financial year since the project is expected to be commissioned by the end of 1967.

9. The State Government appreciate the generous offer of assistance made by the Government of India which has solved the problem of financing the project and hope that with this new development, the Republic Forge Project, which has passed through a chequered history, will operate in the public sector and contribute significantly to the growth of the engineering industry in the State.

శ్రీ బి. రత్నసభాపతి :— ఈ కంపెనీలో ప్రైవేటువారు డైరెక్టర్సుగా ఎంత మంది ఉన్నారు. వారికి షేర్సు మొట్టమొదట ఎన్నెన్ని allot చేశారు ? వారు ఎంత డబ్బు కట్టారు ? తరువాత మళ్లీ ఆ షేర్సులో నుంచి ఎంత withdraw చేసుకొన్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ప్రస్తుతానికి ఉన్న డైరెక్టర్సు మన ఆఫీసర్సు— డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తరఫున ఉన్నటువంటివారు. వెనక company sponsor చేసినప్పుడు, promote చేసినప్పుడు—కొంతమంది డైరెక్టర్సుగా ఉన్నారు. వారు సకాలములో డబ్బు కట్టనందువల్ల వారి డైరెక్టర్ షిప్ పోయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— ఆ కంపెనీ నడవడానికి ప్రభుత్వం ఎంత అడ్వాన్సు చేసింది ? అది నడవడానికి ప్రయత్నం చేస్తున్నదా ? దాని progress ఎట్లా ఉన్నది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అదంతా యీ నోట్‌లో యిచ్చి ఉన్నాము. ప్రోగ్రెస్ బాగానే ఉన్నదని చెప్పవచ్చును— It is exepected to be commissioned by the end of this year.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు అంతా వదిలిపెట్టిపోతే ఆ orphan child కు గవర్నమెంటు ఎంత డబ్బు పెట్టింది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనిలో నష్టం అనే క్వశ్చన్ లేదు. ఈ కంపెనీ promote చేసినప్పుడు వారు రెనాల్ట్ కంపెనీ వారితో మెషినరీ కొరకు అగ్రిమెంటు enter అయినారు. దాని ప్రకారం deferred payments యీ కంపెనీవారు చేయలేక పోతే Industrial Development వారు చేస్తామని గ్యారంటీ యిచ్చారు. ఆ మెషినరీ బొంబాయి రేవుకు వచ్చి కంపెనీవారు డబ్బు కట్టలేకపోయిన పరిస్థితిలో డెమరేజి వగైరా ఎక్కువ అవుతున్నందువల్ల Industrial Development Corporation యింతవరకు దాదాపు 50 లక్షల పైచిలుకు యిచ్చారు. కాబట్టి నష్టమనే క్వశ్చన్ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—50 లక్షలు అంటున్నారు. ఇచ్చిన డబ్బు కోటి దాటిపోయింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఈ రిపోర్టులో ఆ అంకెవున్నది. నష్టంఅంటూ లేదు. There is no question of Government having in curred any loss.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— దీనిలో నష్టం, లావాదేవీలు ఏవీ లేవంటున్నారు. కాని యీ స్టేట్‌మెంట్ బట్టి చూస్తే. "The Republic Forge Project has passed through a chequered history" అన్నారు. ఆ chequerd history వివరాలు ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అంటే మొదట లైసెన్సు పొందినవారు ఒకరు. తరువాత ధర్మతేజ వారితోబాటు యింకా కొంతమంది కలసిన వారికి అది transfer అయినది. తరువాత యీ deferred payment, దానికి గ్యారంటీ చేయడం, ఆ కంపెనీవారు కట్టలేకపోవడం, Industrial Development Corporation డబ్బు యివ్వడం అదంతా జరిగింది. తరువాత మనం యింకా డబ్బు పెట్టవలసి వచ్చినప్పుడు third parties తో collaborate చేయాలని ప్రయత్నం చేశాడం; అది చేస్తుండగా Government of India రూ. 2.5 కోట్లు లోనుగా యిస్తున్నామని వ్రాయడం వారికి మనం thanks చెప్పడం...ఆ విధంగా జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు :—ఇదంతా మోసం, నష్టం కాదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనిలో నష్టమూ లేదు, మోసమూ లేదు.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— గవర్నమెంటు తీసుకొనుటలో ఉద్దేశం, నష్టం వచ్చిన ప్రతి కంపెనీని గవర్నమెంటు తీసుకొంటుందా; లేక ప్రత్యేకించి అందులో ప్రభుత్వానికి సంబంధం ఉన్న మనుషులు ఉండటంవల్ల తీసుకొన్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రభుత్వానికి సంబంధించిన మనుషులు ఎవరూ లేరు. ఇతర మిత్రులకు సంబంధించిన వారు ఉన్నారేమో నాకు తెలియదు. కాని, నష్టమని ఎట్లా చెబుతున్నారో నాకు అర్థం కావడంలేదు.

Sri B. Rathna Sabhapathy ;—" An Officer of the State Industries Department has also been nominated " అన్నారు. ఇదివరకు ఉన్న డైరెక్టర్సు ఉండి ఈయన యింకొక డైరెక్టరుగా వస్తున్నారా ? లేక ఇదివరకుఉన్న డైరెక్టర్లను పంపి, వారి shares amount కూడ pay చేసి పంపేశారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—షేర్సు తీసుకోలేదు. ఇదివరకు కొంతమంది డైరెక్టర్సు ఉండి, వారంతా పోయారు. For instance—ధర్మతేజా గారు, హనుమంతరావు గారు డైరెక్టర్సుగా ఉండినారు; ఇంకా ఎవరెవరో ఉండినారు. వారంతా పోయారు.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—ఈ నోట్‌లో యీ కంపెనీ కొంత పని చేస్తున్నదన్నారు. ఈ మెషినరీ వర్కింగ్‌లో పెట్టినందువల్ల వచ్చిన మొత్తాలు ఎంత ఉన్నవో చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లేదండి. పేజి 3లో – the total amount so far advanced by the Addhra Pradesh Industrial Development Corporation to the Company is about Rs. 100 lakhs. Nearly 8% of the work on the construction of the factory buildings has been completed and the rest of the work is expected to be finished by the end of July. The machinery has also been erected in part and is being used for executing small local orders. So far 12 units have been erected in the Tool Room, 6 units have been erected in the Forge shop while 1 unit has been erected in the treatment shop. All 129 cases containing machinery have been received at site. The project is likely to be ready for production by November–December this year."

శ్రీ ఎ. మాధవరావు :—Small local orders—ఎంతమాత్రం ఉన్నవి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నాకూ తెలియదు – I have no information here, Sir.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—ఈ రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి గాని మరొకరికి గాని మన రాష్ట్రంలో, లైసెన్సులు యివ్వడంవల్ల litigations రావడం, production లేకపోవడం జరుగుతున్నది. కొత్తగూడెంలో Fertilizers కు సంబంధించి అదే జరిగింది. ఇకముందు ప్రైవేటు వారికి లైసెన్సులు యివ్వకుండ పబ్లిక్ సెక్టర్‌లోనే చేసేట్లు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Public sector undertakings కు ముందు ప్రయత్నం చేయాలి తప్ప ప్రైవేటు ఇండస్ట్రీస్ వారికి యివ్వకూడదంటే చాల పొరపాటండి; చాల తప్పు.

శ్రీ బి. రత్నసభాపతి :—డైరెక్టర్సు లేరన్నారు. State Industries Department నుంచి ఆఫీసరును వేసి—working director అన్నారు. వీరుగాక యింకా ఎంతమంది ఉన్నారు ? ఇదివరకు షేర్సు కట్టినవారు డైరెక్టర్సుగా ఉండి వెళ్ళిపోయారా ? వారు మొదట shares కు ఎంతడబ్బు కట్టారు. తరువాత ఎంత withdraw చేశారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Few lakhs కట్టినట్లున్నారు. Total గా—ఎవరు కట్టితేనేమి—20 lakhs కట్టారు.

శ్రీ బి. రత్నసభాపతి :—అందులో ఎంత withdraw అయినది ? withdraw చేసుకొన్నారని తెలిసింది. అది ఎంత ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Withdrawal question arise కాదు.

శ్రీ బి. రత్నసభాపతి :—ఇతర డైరెక్టర్సు ఎవరో చెప్పలేదు.

Sri K. Brahmananda Reddy :—At one time there were M/s. Dharma Teja, B. Hanumantha Rao, Challapalli Raja's son and somebody.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—100 లక్షల రు.లు మన స్టేటు ఫైనాన్స్ కార్పొరేషన్ ఎడ్వాన్స్ చేసింది అన్నారు. ఆ కంపెనీ స్వాధీనం చేసుకొన్నప్పుడు ఆ కంపెనీలో 100 లక్షల రు.లకు తగిన ఆస్థులు ఉన్నవా? ఇపుడు ఎవరిని డైరక్టర్సుగా వేశారో సెలవిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇపుడు వేరే ప్రయివేట్ డైరక్టర్సు ఎవరూ లేరని నా భావము. I think probably the Chairman of the Industrial Development Corporation is there. ఇపుడు రాజుగారు — అక్కడ మేనేజ్ చేయటానికి వేసినటువంటివారు ఉన్నారు. వేరే వారు లేరని నేను అనుకొంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—100 లక్షల రు.లు ఎడ్వాన్స్ చేశామన్నారు. ఆ 100 లక్షల రు. లకు తగిన ఆస్థి ఆ కంపెనీకి ఉన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఈ 100 లక్షల రు.లకు మెషినరీ వచ్చింది. ఆ కంపెనీకి మెషినరీకి గ్యారంటీ ఇచ్చాము. ఆ మెషినరీ వచ్చింది. మెషినరీ ఉన్నది. దండుగ అంటూ ఏమీలేదు.

Sri A. V. Bhanoji Rao (Vishakapatnam) :—Is it not a fact, Sir, that the machinery arrived at Bombay and the Industrial Development Corporation had to advance money to release the machinery from the Bombay dock-yard?

Sri K. Brahmananda Reddy ;—Yes, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందులో నష్టం అంటూ ఏమీ లేదన్నారు. మనం ఒప్పుకొన్న గ్యారంటీలో డెమరేజ్ కూడ ఉన్నదా? మీరు వ్రాసినదాంట్లో డెమరేజ్ పే చేశామన్నారు. ఆ డెమరేజ్ ఎంత పే చేశారు? అది ముందే జాగ్రత్తపడితే నష్టంలేకుండా ఉండేదికదా. అసలు డెమరేజ్ క్రింద ఎంత ఎక్కువ పే చేశారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇక్కడ చెప్పినారు కదా—"As the machinery constituted the main security for the Andhra Pradesh Industrial Development Corporation for the guarantee given by it, the Corporation, with the approval of the State Governme nt, advanced sufficient money to the Company to enable it to pay the ocean freight, port charges, and demurrage etc. and to remove the machinery to a bonded warehouse. Customs duty on a part of the machinery was paid about a year ago." Because there was a default of the then promoters, naturally some demurrage had to be incurred there and it was paid.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ మొత్తం ఎంత ? అసలు ఒరిజినల్ క్రెడిట్ ఎంత ? డెమరేజ్ ఎంత పే చేశాము ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ ఫిగర్ నా దగ్గర లేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది చాలా అవసరము. అసలు ఉన్న సరుకంతా అక్కడ ఉన్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏమీ లేదు.

ZINC SMELTER PLANT

727—

*1478-(Z) Q.—Sarvasri K. Govinda Rao, S. R. A. S. Appalanaidu (put by Sri G. Latchanna) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Zinc Smelter Plant originally proposed to be set up at Visakhapatnam has been included in the Fourth Five-Year Plan ; and

(b) If not, what steps the Government propose to take to get it included ?

Sri K. Brahmananda Reddy :—(a) No, Sir.

(b) None at present, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ జింక్ స్మెల్టర్ ఏమి అయింది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అంతా ప్రయత్నం చేశాము. నాలుగవ ప్లాను నుండి దీనిని తీసివేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎందువల్ల తీసివేశారు ? ఆంధ్రులకు వచ్చేది కనుక ఇది పోయిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అని అనుకొనటానికి వీలులేదు. అక్కడ యీ పోలిష్ కొలాబరేటర్స్—వాళ్లతో చర్చలు చేసినపుడు యీ కాన్‌సంట్రేట్స్ ఏవైతే దీనికి కావలెనో, అవి ఇంపోర్ట్ చేసే పద్ధతులతో వారికి ఎగ్రిమెంట్ కుదరలేదు. అందుకని నాలుగవ ప్రణాళికనుండి తీసివేశాము అన్నారు. మళ్ళి యీ మధ్య స్టీల్ అండ్ మైన్స్ మినిస్టర్‌గారు మేము ఆ కన్‌సిడరేషన్ మళ్లీ రివైవ్ చేస్తామని ఒక సభలో చెప్పినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మొట్టమొదట దీంట్లో డిటెయిల్స్ అన్నీ వర్కవుట్ చేసినారు. లొకేషన్ డిసైడ్ చేయలేదు. అపుడు ఒప్పుకొన్నారు. లొకేషన్ ఎపుడైతే వైజాగ్ అన్నారో, దానిని డ్రాప్ చేశారు. దీనికి కారణం ఏమిటో ప్రభుత్వం ఏమైనా కనుక్కొన్నారా? వైజాగ్ లొకేషన్ వచ్చినతర్వాత డ్రాప్ చేశారు. అది చీఫ్ మినిస్టర్‌గారికి జ్ఞాపకం ఉంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది కాదండి. వైజాగ్ లొకేషన్ గురించి తగాదా ఎపుడూ ఏమీ లేదు. మొదటినుండీ అది వైజాగ్ లొకేషన్ అనే. దానికి ఇంకొక

క్లయిమ్‌గాని, ఇంకొక తగాదా కాని ఏమీ లేదు. తర్వాత మనం నీరు వగైరా సదుపాయం కలుగజేస్తామన్నాము. లాండ్ కూడ కొంత ఎంక్వయిర్ చేశాము. గవర్నమెంట్‌కు కొంత ఇచ్చినాము. ఇవన్నీ అయిపోయిన తర్వాత పోలీష్ ఏజన్సీ, వీరికి వచ్చినటువంటి ఎగ్రిమెంట్ డిఫరెన్సులో–వచ్చిందండి. The Steel Minister said, Sir, that he would revive consideration of that.

PRODUCTION CAPACITY OF CEMENT FACTORIES

28 |

*645 Q.—Sri Ch. Rajeswara Rao (Siricilla) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the production in the five cement factories in the State is considerably less than the production capacity;

(b) if so, the steps taken by the Government to increase the production to full capacity ; and

(c) what is average monthly production of cement in various factories of our State ?

Sri K. Brahmananda Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

(c) The monthly average production in the cement factories has been :

1.	M/s. Andhra Cement Co., Vijayawada.	17,184 Tons during 1966
2.	M/s. Ramakrishna Cements, Macherla.	13,085 -do-
3.	M/s. Krishna Cement Works, Tadepalli.	18,791 -do-
4.	M/s. Panyam Cement & Mineral Industries, Bugganipalli.	15,077 -do-
5.	Associated Cement Co., Mancherial.	26,566 Tons during 1965

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— వాటి కెపాసిటీ ఏ మాత్రం తగ్గలేదని మంత్రిగారి సమాధానం బట్టి అనుకోవచ్చునా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కెపాసిటీ తగలేదని కాదు. కొంత తగ్గిన మాట వాస్తవమే. ఉదాహరణకు—లైసెన్సు రేటెడ్ కెపాసిటీ ఆఫ్ ఆంధ్ర సిమెంట్ కంపెనీ విజయవాడ 1,89,000 టన్నులు. 64 లో 1,47,275 టన్నులు చేసినారు. 65 లో 1,92,273 టన్నులు–రేటెడ్ కెపాసిటీ కంటె ఎక్కువ చేశారు. 1966 లో 2,06,216 టన్నులు చేశారు. అట్లా- ప్రతి కంపెనీకి ఆ మూడు సంవత్సరాల ఫిగర్సు ఉన్నవి అనుకోండి. It is not considerably less. But these are due to various ordinary defects or ordinary troubles. For instance, mechanical break-down and repairs, want of imported spares, strike by workers, power restriction, power failure. In Macherla factory the production is small because there was a strike for 74 days.

శ్రీ జి. శివయ్య (పుత్తూరు) :— మంత్రిగారు-సి-కి సమాధానం ఇస్తూ ఆ ఫ్యాక్టరీలలో ప్రతి ఒక నెలలో ఉన్న టోటల్ ప్రొడక్షన్ చెప్పారు. అయితే ఆ ఫిగర్ అక్కడ ఒక షిఫ్ట్ నుండి వచ్చిన సిమెంటా ? మూడు షిఫ్ట్స్ నుండి వచ్చిన మొత్తం సిమెంటా ?

Sri K. Brahmananda Reddy :— These are the total production figures.

Sri G. Siviah :—Is it for one shift or shifts in a day ?

Sri K. Brahmananda Reddy :— Naturally either one shift or as many shifts as they are.

Sri G. Siviah :— Is the Government aware of the fact thet *cement production is shown only for one shift and they are trying to* hide production from other two shifts ?

Sri K. Brahmananda Reddy :— I do not think so, Sir. పవర్ కన్‌సంప్షన్ ఉంది. ఇంకా duration and other things ఉన్నవి. Any way we will see.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :— ఈ ఫ్యాక్టరీలలో తయారైనటువంటి సిమెంట్ మన రాష్ట్ర అవసరాలలో ఎంత భాగం పూర్తి చేస్తుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ సిమెంట్ మొత్తం—ఇది కామన్ పూల్. ఇపుడు డీకంట్రోల్ అయిన తర్వాత పరిస్థితి ఏమిటో నాకు తెలియదు.

శ్రీ సి. వి. కె. రావు :— సిమెంట్ ప్రొడక్షన్ కెపాసిటీ తగ్గలేదని అన్నారు. సిమెంట్‌లో బ్లాక్ మార్కెటింగ్ కూడ తగ్గకుండా ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇపుడు అంత బ్లాక్‌మార్కెట్ ఏమీ ఉన్నట్లు లేదండి.

శ్రీ ఎ. మాధవరావు :— సిమెంట్‌లో సిమెంట్ కంటెంట్‌కన్నా ఇతర కంటెంట్స్ ఎక్కువగా ఉన్నవి. సిమెంట్ అతుక్కోవటంలేదు. అది విచారిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సిమెంట్ కంటె ఇంకా ఇతరమైనవి ఎక్కువ ఉన్నవంటే ఎట్లా ఒప్పుకొంటాను ? ఏదైనా కొంత కల్తీ ఉన్నదంటే విచారించాలి.

శ్రీ ఎ. మాధవరావు :— ఎక్కువ కల్తీ ఉన్నది. సిమెంట్‌లో ఎక్కువ స్లేట్ పౌడర్ ఉంటున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇపుడు సిమెంట్‌కు కంట్రోలు లేనందువల్ల ఏ ధరకు అమ్మినా పరవాలేదని, ఇపుడు బ్లాక్‌మార్కెట్ వైట్ మార్కెట్ అయింది. దానిని గోల్డెన్ మార్కెట్ చేసే ఆలోచన ఉన్నదా ?

(No answer)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని ఫ్యాక్టరీలు ఉన్నవి ? ఇంకా ఏమైనా కొత్త ఫ్యాక్టరీస్‌కు లైసెన్సులు ఇస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— కొత్తవి రాపగుండంలో ఒకటి, తాండూరులో ఒకటి, ఎర్రగుంటలో ఒకటి వస్తున్నవి.

ADVERTISEMENTS FROM A. I. R.

729—

*1495-(O) Q.—Sarvasri Badri Vishal Pitti, K. Butchi Rayadu, B. V. Ramanayya (Allavaram) Ch. Satyanarayana Rao (Metpalli) :— Will the hon. Minister for Public Relations, Information and Labour be pleased to state :

(a) whether the Central Government had consulted the State Government while taking the decision regarding the broadcast of advertisement from All-India Radio (Akash Vani) ; and

(b) if so, the reply by the State Government in this regard ?

The Minister for Public Relations, Information and Labour.

Sri K. Lakshman Bapuji :—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, మన విజయవాడ రేడియో స్టేషన్ నుండి గాని, విశాఖపట్నం స్టేషన్‌నుండిగాని తెలుగు ప్రోగ్రామ్స్, తెలుగు సినిమా పాటలు, తెలుగు సాహిత్య కార్యక్రమాలు చాలా తక్కువగా వస్తున్నవి. ఢిల్లీ కేంద్రంనుండి, వివిధ భారతినుండి వచ్చే ప్రోగ్రామ్స్‌లో తెలుగు కార్యక్రమాలు లేవు. ఢిల్లీనుండి వీలే అయ్యే కార్యక్రమాలలో తెలుగు భాషలో ఎక్కువ లేనందువల్ల గ్రామ ప్రజలకు ఉపయోగపడటంలేదు. గవర్నమెంట్ మన రాష్ట్రానికి సంబంధించిన కార్యక్రమాలు తెలుగులో ఎక్కువ ప్రోగ్రామ్‌లు పెట్టటానికి ఏదైనా ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ:—తెలుగులోనే ప్రత్యేకంగా time కేటాయించి programme ఉన్నది. తెలుగువచ్చేది కాకుండా ఇగ్లీషువచ్చే receiver ను వారు use చేస్తున్నారేమోగాని తెలుగువచ్చే programmes ఉన్నాయి. మొత్తానికి అందులో ఏమైన improvements కావాలంటే వారు suggestions వ్రాతమూలకంగా యిస్తే All India Radio వాళ్ళతో take up చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసలుప్రశ్న All India Radio లో advertisements వేసేవిషయం మనప్రభుత్వంతో consider చేశారా? అని అదిఏమైనా consider చేశారా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి:—లేదు అని అన్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Central Government వేయడానికి నిర్ణయించుకున్నది అనేది మనప్రభుత్వానికి తెలుసా? దానికి వద్దని చెపుతారా, కద్దని చెబుతారా? ఏమిచెప్పడానికి నిర్ణయించుకున్నారు? ఇప్పటికే programmes లేకుండా పోతున్నాయి. Advertisements వేస్తే మిగిలేది ఏమిటి?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి:—వారు నిర్ణయం తీసుకున్నారని paper వార్త మాత్రం ఉన్నది. ఇటీవల జరిగిన అఖిలభారత పత్రికా సంపాదకుల సమావేశంలో

దానిని వ్యతిరేకిస్తూ వారు ఒక తీర్మానం చేశారు. ఇక్కడకూడ represent చేయడం జరిగింది. అటువంటి ప్రసారంవలన పత్రికలకు నష్టంకలుగుతుందని వారు అన్నందున. పత్రికలు మన state లో కూడ ఉన్నవని ఈ సమస్య మేము take up చేయవచ్చునా అని examine చేస్తున్నాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):—సాధారణంగా రాత్రి 8½ గంటలు దాటితే విజయవాడ radio నుండి అన్నీ programmes ఇంగ్లీషులో వస్తున్నాయి. Rural population ను entertain చేయడానికి తెలుగులో programmes ఉంటే బాగా ఉంటుంది కాబట్టి ఒక separate channel లో రాత్రి 10 గంటలదాకా తెలుగు programmes broadcast చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ:—ఒక్కొక్కదినం ఒకవిధంగా మారుతూ ఉంటుంది. Different languages cover చేయడానికి వారంరోజులు వారు allot చేశారు. ఏదినం వారు విన్నారో తెలియదు. వారి సూచన ఏమైనఉంటే పంపించండి. అది నేను take up చేస్తాను.

శ్రీ బి. వి. రమణయ్య:—Commercial services, All India Radio లో introduce చేసేటప్పుడు మన Stateకు సంబంధించినంత మటుకు మన commerceను అభివృద్ధిచేయడానికిగాని ఆదాయాన్ని పెంపుచేయడానికిగాని, Centre మనకుయిచ్చే కోటాగురించి అయినప్పటికీ మనప్రభుత్వం శ్రద్ధతీసుకుంటుందా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ:—కోటా ఏమీలేదు. All India Radio Central Government కు చెందిన subject.

COPPER MINES AT AGNIGUNDALA

730—

*1481 (M) Q.—Sarvasri A. Madhava Rao, R. Mahananda (Darsi) :—Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether the Government are aware that high grade copper is available in Agnigundala Copper Mines in our State ; and

(b) if so, the manner in which the Government propose to develop and exploit these mineral resources ?

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :—(a) Yes, Sir.

(b) National Mineral Development Corporation of India is currently examining the project for exploitation of the deposit in the three blocks proved by drilling in Agnigundala area, Guntur District.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Copper ను తీయడానికి corporation ఏర్పరుస్తారని, ఆ corporation లో అమెరికాకు మొత్తం భాగంగా యిస్తారని clear గా తెలిసిపోతున్నది. దానిమీద ప్రభుత్వం ఏమైనచెప్పిందా? ఇదిగాక ఉన్న copper కూడ వాళ్ళచేతిలో పెడితే మనం ఏమి అవుతాము?

శ్రీ బి. వి. గురుమూర్తి:— ప్రత్యేకమైన ప్రయత్నంచేసి foreign collaboration తో యిది develop చేయాలనే ఉద్దేశ్యం ఉన్నదని ఈ మధ్యనే డాక్టర్ చెన్నారెడ్డిగారు అన్నారు. Corporation ప్రత్యేకంగా పెడతారని నేనుకూడ paper లో చదివినాను. అందులో కలపడానికి యిదికూడ ఉద్దేశిస్తున్నారా అనేది తెలియదు.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి):—Public Sector under taking గా State Government చేపట్టడానికి వీలుఉంటుందా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—ఇది చాల ఖర్చుతో కూడుకున్న ప్రాజెక్టు. ఇప్పుడు మాత్రం అటువంటి proposal ఏమీలేదు.

శ్రీ ఆర్. మహానంద:—Final గా Delhi Government వారు నిర్ణయం తీసుకొనేటప్పుడు State Government వారిని అడగడంగాని, అడిగితే మనం ఏదైన చెప్పుకోడానికి అవకాశం ఉండేటట్లు ప్రయత్నంచేస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—Geological survey వారు survey చేసి ప్రూవింగు six million tons ఉన్నదనేమాట చెప్పారు. దానికి development అంతా మన resources కు మించినటువంటిది. National Mineral Development Corporation అని ప్రత్యేకంగా ఒక corporation ఉన్నది. వారు development, exploitation యిదంతా చేస్తారు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):—ఆగస్టు 9, 10, 11 తేదీలలో aerial survey జరిగింది. దానిలో ఈ అగ్నిగుండాలేకాకుండా యితరత్ర ఎక్కడైన అట్లాంటి పరిశోధనలు జరపడానికి వీలుగా అవకాశాలు ఏర్పడ్డాయా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—అధ్యక్షా, మీరుకూడ పత్రికలలో చూసిఉండవచ్చు. Operation hard rock అని ప్రత్యేకంగా ఒక పథకాన్ని అమలుజరపడం జరిగింది. ఈ area నే కాకుండా కడపలో copper, zinc, lead, నాన్‌ఫెర్రస్ మెటల్స్ ప్రత్యేకంగా ఉన్నవి. వాటిని survey చేయుటకుగాను special instruments తో ఆ aeroplan పనిచేస్తున్నది. బహుశః ఈ వారంలోగా operation hard rock యొక్క survey పూర్తిఅవుతుంది.

RESTRICTION ON COTTON TRADE

731—

*1491 Q.— Sri P. Narasa Reddy (Nirmal):— Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether the Textile Commissioner of Government of India has imposed restrictions for cotton trade in some of the Districts of Andhra Pradesh;

(b) if so, the impact of the same on the cotton growers of the State in Marketing this produce to other States; and

(c) whether the State Government would take appropriate action with the Central Government to remove the stagnation in marketing?

Sri B. V. Gurumurthy:— (a) Yes, Sir.

(b) As far as the cotton grover is concerned. the impact of such a ban is not much, and

(c) Government do not consider it necessary to interfere with the arrangments made by the Government of India to regulate the supply of cotton within the State.

Sri P. Narasa Reddy:— Whether the Government is aware that large number of stocks are still lying in Krishna District Co-operative Societies and the stocks are not being sold due to such restrictions on the traders from Bombay and Madras who are not coming forward to buy them. This would naturally effect the agricultural economy and therefore would the hon. Minister take steps with the Textile Commissioner to see that there is some free trade in the Coastal Districts?

Sri B. V. Gurumurty:— Sir, this information is known and due to adverse seasonal conditions there has been a shortage of cotton, as a result one day in a week the Spinning and Weaving Mills in the country are closed down compulsorily. Unless the equilolibrium is restored between the demand and the supply, would not be possible to ask the Textile Commissioner to restore free trade in this particular cotton product.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—యదార్థానికి చాల దూరం. కృష్ణాజిల్లాలో గుంటూరు జిల్లాలో ప్రత్తి వేసినవాళ్ళు అది అమ్ముడుపోక అగ్రికల్చర్ మంత్రివస్తే మమ్మల్ని ఏమి చేయమంటారు. ఈ ప్రత్తి అంతా మా నెత్తిన ఉన్నది. ప్రభుత్వం కొంటారనే అభిప్రాయంతో ఉన్నాము అని చెపుతున్నారు. Production లేక ఆగిపోయిందని అంటున్నారు, Production ఎక్కువై slump వస్తే వాళ్ళు కొనకుండా bottlenecks చేసుకొని ఉంటే producers ఏమి అవుతారు. వీళ్ళకు incentive లేకపోతే ముందు సంవత్సరం ఏమి అవుతుంది? ఆంధ్రదేశంలో stagnation ఉన్నది. దాని సంగతి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తారు?

శ్రీ బి. వి. గురుమూర్తి:—Agriculturists కు కష్టం అవుతున్నదని ప్రశ్న అడిగారు. కపాస్ అనే రూపంలోనే వ్యవసాయదారుడు యిస్తాడు. Seed తీసి వేసిన తరువాతనే ginning mills వారు యిస్తారు. Class (a) Class (b) అని రెండు తరహాల traders ను Textile Commissioner ఏర్పాటు చేశారు. A class traders తీసుకొని బైట States కు యివ్వవచ్చు. B Class వాళ్ళు యిక్కడ తీసుకోవచ్చు. ప్రత్యేకంగా కృష్ణా జిల్లా గురించి చెప్పారు. అటువంటి hardship ఉంటే నేను తప్పకుండా represent చేస్తాను.

శ్రీ కె. రామనాధం:—కృష్ణా జిల్లా రైతుల దగ్గర కావలసినంత ప్రత్తి నిలవ ఉన్నదనే విషయం లోగడనే వ్యవసాయ మంత్రిగారి దృష్టికి రావడం జరిగింది. ఈ controls వల్లనే movement లేక ఆ ప్రత్తి అంతా నిలవ ఉండిపోయింది. ప్రత్తి లేదని ఫ్యాక్టరీలు close చేయడం జరుగుతోంది. ఆ విషయాన్ని central government వారితో మన ప్రభుత్వం వారు consult చేసి ప్రత్తి రైతుల దగ్గర నుంచి విడుదల చేయడం బాగా ఉంటుంది. ఆ ఏర్పాట్లకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. కోటయ్య (చీరాల) :—ప్రత్యేకంగా కృష్ణా జిల్లాలో మాత్రమే కాకుండా గుంటూరు జిల్లాలో కూడ కృష్ణా డెల్టా ప్రాంతాలలో ప్రత్తి పండిస్తూ ఉన్నారు. అది కపాస్ రూపంలో ఉన్నదని మంత్రిగారు చెప్పారు. అసలు కపాస్ రూపంలో ఉండవలసిన దుఃస్థితి ఎందుకు పట్టింది అని అడుగుతున్నాను. వేల ఎకరాలలో ప్రత్తిని పండించడానికి ప్రయత్నంచేస్తూ ginning facilities వగైరాలు ఏవి ఏర్పాటు చేయకుండా ఉన్నారు. ఇవాళ cotton దాచుకుంటే చాల ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నాయి. Godowns లేవు. ఇళ్ళలో పెట్టుకొన్నారు. మామూలుగా ఎప్పుడు ఏ నిప్పురవ్వ పడ్డప్పటికీ మొత్తం గ్రామం ధ్వంసం అయిపోయే పరిస్థితి ఉన్నది. అందువల్ల సత్వరంగా cotton ను dispose చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—సమాధానం యిదివరకే చెప్పాను. కృష్ణా జిల్లా గురించి వారు కూడ అదే చెప్పారు. I will take it up with the Textile Commissioner.

శ్రీ ఆర్. మహానంద :—కృష్ణా జిల్లాలోనే కాదు. మెట్ట జిల్లాలో నీటి సాగు లేకుండా వేసే ప్రత్తి విషయంలో కూడ ఎక్కడిది అక్కడ, వర్తకులు కొనక, ఇతరచోట్లకు ఎగుమతి సదుపాయం లేకపోయినందువల్ల వందల వేల ఖరీదుగల ప్రత్తి అంతా నిలబడిపోయింది. అలాంటి దానిని వారెవరో Textile Commission Permission ఉంటేనేగాని అమ్ముకొనే వసతి లేదని చెపుతున్నందువల్ల, రైతుల దగ్గర జట్టే వ్యాపారులు కూడ ఈ పద్ధతినే తీసుకుంటున్నారు. ముందుగా డబ్బు యివ్వకుండా ఎప్పుడో వాళ్ళు అమ్మిన తరువాత డబ్బు యిస్తామనే పద్ధతిలో తీసుకుంటున్నారు. అందువల్ల రైతులకు ఆర్థికంగా కూడ చిక్కు వస్తున్నది. అలాంటిది లేకుండా traders దగ్గర వెంటనే అమ్ముడుపోయే ఏర్పాటు చేయిస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఇది కేవలం ఆంధ్ర దేశానికే కాకుండా, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలోని కొన్ని జిల్లాలలో యిటువంటి రెస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది. ఈ యిబ్బందులు వున్నవని అంటున్నారు కాబట్టి అగ్రికల్చర్ డిపార్టుమెంటు వాటిని కూడా కనుక్కొని సమగ్రంగా ఆలోచించి టెక్స్టయిల్ కమిషన్‌కకు రిప్రజెంట్ చేస్తాం.

శ్రీ జి. శివయ్య :—ఈ రెస్ట్రిక్షన్స్ వల్ల ప్రత్తి ఉత్పత్తి చేయడంలోనూ, ప్రత్తి అమ్మకంలోనూ చాలా కష్టం ఏర్పడుతున్నది. మొనాపొలీ ట్రేడర్స్ ధరలు అదుపులో పెట్టేసి తక్కువ ధరకు కొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, టెక్స్టయిల్ కమిషన్‌కు కూడా తెలుసు గదా, ఎందువలన యింతవరకూ చర్యలు తీసుకోలేదు ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—సీలింగ్ ప్రైసెస్ ఫిక్స్ చేశారు. రూలింగ్ రేటు ప్రకారం రెగ్యులేట్ చేయకపోతే ధరలు చాలా పెరుగుతాయి. బట్ట తయారీకి కూడా ఎక్కువ ధర అవుతుంది. దానివలన బట్టల ధరలు పెరుగుతాయి. అందువలన, సీలింగ్ ప్రైసెస్ ఫిక్స్ చేయడం జరిగింది. అయితే, వీరి యిబ్బంది

లన్నీ దృష్టిలోకి తీసుకుని మేము వ్రాసి పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు సమస్య ఏమిటంటే యిప్పుడు గుంటూరు కృష్ణా జిల్లాలలో దాదాపు ఒక లక్ష క్వింటాల్స్ ప్రత్తి నిలవ వుండిపోయింది. మంత్రిగారు ధర గురించి చెబుతున్నారు. దీని సంగతి ఏమిటి ? పై స్టాకు నిలిచి పోయింది, రైతువద్ద ఏమి ఖర్చు చేయడానికీ డబ్బు లేదు. అలాగే గుంటూరులో టొబాకో స్టాక్స్ కూడా నిలిచిపోయాయి. పరిస్థితులు యీ విధంగా వున్నప్పుడు ఆ విషయం ఆలోచిస్తారా ? అని అడిగితే వారెవరికో వ్రాస్తామంటారేమిటి? మన ప్రభుత్వం వెంటనే ఏమి చేస్తుంది ?

శ్రీ బి. వి. గురుమూర్తి : —మిల్స్‌ను ఫీడ్ చేసే బాధ్యత వారికి వుంది. మిల్ ఓనర్స్‌ను, డీలర్స్‌ను ప్రెషర్ చేసి కూడా మిల్సు మూతపడకుండా వుండేట్లుగా చేస్తూ వుండాలి. పరిస్థితిని రెగ్యులేట్ చేయడానికి ఒక ఆర్డర్ వుంది.

శ్రీమతి యం. కస్తూరీదేవి (గుడివాడ) :—ఈ ప్రత్తిని గోడౌన్స్‌లో పెట్టి నిలవచేయడానికి రైతుకు ఎటువంటి సౌకర్యం లేక చాలా బాధపడుతున్నాడు. నేను చాలా చోట్ల యీ పరిస్థితిని చూశాను. ఫైర్ యాక్సిడెంట్స్ ఎక్కువగా వుండే వేసవిలోనే గాక, యితర సమయాలలో ఎలకల బాధ చాలా ఎక్కువగా వుంది. దీనివలన రైతులు చాలా నష్టపోతున్నారు. కనుక, యీ స్టాక్సును వెంటనే డిస్‌పోజ్ చేయడానికి ఆలోచించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :—నేను ఆ విషయం నోట్ చేసుకున్నాను.

WATER DISTRIBUTION MAINS IN VIJAYAWADA

732—

*1475 (Z) Q.— Dr. T. V. S. Chalapathi Rao (put by Sri G. Latchanna):—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that there are no water distribution mains in nearly six square miles of the Vijayawada Municipal Town;

(b) if so, whether any scheme was prepared and sanctioned by the concerned Authorities for extending water distribution mains to the said six square miles area; and

(c) if so, what is its cost and how long it will take for completing the execution of the scheme?

The Minister for Municipal Adminstration (Sri N. Chencurama Naidu):— (a) The extent of area unserved by the existing distribution mains in Vijayawada Municipality is 1.35 square miles, as reported by the Municipal Engineer, Vijayawada.

(b) A comprehensive scheme for remodelling the entire distribution system is under consideration of Government. If this scheme is executed, the present unserved areas will be covered by water supply distribution mains,

(c) The cost of installation of the entire scheme is Rs. 8290. lakhs. The entire scheme can be completed in a period of 3 to 4 years depending upon the funds to be made available by the municipality.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇప్పటికి దీనికై ఏమైనా ఫండ్సు ప్రొవైడ్ చేయడం గాని, ఖర్చు చేయడంగాని జరిగిందా?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:—ఫోర్తుప్లాన్‌లో ప్రొవైడ్ చేయడానికి వీలు లేదు. మునిసిపాలిటీకి ఆర్థిక యిబ్బందులు వుండడంవలన ఫోర్తుప్లాన్‌లో ఏమి పనులు చేయడానికి అవకాశం కనబడడంలేదు.

INSTRUMENTS AND MACHINES TO UPPER SILERU

733—

*793 Q.— Sri Dhanenkula Narasimham (Udayagiri):-Will hon. the Chief Minister be pleased to state :

(a) whether electric instruments and machines for Upper Sileru Hydro-Electric Project have been brought under the Switzerland loan; and

(b) if so, the value of the same?

Sri K. Brahmananda Reddy:—(a) Yes, Sir.

(b) 178.68 lakhs of Swiss Francs.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అవును. 178.68 లక్షల స్విస్ ఫ్రాంక్సు.

శ్రీ ధనేంకుల నరసింహం :—ఈ విద్యుత్ పరికరాలు ఎప్పుడు కొనుగోలు చేయడం జరిగింది? ఎంత వారు ఎగుమతి చేశారో మనకు అవన్నీ మనం దిగుమతి చేసుకున్నామా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చేసుకున్నాం. The entire generating equipment required for both the units has been received at site.

శ్రీ పి. సుబ్బయ్య:—ఈ లోన్‌పై రేట్ ఆఫ్ యింటరెస్ట్ ఎంత;

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—నా వద్ద ఇన్‌ఫర్మేషన్ లేదు.

శ్రీ పి. సుబ్బయ్య:—ఇంటరెస్టు లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—నా వద్ద ఇన్‌ఫర్మేషన్ లేదన్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:—లోన్ తీసుకున్నప్పుడు యింటరెస్టు ఎంతో వుండాలిగదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇందులో చాలా రకాలైన క్రెడిట్సు వున్నాయి. స్విస్ యితర దేశాలవి. కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి తెప్పించవచ్చును.

శ్రీ జి. లచ్చన్న:—వారు ఎలక్ట్రిసిటీ మంత్రిగాక, ఆర్థిక మంత్రికూడా. ఆ కాగితాలపై సంతకం పెట్టినప్పుడైనా చూపివుంటారుగదా, జ్ఞాపకం లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—నాకు అంత జ్ఞాపకశక్తి లేదు.

TUNGABHADRA HYDRO-ELECTRIC SCHEMES

734—

*824 Q.— Sri Dhanenkula Narasimham:— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether all the machine tools, packing articles ordered in 1962 for the Tungabhadra Hydro Electric Scheme have been received and

(b) if not, the value of the articles which have not been received?

Sri K. Brahmananda Reddy:— (a) Generating plant and equipment were received and packing articles were neither ordered nor received.

(b) Does not arise.

ఉత్పత్తి చేసే ప్లాంట్ ఎక్విప్‌మెంట్—సామగ్రి—రిసీవ్ చేసుకున్నాము. పాకింగ్ ఆర్టికల్స్ అని వారేదైతే చెప్పారో అవి మేము ఆర్డర్ చెయ్యలేదు, రాలేదు.

శ్రీ ధనేంకుల నరసింహం:—ఈ కొనుగోలు చేయబడిన సామగ్రి, మొత్తం అక్కడ పాక్ చేయబడిన సామగ్రి అంతా మొత్తం అందిందా? లేక, అందులో కొంత మాయం అయిందా? అందులో కొన్ని అనుమానాలున్నాయి. మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అటువంటిదేమీలేదు. ఇది చదవమంటే చదువుతాను ఒక పేజీ వుంది.

మిస్టర్ స్పీకర్:—సారాంశం చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి;—నేను చెప్పాను. Generating plant equipments were ordered in Yen credit under Japanese suppliers. The total cost of the equipment order is about Rs. 40 lakhs. The equipment was booked to Madras port from Japan. ఆ పోర్ట్ నుండి వచ్చే సందర్భం అదంతా వుంది. వారనుకునే అనుమానమేమీ యిందులోలేదు. The packing materials not received is worth Rs. 73,770 as against a total of Rs. 75,473 paid for. దీంట్లో వారు చెప్పినట్లుగా కొద్దిగా అటువంటిది వుంది. We have not made any claim to railways.

శ్రీ పి. సుబ్బయ్య:—1962 నుండి పోరాడి యిప్పటికి విద్యుత్ పరికరాలు తెప్పించగలిగారు, సంతోషం. అయితే ఎప్పటినుండి యీ ఉత్పాదన జరుగుతోందో చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దేని సంగతి?

శ్రీ పి. సుబ్బయ్య:—తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములో 1962 నుంచి విద్యుత్ ఉత్పాదక యంత్రాలను తెప్పించడానికి యిప్పటివరకు తిప్పలుపడ్డారు, తెప్పించారు, ఫర్వాలేదు, ఎంతకాలంలో ప్రారంభించి, ఉత్పాదక శక్తిని పెంచుతారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది చాలా చిన్న విషయం. మొత్తం కలిపి లక్ష, 72 వేల 500 కిలోవాట్స్ మాత్రమే—రైట్ బాంక్, లెఫ్ట్ బాక్ క్రింద I have no idea about the dates.

శ్రీ పి. సుబ్బయ్య:—ఎప్పటినుండి జనరేట్ చేయడం ప్రారంభిస్తారు?

Sri K. Brahmananda Reddy:—I think fairly quickly. Because I have no date here or approximate month mentioned in the note, I am not able to say now. But I can tell it later.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—తుంగభద్రలో జనరేట్ కావడం లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—జనరేట్ అయిపోయింది. ఇదేమీ క్రొత్త విషయం కాదు. ఇది వారికి తెలిసే వుండాలి.

Estimate for Lower Sileru

735—

* 1491-(O) Q.—Sarvasri T. Purushothama Rao, (Vardhannapet) D. Satyanarayana (Chevella) and Santosh Chakravarty (Mulug) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the estimate as given by authorities of P. W. D. regarding Lower Sileru is correct;

(b) is it true and designs and plans as prepared and sanctioned now especially (power canal) are rumoured to have been prepared incorrectly and owing to incorrectness of plans, lot of Government funds are being wasted; and

(c) is it a fact that power canal seem to have been prepared by the Executive Engineer falsely though actually it is not needed at all?

Sri K. Brahmananda Reddy .—(a) The original estimate which was prepared on the basis of rates prevailing in 1963 and for three units of 100 M. W. each was correct. However, the estimate will now undergo revision because of the increase in the number of units by one more unit of 100 M. W. and also due to change in rates since 1963. The revised estimate is under preparation.

(b) No, Sir.

(c) No, Sir.

శ్రీ టి. పురుషోత్తమరావు:—ఆ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీరు ఒక ప్లాను ప్రిపేరు చేశారా? చేస్తే దానిని తీసుకోకపోవడంలోవున్న కారణాలు ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇదివరకు ఒకసారి ఫస్ట్ స్టేజి కొరకు చేశారు. దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షనుయిచ్చారు కూడాను. ఆ కాంపొనెంట్స్ వేరే వున్నాయి. తరువాత డాక్టర్ కె. ఎల్. రావుగారు కెనాలు, అదంతా చూచి కొంత మార్పులు చేశారు. అవే ఇప్పుడు నేను మనవిచేశాను. The Chief Engineer, (Civil), Electricity Department has reported that the designs and plans prepared and sanctioned for power canal and other component items of work to Lower Sileru are correct and there is no wastage of Govern-

ment funds at any stage. తరువాత వారు; Further, the power canal is one of the most important component items of work of Lower Sileru project and is actually required. There are no instances where the Executive Engineer prepared false designs, drawing and estimates of the power canal and consequently no money has been wasted.

శ్రీ టి. పురుషోత్తమరావు:—ఎక్జిక్యూటివ్ ఇంజనీరు కాదు. ఆ ప్రాజెక్టు సూపరింటెండింగు ఇంజనీరు ఏదైనా ఒక సమగ్రమైన ప్లాను ప్రిపేర్ చేశారా— ఇదికాక?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అసలు ప్రిపేర్ చేసేది వారేకదా.

శ్రీ బి. రత్నసభాపతి:—పి.డబ్ల్యు.డి. వారు తయారుచేసిన, ప్లాను, ఎస్టిమేటు, డిజైను వుందనుకోండి. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఒక ప్లాను తయారు చేశారు. తరువాత సూపరింటెండింగు ఇంజనీరు సెపరేటుగా ఒకప్లాను తయారుచేశారు. ఈ రెండూ తీసుకోవడంలో ఎక్కడో పొరపాటు జరిగింది. దానివల్ల వేస్ట్ అయినదని సమాచారం వుంది. సూపరింటెండింగు ఇంజనీరుగారు తయారుచేసిన ప్లాను అమలు పెట్టివుంటే యీ వేస్టేజిని అవాయిడ్ చేసినవారగుదురు, ఇంతఖర్చు వుండేదికాదని ఒక అభిప్రాయం వుంది. అది కరెక్టా?

Sri K. Brahmananda Reddy:—I do not think it is correct.

STRIKES BY WORKERS

736-

*1140 Q.- Sri C. V. K. Rao:- Will the hon. Minister for Public Relations, Information & Labour be pleased to state:

(a) whether the strikes of workers against retrenchment and for protection of their rights are not on the increase in the year 1966 and 1967;

(b) whether the Labour Department is assisting the workers to protect their rights; and

(c) if not, whether there is any proposal to reorganise the Labour Department for better functioning.

Sri K. Lakshman Bapuji:- (a) The answer is in the negative.

(b) Yes, Sir.

(c) Does not arise.

శ్రీ సి. వి. కె. రావు:—36 మంది సర్వోదయ టెక్స్టయిల్స్ వర్కర్సును మేనేజిమెంటు సంవత్సరంనుండి విక్టిమైజ్ చేస్తే, దానిని గవర్నమెంటు ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్‌కు పంపిస్తే, ఆ ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ కూడ మేనేజిమెంటు సక్రమంగా చేసినది అన్నట్లుగా తీర్పు యిచ్చిన మీదట ఇంకొక 20 మందిని పనినుంచి వారు తొలగిస్తే ఇది లేబరు డిపార్టుమెంటుయొక్క, లేబరు మంత్రిగారి యొక్క అసమర్థత కాదా? ఈ సందర్భంలో లేబరు డిపార్టుమెంటును సక్రమంగా రీ ఆర్గనైజు చేస్తే తప్ప కార్మికులకు న్యాయం జరగదు కాబట్టి దానిని గురించి చర్య తీసుకుంటారా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—ఈ కేసు పర్సనల్‌గా చూచాను నేను, 21 వ తేదీన కాకినాడ వెళ్లినప్పుడుకూడ లేబరు లీడర్సుతో, మేనేజిమెంటుతో, ఆఫీసర్సుతో కూడ మాట్లాడాను. ఇది మా డిపార్టుమెంటు అసమర్థత, మినిష్టరు అసమర్థత కాదు కాని అక్కడ లేబరు నాయకత్వం అసమర్థతవల్ల ఇదంతా జరిగి వుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :—లేబరు లీడరు నాయకత్వమే అయితే ఆ కార్మికులను పనినుంచి తొలగిస్తారా? లేబరు నాయకత్వం అసమర్థత అయితే 36 మంది కార్మికులను—ఇంకా తొలగిస్తే లేబరు నాయకత్వం వుంటుందా?

Mr· Speaker :—The opposition was not effective.

శ్రీ సి. వి. కె. రావు :—అయితే, ఇంకొక సమ్మె చేయాలంటారా? గెరావు చేయమంటారా? మొన్న మంత్రిగారు వచ్చినపుడు గెరావు చేసివుండవలసింది?

శ్రీ సి.హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :—మంత్రిగారు అన్నారు నెగెటీవ్ అన్నారు. అంటే సమ్మెలు జరగలేదనా? జరిగిందనేది ఫాక్టు కదా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—66–67 సంవత్సరంలో అధికంగా జరిగాయా అన్నారు. ప్రీవియస్ పీరియడుతో కంపేరు చేస్తే అధికంగా జరగలేదు. తక్కువ జరిగాయనేది సమాధానం.

శ్రీ జి. లచ్చన్న :—కంపేరిజనులో 66–67 లో ఎక్కువగా ఉన్నాయా అంటె లేదని సమాధానం యిచ్చారు. అయితే, 66 లో ఎన్ని సమ్మెలు జరిగినాయి, 67 లో ఎన్ని సమ్మెలు జరిగినాయి?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—65 లో 116, 66 లో 97 అయినవి. 67 లో జూన్—అంటే అర్థసంవత్సరం వరకు 44 అయినవి.

శ్రీ ఎ. మాధవరావు :—మంత్రిగారు కాకినాడకు వెళ్లి సర్వారాయ టెక్స్ టయిల్స్‌లో తీసేసిన 36 మంది వర్కర్సును రిస్టోర్ చేయమనిచెబితే ఆ ఎంప్లాయర్స్ ఒప్పుకోలేదు. దానినిగురించి మంత్రిగారు ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—రిస్టోర్ చేయమని నేనుచెప్పలేదు, ఇండివిద్యువల్ కేసెస్ కొన్ని చూచాను. ఎక్కువ టైము అవసరం వుంది. అందువల్ల ప్రత్యేకం నేను ఇక్కడనుంచి డెప్యూటీ కమీషనరును డెప్యూట్ చేశాను.—అసిస్టెంటు కమీషనరు, విశాఖపట్టణం వారుపైన అల్పసంఖ్యాకముగా వున్న లేబరు యూనియను—సి. వి. కె. రావుగారు నాయకత్వం వహించిన యూనియనుకు విశ్వాస లేనందున నేను డెప్యూటీ కమీషనరును డెప్యూట్ చేశాను. వారు కొద్దిరోజులలోనే మళ్ళీ పర్సనల్‌గా పరిశీలన చేస్తారు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—1966–67 లో సమ్మెలవల్ల లాకవుట్స్‌వల్ల ఎన్ని మానవర్స్ నష్టపడ్డాయో చెప్పగలరా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—దీనికి ఫ్రెష్ నోటీసు అవసరం.

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ :—వారి అసమర్థత అని మీరు అంటే నా అసమర్థత కాదు, మీ అసమర్థత అని వారు చెప్పారు కదా.

శ్రీ సి. వి. కె. రావు :—అసమర్థత నాదో, మంత్రిగారిదో చూసుకోవచ్చు. కాని నాది అసమర్థత అనడానికి నేను మంత్రిపదవిలో లేను. ఆయన కాకినాడ వచ్చినప్పుడు వర్కర్సును అక్రమంగా తీసేశారు. పనిలో పెట్టుకోమని చెబితే ఆయన విచారణ చేసినదంతా కూడ నాయకత్వం సరిగా లేదని చెప్పే పరిస్థితి అయితే, యిది చాల విచారకరమైన విషయం. 1967 లో తక్కువ వర్కర్సు సమ్మె చేశారట. మొత్తం ఎంతమంది—ఎన్ని వర్కింగ్ డేస్ నష్టం వచ్చాయో చెప్పగలరా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—వర్కింగ్ డేస్ ఫోగట్టా లేదు. ఫ్రెష్ నోటీసు కావాలి.

శ్రీ ఆర్. మహానంద :—సమ్మెలు, లాకవుట్సు జరిగితే లేబరుడిపార్టుమెంటులో దానికి సంబంధించిన అధికారులు ఆ స్పాట్‌కు పోయి ఎంక్వయిరీ చేయాలా, లేకపోతే ఎక్కడనో దూరంగా కాంపు వేసుకొని సాక్ష్యాలు వగైరాలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయా?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—అటువంటి ఆదేశాలు లేవు. పరిస్థితులు గమనించి ఎక్కడ ఎంక్వయిరీ చేస్తే బాగుంటుందో అక్కడ చేస్తారు.

శ్రీ ఆర్. మహానంద :—నేరం చేసినచోట విచారణ చేయడం మంచిదా లేక 15-30 మైళ్ళ దూరములో కాంపు చేసి, ఫోగట్టా, కాగితాలు, మనుష్యులను తీసుకు రమ్మనడం న్యాయంగా వుంటుందా?

Sri T. Nagi Reddy :—That is correct. Now Mr. C.V.K. Rao's amendment automatically comes in. The point is, generally that is how discussion takes place. Leave aside the point of order, I have one point pefore Mr. Rao moves his amendment. Now, I protest and protest vehemently with regard to the attitude Government adopted with regard to this House, especially in the matterof the Pay Commission Report. First, Government has not taken into its head that the report should be published in time and presented to this House and supplied to every member for a proper discussion. That itself is very derogatory to the House. Secondly, the fact that the Pay Chmmission's life is being extended day by day so that what is

known as the other report is not yet in our hands, is yet another way of trying to avoid proper discussion in this House. Knowing that the House is going to discuss this problem today-they know it because in the previeus session itself it was decided that it would be discussed in this House, the fact that Government has refused to get it printed and circulated to the members is enough evidence to show that the ruling party and the Cabinet in particular is not at all having the intention of running this House in a democractic manner. Democracy has been let loose in this way that it has been buried as otherwise. What would have been the expenditure of getting those few hundred pages printed, considering the way in which they have been spending some lakhs of rupees on what is known as the Pay Commissioner. They could have got it done. Even after the Speaker had requested them specifically that it would be good if they could get it printed before the House starts discussion, the Government did not give any guarantee that they would; at least there could have been an indication from them to decide that this would be presented in proper form by getting it printed and distributed to the legislators. One copy in the legislature cannot be read by the 300 legislatirs. At the rate of one day per member, it would take 300 days. I would like to ask the Government if it is really serious in running this House in a democratic manner. The way in which they are running it is an insult to the House, to the intelligence of the House. I want to warn the Government at least now to see that a synopsis is preeented here. They cannot do even that. A synopsis cannot be prssented with a few facts and a few principles that have been adumbrated in the Pay Commissioner's Report. In the circumstances, before the discussion starts, I would very seriously protest againts the manner in which the Government is conducting business in this House.

(Mr. Speaker in the Chair).

Mr. Speaker:—It is not as though Government were anxious to come forward with this report and place it on the Table of the House in the shape of a motion. There is no rule under which Government can move a motion for adopting this report.

Sri C. V. K. Rao:—He has already moved it, Sir.
Mr. Speaker: –Please hear me.

Sri C. V. K. Rao:—On a point of information, Sir. Before you occupied the Chair, the Minister for Civil Sunplies hrs already moved the amendment.

Sri V. B. Raju:—It was stated that discussion cannot proceed without a proper motion.

Mr. Speaker:-Please hear me. Even if the Minister concerned moved it, I would like to know under what rule he has moved this motion. So far as the Gajendragadkar Report is concerned, was it moved in the shape of a motion before the Lok Sabha? It was placed for discussion in the House to ascertain the views of the members. It did not come before the House in the shape of a motion.

Sri T. Nagi Reddy:—It cannot be discussed unless there is a motion to that effect moved by the Government.

Mr. Speaker :—After all, it is a report which the Government received from the Pay Commission. It is I who directed them to place it on the Table of the House. Once it is placed on the Table of the House, the House has got a right to discuss it. Now, there is another danger for the Opposition. If it comes forward in the shape of a motion I have got to put it to vote and if it is passed by the House, what will be the position ?

Sri C. V. K. Rao :—Under Rule 230, we can take a vote . . . .

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, ఇది ఓటింగు లేని డిస్కషను. ఇందులో గవర్నమెంటు ఆమోదిస్తుందనేదికూడ లేదు. గవర్నమెంటు ఏది చేయదలచుకున్నదో అదే చేస్తుంది. కాని, కనీసం చెప్పకోడానికి యీ డిస్కషను ఒక అవకాశం తప్ప ఏమీ లేదు.

Mr. Speaker :—I want to give an opportunity to the members of the House to express their views and I expect the Government to consider the views expressed by the Members of this House. Because there was no business for these two days and in the last meeting because some of you demanded a discussion on the report of the Pay Commission in the House, I got it included in the Agenda.

Sri T. Nagi Reddy :—Even if it is included by the Speaker as an Agenda item, there should be some motion either by the Opposition or some other members that the report be taken into consideration. It is only a question of taking into consideration. Quite a number of reports are presented in the House and quite a number of times they are discussed. Supposing we have the Housing Board report and we want to discuss it, then the simple motion to be moved is that the report presented to the House be taken into consideration. అదికూడ లేకపోతే డిస్కషను ప్రారంభమయ్యేది ఎట్లా ? దీని మీద డిస్కషను ? అది ఒకటి. That is one important point, but my most important point is about the way in which Government are trying to avoid a proper discussion by the Members of the Assembly by refusing to get the report printed and circulated. After all it is a matter of only about Rs. 2,000. After spending about Rs. 5 lakhs on the Pay Commission, they are not prepared to spend a few thousand rupees to get it printed and distributed to the members of the House. I take a very serious objection to this. It is most undemocratic. They are trying to hustle matters in the way they like and do not want it discussed in the way in which the House wants it done. గవర్నమెంటుకు హక్కువున్నదా లేదా, పబ్లిష్ చేయడానికి నిర్ణయించుకున్నారా, లేదా అనేది ఆ అవకాశం యిస్తే అసలు ఏదీ పబ్లిష్ చేయరు. వారికి ఏదికూడ జనందగ్గరకు పోకూడదు, ప్రజలకు, ఎం.ఎల్.ఎ. లకు తెలియకూడదు, తెలియకుండావుంటే ఎంతో మేలు అనుకునే ప్రభుత్వాన్ని పబ్లిష్ చేయమని ఫోర్సు చేయడంకూడ అవసరం అనుకుంటాను. ఈ డిస్కషనుకు ప్రభుత్వం చాల అన్యాయం చేసిందని చెబుతున్నాను. As Speaker, you must come to our aid and to our rescue and say whether a discussion can take place on such a huge report even without giving a synopsis.

Mr. Speaker :—Please see Rule 230. Under it a motion can be moved, but it cannot be put to vote. Once it is not put to vote, there is no question of moving any amendment to it. Formally, a Member on behalf of the Government can move a motion under Rule 230 and we may formally take up the discussion. Under Rule 230 once it is moved, it cannot be put to vote.

శ్రీ ప్రగడ కోటయ్య :—రిపోర్టు సభ్యులకు అందజేయకుండా యీ చర్చ సాగాలని చెప్పడం న్యాయం కాదని నా అభిప్రాయం.

Mr. Speaker :—Because copies of the report have not been circulated to the Members, should not we take up discussion now ?

Sri Pragada Kotaiah :—Copies are not made available to the Members of the House. How can we discuss it ?

Mr. Speaker :—If that is the attitude of the Members I shall have it postponed. I shall allow a discussion only after copies are made available to members.

Sri T. Nagi Reddy :—No, Sir. We are prepared to discuss the report under protest. మేము ప్రొటెస్టు చేశాము కాని, డిస్కషను వద్దు అని చెప్ప లేదు, డిస్కషనుకు మేము వ్యతిరేకం కాదు. We want the discussion here and now; all the same we would like to protest at the manner in which Government is behaving.

Mr. Speaker :—Does he want me to take cognizance of his protest or not ?

Sri T. Nagi Reddy :—Sometimes the protest goes on, and even the marching goes on at the same time. Because of this protest for three months or even three years Government may not print it and discussion cannot take place. We are, therefore, protesting against the attitude of the Government and all the same we are prepared to discuss it because the Government are not avoiding discussion and denying us the opportunity to discuss......

Mr. Speaker :— Whatever may be his protest, does he want it to be discussed now ?

శ్రీ టి. నాగిరెడ్డి :— మేము డిస్కస్ చేయడానికి సిద్ధమే. వారు రిపోర్టు యివ్వకపోవడం మీద ప్రొటెస్టు వుంది. Our right is to protest, but our duty is to discuss it because we have studied it in the manner in which we could do, in the circumstances, and we are prepared to discuss it.

శ్రీ జి. లచ్చన :— ఇది ఆకస్మాత్తుగా చర్చకు వచ్చిన విషయం కాదు. క్రిందటి శాసనసభ సమావేశములో చర్చించబడుతుందని తమరు హామీ యిచ్చారు. అటువంటప్పుడు యీ ప్రభుత్వం కనీస ధర్మం_రిపోర్టు ప్రకటించి, అందివ్వవలసిన ధర్మం వుంది. ఆ ధర్మం తప్పిందని తమ దృష్టికి తేవడం సభ్యులకు వున్న హక్కు. ఇప్పుడు చర్చ జరగనీయండి. కాని ఇకముందు, ఇటువంటి అసందర్భాలు, సభా మర్యాదకు గౌరవం లేని పద్ధతిలో రాకుండా ప్రభుత్వ విధానాలపట్ల తమరు హెచ్చరిక చేయాలని నా మనవి. ఇప్పుడు చర్చ మాత్రం జరిగాలి, లేకపోతే అవకాశమే వుండదు.

Mr. Speaker :— I may tell one thing. It is not the fault of the Government. If it is anybody's fault, it is mine. On the 31st August or so I passed orders. I could have waited till copies of the reporet are supplied to members and allowd discussion later.

శ్రీ టి. నాగిరెడ్డి :— మీరు ఆ పని చేసివుంటే మాకు చాల నష్టం కలిగేది. మీరు ఆ పని చేయకపోవడంవల్లనే హవుసుకు మేలు కలిగింది. పబ్లిక్ అయ్యేవరకు, ప్రింటు అయ్యేవరకు డిస్కషను జరగకూడదు అని నిర్ణయించి వుంటే గవర్నమెంటు పబ్లిక్ చేయకుండానే ఆచరణలో తెచ్చేది కాని డిస్కషనుకు అవకాశం యిచ్చేది కాదు.

మిస్టర్ స్పీకర్ :— మేలు కలిగిందంటారు.

శ్రీ టి. నాగిరెడ్డి — మేలే కలిగింది కాని ప్రభుత్వం రిపోర్టు యివ్వనందుకు.... Our deep resentment and disgust should be shown to the Government.

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షులు వారు సెలవిచ్చినట్లుగా ఈ సెషన్‌లో దానిని discuss చేయాలనే కార్యక్రమం ప్రభుత్వం వద్దలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఎందుకు లేదు — Last session లోనే చెప్పారు.

Sri C. V. K. Rao :—I am rising on a point of order. That is an incorrect statement by the Minister.

Sri V. B. Raju :—Please hear me. The Government has not taken a decision to implement or not to implement the report. Government wanted the benefit of the views of the House and then only implement it. Government wanted sufficient time. And, as you have correctly said, Sir, the hon. Members know about it and the leaders of the parties also know about it. In the course of the debate, this point oniy could have been made out.

Sri C. V. K. Rao :—Aa a matter of fact, even in the last meeting we requested that this report should be discussed and you had fixed a date when it should be presented. That is why one of the leaders Sri T. Nagi Reddy has been insisting that copies should have been made available before discussion. Another point is, Ihave a right to move an amendment. I have given notice of an amendment.

Mr. Speaker :—No.'......

Sri C. V. K. Rao :—Rules permit mc ; rather they do not debar me from moving an amendment. Any subject matter coming up before the House is a motion. Under Rule 2 - Definition - item (j), "Motion" means any subject matter brought before the Assembly for consideration, and I can move an amendment. Further, under Rule 245, it is a paper laid on the Table and duly authenticated by the member. Ragarding statutory rules and regulations etc. laid on Table, I can move an amendment. Once this matter is placed on the Table, there is nothing which prevents me from moving an amendment.

Mr. Speaker : -He is unnecessrily wasting his own time. I would like him to go into the me.its of the case and officer his suggestions. It is a motion moved under Rule 230 and the motion also cannot be put to vote.

Sri C. V. K. Rao :—Under Rule 248 you can allot time ......

Mr. Speaker :—Rule 230 says : "A motion that the policy or situation or statement or any other matter be taken into consideration shall not be put to the vote of the Assembly but the Assembly shall proceed to discuss such matter immediately after the mover has concluded his speech and no further question shall be put at the conclusion of the debate at the appointed hour unless a member moved a substantive motion in appropriate terms to be approved by the Speaker and the vote of the Assembly shall be taken on such motion. Then comes "Anticipating discussion", "Duration of speeches" etc.

Sri C. V. K. Rao :—Rule 230 does not apply to Rule 248.........

Mr. Speaker :—Please do not confuse. This is a motion under Rule 230.

Sri C. V. K. Rao :—It is only a document. It is a report placed on the Table by the Chief Minister. It is not a policy statement of the Government.

Mr. Speaker :—The rule reads like this: "Motion that the policy or situation or statement or *any other matter* be taken into consideration". Mr. Nagi Reddy suggested and it is correct -- that unless there is some kind of motion no matter can be discussed, and under Rule 230 it is a motion.

Sri C. V. K. Rao :—I would request you to permit me to move an amendment.

Mr. Speaker :—It is disallowed. The matter has been moved. under Rule 230. As such the question of moving an amendment does not arise.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ :— ఏ రిపోర్టు అయినా బిల్లు అయినా ఉర్దూలో కాపీలు మాకు దొరకడం లేదు. నాకు కొంచెం తెలుగు వచ్చు కాబట్టి కొంచెం అర్థం చేసుకోగలుగుతాను. మిగతా సభ్యులనేకమంది ఉర్దూలో కాపీలు కావాలని కోరుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— మీరు చెప్పే విషయం నిజంకాదు. బిల్లు పబ్లిష్ చేసేటపుడు we are publishing it in three languages-English, Telugu and Urdu. Finalగా publish చేసేటపపుడు కూడా అట్లాగే three languages లో publish చేస్తున్నారు. అంతే కాని 10, 16 సంవత్సరాలుగా సెలక్టు కమిటీ రిపోర్టులు ఇంగ్లీషు భాషలోనే తప్ప వేరే భాషలో వచ్చినట్లు నాకు తెలియదు.

శ్రీ అహమ్మద్ హుసేన్ :— ఆంధ్రప్రదేశ్ భాష తెలుగు, రెండవది ఉర్దూ అన్నపుడు ఉర్దూలో understand చేసుకోకుండా ఎట్లా discuss చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :—తెలుగులో publish చేసినపుడు ఉర్దులో కూడా publish చేసి అందజేస్తాము.

శ్రీ అహమ్మద్ హుసేన్ :—Understand చేసుకోకుండా ఏ సభ్యులైనా ఎట్లా discuss చేస్తారు ?

Mr. Speaker :— Anyhow, *that matter is over* and we are not going into it.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ : —పే కమిషన్ విషయం కాదు. Land Revenue Assessment Bill గురించి చెబుతాను.

Mr. Speaker :—No Select Committee Report has been published in any language other than English in the previous years.

శ్రీ అహమ్మద్ హుసేన్ :— Language Bill pass కాకముందు పరిస్థితి. వేరు, ఆ Bill pass అయినదికదా.

Sri C. V. K. Rao :— As a protest against the retrograde nature of the Pay Commission Report and in view of the fact that it is harmful to the interests of the employees of the State, and also keeping in view the fact that the Pay Commission has been instituted at a cost of colossal sums and since it has become an insult to the administrative system, and voicing the view that it should be scrapped the whole hog, I leave the House.

(Sri C. V. K. Rao, then, left the Assembly Chambers)

శ్రీ జి. లచ్చన్న :— 15 సంవత్సరాల చరిత్రలో తెలుగులో సెలక్టు కమిటీ రిపోర్టులు publish చేయడం జరుగలేదని తమరు అన్నారు. తమరు రాకముందు జరిగింది. ఇది చాలా ముఖ్యమైన బిల్లు. రైతులపై అదనంగా మా దృష్టిలో చూస్తే 22 కోట్లు పన్నులు విధించే బిల్లు ఇది. దానిపై రాష్ట్రంలోని ప్రజలందరూ ఆందోళనగా ఉన్నారు. సభ్యులందరూ చర్చలో పాల్గొనాలని ఆతుర్దాగా ఉన్నారు. వారిలో ఎక్కువ మంది ఇంగ్లీషు తెలియనివారున్నారు. ఎవరిచేతనైనా చదివించుకుని ఇక్కడ మాట్లాడడం కష్టం. అచ్చువేయించడానికి ఎక్కువ time తీసుకోదు. దానికి రెండు మూడు రోజులలోనే ఇచ్చారు. ఈ విషయంలో ఇదివరకు ఉన్న ఆచారం కారణంగా తీసుకోడం న్యాయంకాదు అని నా మనవి. తెలుగులో అచ్చువేసి ఇస్తే సభ్యులకు న్యాయం జరుగుతుంది. దానిని పరిశీలించాలని నా మనవి.

Mr. Speaker :—Who wants to speak on the Pay Commission Report ?

శ్రీ జి. లచ్చన్న:— రూలు 230 ప్రకారం మూవుచేసినారు, దాని మీద చర్చ ప్రారంభం అయితే బాగుంటుందని తమరు శెలవిచ్చారు. దాని గురించి మంత్రిగారు రెండు మూడు విషయాలు చెప్పిన తరువాతనయితే బాగుంటుంది. అంతేగాని మోషను మూవు చేస్తున్నానని చెప్పడమే స్పీచ్‌గా తీసుకోవాలనడం కష్టం.

శ్రీ పి. సి. కేశవరావు:—పేకమిషను రిపోర్టు సభ్యులకు అందచేయలేదు. లైబ్రరీలో పెట్టాము అన్నారు. కాని ఎవరూ చూసి ఉండరు. కంటెంట్సు ఎవరికీ తెలియవు. ఆ పరిస్థితులలో యిప్పుడు డిస్కసు చేయడం సబబు కాదేమో. డిస్కసు చేయకూడదని అబ్జెక్షను రెయిజు చేస్తున్నాను.

Mr. Speaker :—I am over-ruling that objection.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, ప్రభుత్వం ఏమి చేయడానికీ నిర్ణయం తీసుకోలేదు. పేకమీషను రికమెండెషన్సు పే స్కేల్సు గురించిగాని యితర విషయాల మీద గాని అన్ని కూడా యీ అసెంబ్లీలో చర్చ అయినతరువాతనే గౌరవసభ్యుల అభిప్రాయాలు వచ్చిన తరువాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఉంది. ఈ చర్చ అసాంతంలో ప్రభుత్వ పక్షాన ముఖ్యమంత్రిగారు తప్పకుండా జవాబు చెబుతారు. ఈ విషయం మీద గౌరవ సభ్యులు వారి అభిప్రాయాలను వారి ఉపన్యాసములలో వెలిబుచ్చాలని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ పక్షాన ఏ విషయం చెప్పడానికీ నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, ఇప్పుడు అభిప్రాయాలు అడగడానికి అభ్యంతరం లేదు, తరువాత ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి అభ్యంతరం లేదు. కాని రిపోర్టును సభ్యులు చదవడానికి అవకాశం లేకపోయింది. దానిని ఏ తేదీలో లైబ్రరీలో పెట్టారు ? శాసనసభ సమావేశం ముగిసే సమయంలో పెట్టారు. తరువాత శాసనసభ సమావేశం ప్రారంభించే మొదటిలోనే చర్చకు పెట్టారు. దీనిని చదవడానికి ఎక్కడ అవకాశం ఉంది. ఇది ఎట్లా ఉందంటే చెరువులో గేదెని పెట్టి కొమ్ములు బేరం అడినట్లు ఉంది. సభ్యులు రిపోర్టును చదవడానికి అవకాశం లేకుండా రిపోర్టును చర్చించాలనే సాంప్రదాయాన్ని మనం ఏర్పాటు చేయడం వాంఛనీయమా అనే విషయం తమరు నిర్ణయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—మీరు చెప్పిన విషయం చర్చను పోస్టుపోను చేయాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నారా ?

శ్రీ ప్రగడ కోటయ్య:—రిపోర్టు లేకుండా ఏమి చర్చిస్తారు ?

మిస్టర్ స్పీకర్:—అడిగినదానికి సమాధానం చెప్పండి. పే కమిషను రిపోర్టు సభ్యులకు అందజేయలేదు కాబట్టి చర్చ జరగకూడదంటారా ?

శ్రీ ప్రగడ కోటయ్య:—అదే అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్:—నాగిరెడ్డిగారు చెప్పిన అంశం కూడా ఆలోచించతగినది. అచ్చు వేయించి ఇవ్వాలంటే మూడుమాసాలు కావచ్చు. మూడు సంవత్సరాలు కావచ్చు. The Government will take their own time. It is their interest to postpone it. They are not anxious to take a decision now. అచ్చు వేయించి అందజేయవలసినదని చెప్పడానికి నాకు అధికారం లేదు. వారి ఇష్టం వచ్చినప్పుడు ఎప్పుడో చేస్తారు, మూడు సంవత్సరాలు పట్టవచ్చు. మూడు నెలలో నైనా జరగవచ్చు. లైబ్రరిలో ఒక కాపి పెట్టారు. దానిని చదివినవారు అభిప్రాయాలు చెప్పవచ్చు. అవసరం అయినప్పుడు యింకొకసారి డిస్కషనుకు వచ్చినప్పుడు అభిప్రాయం యివ్వవచ్చు.

శ్రీ ప్రగడ కోటయ్య:—రిపోర్టుమీద చర్చ సాగించకూడదని కాదు కాని రిపోర్టు చదివే అవకాశం కలుగజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

చెప్పవలసిన బాధ్యత తమ మీద కూడా ఉంది. రిపోర్టు లేకుండా చర్చించాలనడం న్యాయం కాదు.

మిస్టర్ స్పీకర్ :—నాకు తెలియదు. I do not know whether there is any legal obligation on the part of the Government to circulate copies of the report to Members. There may be a moral obligation. It is a different thing. As far as rules are concerned, there is no legal obligation. కాని ఏదయినా ఒక రూలు ప్రకారం పేకమిషను రిపోర్టు టేబిలు మీద పెట్టాలని ఉంటే when they are placing it on the Table of the House I can compel them to get them printed and circulate to the Members. It looks as though I want to give an opportunity to the Members to express their views. Let us see what the Government is going to do. నా భయం ఏమిటంటే మీరు చెప్పినట్టు ఒప్పుకోవచ్చు. దానివల్ల కొంత కాలం జరుగుతుంది. అంతలోపల న్యాయం జరగదేమోనని అందరి భయం కూడా.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):—పే కమీషను రిపోర్టు ఏది. కొద్దిమంది లైబ్రరీకి పోయి చదువుకున్నారు. మంత్రివర్గం కూడా అందరి సభ్యులకు అర్థం అయ్యేటట్లు విషయం ఏమిటో చెబితే మంచిది. వారు కూడా చదివినట్లు కనిపించదు.

మిస్టర్ స్పీకర్:—అంతే కాదు. They are not interested in that report. They will take their own time. వారి ఇష్టం వచ్చినప్పుడు ఒక నిర్ణయానికి వస్తారు. They are not interested in taking a decision early. Why should they read it? తొందరగా ఒక నిర్ణయం అనుకోవాలనే కుతూహలం లేదు.

శ్రీ చౌదరి సత్యనారాయణ:-వారి అభిప్రాయం చెబితే తరువాత మాట్లాడుతాము.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షులవారు శలవిచ్చినట్లు రిపోర్టు తొందరగా తీసుకు రావాలని సైపుచేసిన కాపీఅయినా యివ్వవలసినదని బలవంత పెట్టారు. అప్పుడు తీసుకువచ్చి పెద్ద పుస్తకం బల్లమీద పెట్టబడినది. తరువాత ప్రభుత్వం సమయం తీసుకుని చర్చించి జనరలు అడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటు ఎగ్జామిను చేసిన తరువాత జరుగుతుంది గాని ఒకేసారి మంత్రిగారు చూడడం కాదు. దానికి ఒక ప్రొసీజరు ఉంది. ఇక్కడ సభ్యుల అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం యివ్వబడుతున్నది. ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తారు.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు శలవిస్తూ ప్రతిపక్ష సభ్యుల ఆలోచనలు తీసుకుని ప్రభుత్వం నిర్ణయానికి వస్తుందన్నారు. ప్రభుత్వ సభ్యుల చేసే ఆలోచనలతో నిమిత్తంలేదా?

శ్రీ వి. బి. రాజు:—క్షమించండి. ట్రెజరీ బెంచీలమీద ఉన్న గౌరవ సభ్యుల అభిప్రాయాలుకూడా తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:—రాజుగారికి తెలుసు. కోటయ్యగారివంటి సభ్యులున్నారని రాజుగారికి బాగా తెలుసు. అందరి అభిప్రాయాలు తెలుసుకుని ఒక నిర్ణయానికి వస్తారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—పరిపాలన యేరకంగా సాగుతున్నదో మంత్రిగారు చెప్పిన మాటలనుబట్టి తెలుసుకొనవచ్చును. యావదాంధ్రదేశంలోని కార్మిక జనం అనేక సంవత్సరాలనుంచి ఆందోళనపడుతున్న పే కమిషను రిపోర్టుగురించి చెప్పడానికి శక్రటరీగారు పరిశీలించాలి, దానికి ప్రొసీజరు ఉంది అని చెబితే కార్మిక జనానికి యీ ప్రభుత్వం న్యాయం చేస్తారనుకొనడానికి అవకాశం లేదు. కాలాతీతం కాకుండా చర్చకు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు:—వారు చర్చించడానికి వెనుకాడుతున్నట్లు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:—ఇష్టంలేదని చెప్పలేదు. "We will get the whole thing scrutinised" he said. He never said: "We are not prepared" డిపార్టుమెంటు స్క్రూటినీ చేయాలన్నారు.

ఒక గౌరవ సభ్యుడు:—రాష్ట్ర పరిపాలనలో సిబ్బందిలో అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న లోయరు డివిజను క్లార్కులకు సంబంధించి పే కమిషనువారు యేమి సిఫార్సు చేశారో కలవిస్తే చర్చలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ వి. బి. రాజు:—దీనిని చర్చించడానికి వారు తయారుగా వున్నట్లు కన్పించడము లేదు.

ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు):— ఎవరికివారు చదువుకొనడానికి రిపోర్టును Table పైన పెట్టాము. We cannot express any opinion about it Sir, as Government at the moment.

ఒక గౌరవ సభ్యుడు:— గవర్నమెంటు opinion అడగడము లేదు. పెద్ద భాగముగా ఉన్న L. D. Cs. గురించి కమిషన్ రిపోర్టులో ఏమి చెప్పబడినదో చెబితే ఈరోజున చర్చలో పాల్గొనడానికి సిద్ధముగా వున్నాము.

మిస్టర్ స్పీకర్:—ఈ రిపోర్టు కాపీని మీ దగ్గఱకు పంపిస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, Pay Commission report ను అచ్చు చేయించిన మేమంతా డబ్బుయిచ్చి కొనుక్కొని ఉండివారము. ఈ రిపోర్టు కాపీ లేకుండా ఏవిధంగా చర్చ చేయాలి? ఆఫీసులో ఒక కాపీని పెట్టారు. ఆఫీసులోకి పోయి ladies ఎట్లా చదువుకొనడానికి వీలు అవుతుంది అధ్యక్షా.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట):— మొత్తము 1800 పేజీల రిపోర్టులోను 200 పేజీలలోమాత్రమే అసలు సమాచారము వుంటుంది. ఆ 200 పేజీలలోను 30 పేజీలు దాదాపు ముఖ్యమంత్రిగారి quotations వున్నవి. అందువల్ల 160, 170 పేజీలు రిపోర్టు structure main principle అర్థము చేసుకొనడానికి

మాకు supply చేయకపోతే ఎట్లా? 1800 పేజీల రిపోర్టు ఇవ్వకపోతేపోయే. కనీసము 170 పేజీలయినా ఇవ్వాలా అక్కరలేదా అధ్యక్షా.

Mr Speaker:— I am really sorry that hon. Mcmbers are wasting their precious time,

వారేమో L. D. Cs కి సంబంధించినంతవరకు information కావాలంటున్నారు. 4 వ తరగతి ఉద్యోగులకు సంబంధించిన information కావాలని ఇంకొకరు అంటారు. ఈశ్వరీబాయిగారు రిపోర్టులేకుండా చర్చ చేయడానికి వీలులేదేమో అంటున్నారు. What I feel is that in the interests of the officers eoncerned, it is better we have some kind of discussion. If therc is any one Member who raises ohjection now for going on with the discussion, I am going to postpone it. It will be taken up for discussion only when copies are printed and comunicated to the members. But I am telling that we will do a great injustice to the people concerned.

Sri V. B. Raju:— If you are pleased to ask me to actually give some salient points of the report.....

Mr. Speaker :—No, I won't.

Sri V. B. Raju:— Government decision is not there. We cannot actually give a policy decision now.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అచ్చువేయలేదనే దిగులులేదు. అచ్చు వేయడము నిరుపయోగము. ఈ discussionతో ఇది సమాధి అయిపోతుంది. Public money ఎందుకు waste చేయడము. Discuss చేయడానికి మేము సిద్ధముగా వున్నాము. We are prepared to discuss, Sir.

Mr. Speaker:— Then it is all right. Come on, let us begin. Mr. Muniswamy will start the discussion.

శ్రీ ప్రగడ కోటయ్య:— అధ్యక్షా, రిపోర్టులో ఏమి ఉన్నది ప్రభుత్వము పరిశీలించలేదని అంటున్నారు. మంత్రిగారు చెప్పినదానిప్రకారం సెక్రటేరియట్ స్థాయిలో దీన్నిగురించి చర్చచేయాలి. చర్చచేసి ఏవో కొన్ని నిర్ణయాలకు రావాలి. అప్పుడుగాని మంత్రిగారు ఏమీ చెప్పలేరు.

Mr. Speaker:— I have already given my ruling. Dlscussion will go on. I will not here any more objections.

Sri Muniswamy will begin the discussion.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు):— అధ్యక్షా, పే కమీషన్ రిపోర్టును చర్చ చేయడానికిముందు చాలా రాద్ధాంతము జరిగింది. అనేక రంగాలలో అనేక వర్గాలకు సంబంధించిన లక్షలాది ఉద్యోగస్థుల భవిష్యత్తును నిర్ణయించే కమీషన్ రిపోర్టుకనుక ఇప్పుడే చర్చించడము మంచిది. చాల డబ్బు ఖర్చుపెట్టి ఈ రిపోర్టును print చేసిన తరువాత దానిమీద అసంతృప్తిని ప్రకటిస్తే లాభములేదు. ఇది పునాదిస్థితిలో వుంది. దీనిని మొలకలోనే త్రుంచివేయడానికి అవకాశము కల్గినదికనుక ఒకరకముగా ఉద్యోగస్థులు సంతోషించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. పే కమీషన్ రిపోర్టును ప్రభుత్వము దానంతటది అందజేసినదికాదు. ఆ రిపోర్టు ఎప్పటికి పూర్తి అవుతుంది. అది మనముందు పెట్టాలని సభ్యులు అడగటమువల్ల ప్రభుత్వము యిక్కడ పెట్టడము

జరిగింది. అది కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా వుంది. అలాంటిదానిని primary stage లోనే తొలగించి. నిర్మాణాత్మకమైన నిర్ణయానికి పే కమిషనును తీసుకునిరావాలనే భావన, అవకాశము ఈనాడు మనకు కలిగినది. ఉద్యోగస్థుల సంఘాల ఆందోళన ఫలితముగా ఈ కమీషన్ ఏర్పాటు చేయబడింది. ఆ కమీషనును నిర్ణయించడములోనే పప్పులో కాలువేశారు. One man Commission ను ఒప్పుకొనడము చాల తప్పు అని ఉద్యోగవర్గాలకు చెబుతున్నాను. రెండురకాలైన వాదనలు జరిగి, నిర్ణయానికి రాలేక ఇది కరెక్టా, అది కరెక్టా అనేది నిర్ణయించడానికి జడ్జి కావాలి. కాని One man commission కు ఉద్యోగులు ఒప్పుకొనడమే చాల పొరపాటు అని మనవి చేస్తున్నాను. N. D. కృష్ణారావుగారిని నియమించారు. గవర్నమెంటుచేత నియమించబడి గవర్నమెంటుచేత జీతము పుచ్చుకొనేటప్పుడు ఉద్యోగస్థులకు సరియైన న్యాయమును ఎట్లా చేయగలుగుతారు అని అడుగుతున్నాము. ప్రభుత్వమునుంచి జీతము తీసుకొనే వ్యక్తి ప్రభుత్వానికి వ్యతిరేకముగా ప్రభుత్వోద్యోగుల నందరిని సంతృప్తిపరచగలగిన పద్ధతిలో రిపోర్టును ఎట్లా తయారుచేసి ఇవ్వగలుగుతారనేది సమస్య.

(Sri V Palavelli in the Chair)

ఈ కమీషన్‌ను ప్రభుత్వము నియమించినది. జీతము ఇస్తున్నది. ఇక్కడ రిపోర్టు కొరకు ఎంతో ఆందోళన చేస్తేగాని ఆ రిపోర్టును మనముందు పెట్టలేదు. ఆనాడు ముఖ్యమంత్రిగారు చెబుతూ 6 మాసాలు extand చేశాము అని అనడములోనే ఒక విధంగా ఆయనను పోషించడానికి ఒక పథకమా అన్నట్లు వుంది. కొన్ని లక్షలమందికి మేలుచేయడానికి ఇది నియమించబడినది అని చెప్పడములో ఏమాత్రము అర్థములేదు. ఉద్యోగస్థులు ఆందోళన చేసినతరువాత ప్రభుత్వానికి, ఉద్యోగస్థులకు ఏర్పడిన ఒక లావాదేవీలో వచ్చినది ఈ కమీషన్ చిన్నజీతగాని జీవనస్థాయికి అనుకూలంగా నిర్ణయిస్తారని, తప్పనిసరిగా న్యాయము కలుగుతుందనే ఉద్దేశ్యముతో, Peons, Clerks Supervisors అనేక రకాలైన ఉద్యోగస్థులు కలలు కంటున్నారు. కాని ఇది అంత బూటకములా కన్పిస్తున్నది. ఒక్క మనిషిని పోషించడానికి ప్రభుత్వము ఏర్పాటుచేసిన గారడీలా కన్పిస్తున్నది. ఉద్యోగస్థులకు ఏ మాత్రము ఉపయోగము లేదని ఈ రిపోర్టును ఒకసారి తిరగవేయడముతోనే అర్థము చేసుకోగలుగుతాము రకరకాల స్కేల్సు, రకరకాల వర్గాలున్నవి. కమీషను రిపోర్టు బయటకు వచ్చేటప్పటికి peons, ఇతర ఉదోగస్థులలో ఒక రకమైన ఆశాజ్యోతి కప్పించినది. Peons వారి జీతము ఏమైన పెరిగినదా అని వారు. ఇక్కడ వ్రాసే రిపోర్టర్సు, వారి స్కేలు ఏమైన పెరిగినదా అని వారు. బయటకు వెళ్లేటప్పటికి పోలీసులు ఇలా అందరూ ఈ రిపోర్టు కొరకు ఎంతో కాచుకొని వుండడము చూసినప్పుడు వారు ఎంత ఆశతో వున్నారో అర్థమవుతుంది. peons లో 4 కేటగరీస్ వున్నవి. రూ. 45/-, రూ. 55/-, రూ. 65/-, రూ. 70/-లు stages వున్నవారందరిని ఒక్కటిగా చేసి వారందరికి రూ. 55/-లతో start చేసిన scale ఇవ్వబడినది. ఎంత అసంతృప్తిగా వున్నదో ఆలోచించండి, ప్యూన్సులో మూడు కేటగిరిలు వున్నాయి. ఒకడు 45 రూపాయలతో start అవుతాడు. ఒకడు 55లో, మరొకడు 70 రూపాయలతో start అవుతాడు. వారి రాంక్‌కు సంబంధించి వారిపనులు

తూ.చ తప్పకుండా చేస్తూ పే కమీషన్ రిపోర్టు వస్తే తమకు మెరుగవుతుందనే ఆశతో వుంటే అందరినీ common level లోకి తెచ్చి 50 రూపాయలనుండి start చేసి బెనిఫిట్స్ అవుతున్నవారికి అన్యాయం జరిగే స్థితిలో పే కమీషన్ నిర్ణయించింది. క్లర్కులను అదే విధంగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తనకు జీతం ఇస్తున్నది కాబట్టి ప్రభుత్వానికి అనుగుణంగా ప్రవర్తించాలని ఒక బ్రోకర్‌గా తయారైనాడు కాని ఇన్ని లక్షలమంది ప్రజలకు సరైన జీతాలు అందించి సంతోషం కలుగచేద్దామనే నీతితో, నిజాయితీతో చెప్పటానికి సాహసిస్తున్నాను ఒకవేళ పార్లమెంటరీ భాషకు వ్యతిరేకమైనా నేను బాధపడను.

శ్రీ పి. వి. నరసింహారావు:—మేము బాధపడుతున్నాము, వారు బాధపడటం లేదు.

శ్రీ కె. మునుస్వామి:—పోనీ మాగ్జిమమ్ పెంచారా అంటే అదీలేదు, పైగా ఒక స్టేజిలో సర్వమానవ సౌభ్రాతత్వాన్ని కోరుతున్న ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో డిగ్నిటీ ఆఫ్ లేబర్‌ను పోషించగలిగే స్థితిలో ప్రభుత్వం గడుపుతున్న ఈ రోజుల్లో ఒకరితోనొకరు coordination లో ఒక ఆఫీసులో, ఒక స్కూలులో సుపీరియర్ కాంప్లెక్షన్ అనేది లేకుండా సమాన స్థాయిలో అందరూ తమ ధర్మాన్ని నిర్వర్తించుకొంటున్న సమయంలో ఎఫిషియెన్సి బార్ అనేది పెట్టి వారిలో ఒక బానిసత్వాన్ని ఏర్పాటు చేసింది. అది ఎంత ఘోరమో ఆలోచించండి. ఎఫిషియెన్సి బార్ చేసే మేలు కంటే దుర్మార్గం ఎక్కువగావుంది. లేని అజ్మాయిషీలను, లేని అధికారాన్ని ఆఫీసర్లకు ఇచ్చినట్లుగా కమిటీ వ్యవహరించింది. 55 రూపాయల్లో start అయినవ్యక్తి 50-159-2-65 scale వుంటే 50-1-99 ప్రక్కన ఎఫిషియెన్సి బార్ పెట్టారు. సెకండ్ ఇంక్రిమెంట్ రావాలంటే ఆఫీసరుకు అడుగుకి మడుగులు వత్తుతూ వుండాలి. ఇతను ఎఫిషియెంట్ వర్కర్ అని సర్టిఫికెట్ పొందితేకాని మాగ్జిమమ్ రీచ్ కావటానికి అవకాశం లేదు. అలాంటి పరిస్థితిలో పర్సనల్ గ్రడ్జిస్‌తో కాని, మరో దృక్పధంతో కాని సుపీరియర్‌గా వుండే ఆఫీసర్ క్రింది సబార్డినేట్స్‌కు రిటైర్ అయ్యేవరకు ఇంక్రిమెంట్ ఇవ్వకుండా వుండటానికి వీలు అవకాశం దీని వల్ల వుంది. అటువంటి ఘోర పరిస్థితిపై ఎఫిషియన్సి బార్ దారితీస్తుంది. అటువంటి ఎఫిషియన్సి బార్ వారి దృష్టికి ఎందుకు వచ్చిందో అర్థంకాదు. కొందరు 15 సంవత్సరాలు మాగ్జిమం రీచ్ అయి మరి కొందరు 20 సంవత్సరాలకు అయ్యేట్లు—ఈ తేడా ఎందుకు చూపారో అర్థం కావటంలేదు. ఇన్ని పెద్ద వాల్యూమ్స్‌ను యింకా బాగా చదివి వుంటే యింకా ఎక్కువ లోపాలు కల్పించి విమర్శించటానికి అవకాశం వుండేది. తాము త్రవ్వుకొన్న గోతిలో తామే పడ్డామని ఎంప్లాయీస్ ఎసోసియేషన్స్ అనుకోవాలి. ఈ రిపోర్టు ప్యూన్సుకుకాని, క్లర్కులుగాని, పోలీసువారికి ఏ రంగంలో వారికి కూడ సంతృప్తికరంగా లేదు. ఇటువంటి కమీషన్‌ను వెంటనే రద్దుచేయాలి. అలా కాక వారు వేరే నిర్ణయం తీసికొనే పక్షంలో కొన్ని వేలమంది ఉద్యోగస్థులు డ్యూవ్ కావటానికి అవకాశాలు వుంటాయి. వారు యింకో కారణం చెప్పారు. ప్రభుత్వంవద్ద డబ్బులేదు, land revenue రద్దు అయినది సుప్రీం కోర్టు డిసిషన్ అనుసరించి, దాని వల్ల ఎక్కువ జీతాలు ఇవ్వలేని స్థితిలో వున్నామని చెప్పారు. పే కమీషన్ ఏర్పాటు

2, 3 సంవత్సరాలు అయింది. అప్పట్నుంచి వున్న బడ్జెటు విధానం, సుప్రీం కోర్టు ఎప్పుడు డెసెషన్ ఇచ్చిందీ పరిశీలిస్తే అది అడ్డుకాదని అర్థం అవుతుంది. కనుక ఈ పే కమీషన్‌ను రద్దుచేసి అన్ని వర్గాల ఉద్యోగుల ప్రతినిధులతో మరో పంథాలో యింకో కమిటీవేసి వారి సలహాల మేరకు ఆచరిస్తే బాగుంటుంది. వన్‌మాన్ పే కమీషన్ రిపోర్టులో కొంత పార్షియాలిటీ కూడా కన్పిస్తున్నది. జ్యుడిషియల్ లైన్‌లో వర్క్ చేసే వారికి కాస్త మెరుగ్గా చూపించారు. మినిమమ్ హెచ్చించారు. యింకే కేటగిరిలోనూ మినిమమ్, మాగ్జిమమ్స్ పెంచకపోగా ఎఫిషియెన్సీ బార్ పెట్టారు. జ్యుడిషియల్ లైన్ మాత్రం because he belongs to judicial line_కాస్త మెరుగు చూపించారు, ఇలా పక్షపాత దృష్టితో వారు వ్యవహరించినట్లు కన్పిస్తున్నది. లక్షలాది ప్రజలకు న్యాయం చేకూర్చే న్యాయవాదిగా ఆయన ఇక్కడ act చేయలేదు. ఏ విధంగా చూసినా ఈ రిపోర్టు అన్ని వర్గాలవారికీ అసంతృప్తి కలిగిస్తున్నది కాబట్టి దానిని రద్దుచేసి అన్ని రకల రకాల ఉద్యోగులనుండి ఒక్కొక్క ప్రతినిధిని తీసికొని ఒక కమిటీ ఏర్పాటు చేసి వారి సూచనలు అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, దాదాపు 5 లక్షల మంది ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాన్ని ప్రభుత్వం చాలా నిర్లక్ష్య వైఖరితో వారు చూపిస్తున్న ఉదాసీనవైఖరి చాలా శోచనీయంగా వుందని చెప్పక తప్పదు అసలు ప్రతిపక్ష సభ్యులు ఎసంబ్లీలో పదే పదే పే కమీషన్ పరిస్థితి ఏమిటి, రిపోర్టు ఏమి చేశారు అని అడుగడుగునా ప్రభుత్వాన్ని అడుగుతూ వుంటే వాయిదా వేస్తూ చివరకు ఇంత పెద్ద వాల్యూమ్ తెచ్చి ఇక్కడ పెట్టారు. ఈ రిపోర్టులో ఏదైనా మెరుగైన పరిస్థితి వుంటుందని అన్ని వర్గాల ఉద్యోగులు ఆశించారు. అయితే ఆశించింది ఒకటి-జరిగింది వేరొకటి-ఇది అంతా చూస్తే shakespeare గారు "Much ado about nothing" జ్ఞాపకము వస్తుంది. Much ado, చేశారు. చివరకు మిగిలింది సున్న-జడ్జీని వేశారు. రెండు సంవత్సరాల కాలము అన్ని category-wise పర్యవేక్షణ చేయించారు. దాని తరువాత ఏమిటీ? లాభించినటువంటిది అట్టే లేదు, కాని వారిపైన విధింపులు అక్కడక్కడ పెట్టారు. అదేమంటే లేని Efficiency Bar ను తీసుకవచ్చి పెట్టారు. దీని మీద చాలా దీర్ఘంగా ఆలోచించాలి. అసలు ప్రభుత్వ ఆలోచన కూడా దీనిలో యిమిడి వుందేమోనని కూడా శంకించక తప్పదు Efficiency Bar ఎలా వచ్చింది. దీనికి జడ్జి గారి అభిప్రాయము ఒకటేనా? లేకపోతే ప్రభుత్వ ఆలోచన కూడా జడ్జి గారికి ఏమైన సోకిందా అనేది కూడా ఆలోచన చేయాలి. లేకపోతే Efficiency Bar ఎందుకు వచ్చింది. దాని ఉద్దేశ్యమేమిటీ? Technical Skill లేకపోతే ఏదైన Administrative Expert Skill కు సంబంధించిన వాటికి ఏమైన Efficiency Bar పెట్టి అర్థము వుందని చెబితే ఒప్పుకోవచ్చును. కాని peons కు Efficiency Bar ఏమిటి ? Cleaners కు Attenders కు Efficiency Bar ఏమిటో అర్థము కావడం లేదు_27 categorics లో దాదాపు 20 categories కు Efficiency Bar పెట్టడం దేనికి? ఈ కమీషన్ బుఱ్ఱలోకి ఏలా వచ్చింది. ప్రతి ఒక్కరు దీర్ఘంగా ఆలోచన చేయాలి _ Efficiency Bar అనేది లేకుండా చేస్తే తప్ప ఏ మాత్రము వారికి స్వేచ్ఛ వుండదు-ఇప్పుడున్నటువంటి

స్వేచ్ఛ కాస్త Efficiency Bar అనే పేరుతో 'జోహుకుం' అని అధికారులకు లొంగవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రెండు సంవత్సరాల పాటు దాదాపు అయిదు లక్షలు ఖర్చు పెట్టిన తరువాత యీ రిపోర్టు పరిస్థితిని ఆలోచన చేద్దాము-దాని కంటె ముందు ఒకటి చూడండి. ఈ రిపోర్టు పైన యీ రోజు చర్చ జరుగుతుందని తెలిసి పట్టణములో వుండే ఉద్యోగస్తులు అసెంబ్లీకి procession రూపములో వచ్చి మెమోరాండం యివ్వాలని పోలీసు కమీషనరు దగ్గఱకు వెళ్లితే 'వద్దు' అని చెప్పారు. ఇదేమి ప్రజాస్వామ్యము? అని అడుగుతున్నాను-ఈ కమీషన్‌లో ఏమీలేదు. ఎలాంటి ఉపయోగము లేదు. దీనివల్ల మేలు జరుగడం లేదు. కనీసము మా అభిప్రాయమైనా తెలుపుకుందామని వస్తే, ఆ అవకాశము కూడా యివ్వలేదంటే చాలా శోచనీయమైన విషయము ఇది ప్రజాస్వామ్యాన్ని తల క్రిందులు చేసే పద్ధతి—దానికి ఏ ప్రభుత్వము తావు యివ్వకూడదు—దానివల్ల ప్రమాదము వుందని యీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. దాదాపు 1000 పుటల రిపోర్టు పెట్టారు. Rule లోని 230 ప్రకారము అది consider చేయవలసిన విషయము. Subject matter for discussion. అయినప్పుడు ప్రతి శాసన సభ్యుడు దానిపైన ఆలోచన చేయడానికి కనీసము దానిని Epitomise చేసియిస్తే సంతోషించేవారము. దానిని Epitomise చేసి యివ్వకపోవడము వల్ల ప్రభుత్వము యొక్క నిర్లక్ష్యవైఖరి, ప్రభుత్వము యీ కమీషన్ ద్వారా చూపుతున్న వ్యవహారం అర్థము అవుతుంది. అది దాచతే దాగే సత్యం కాదు. 147 Scales ను యీ రిపోర్టు ద్వారా 27 చేశారు, అది Epitomise చేశారు అయితే కలిగిన లాభము ఏమిటి? అన్నింటి కంటే Lowest Category తీసుకుందాము. Peon, Atten der, Cleaner Etc. వారికి ఇదివరకు వున్నటువంటివి 50 నుండి 65. 50 నుండి 70. 50 నుండి 70, 55 నుండి 75—యిట్లా categorisation వుంది. ఇప్పుడు యీ కమీషన్ వారి పుణ్యమా అంటూ అది 50 నుండి 75 అయింది. ఇప్పుడు కొత్తగా జరిగిందేమంటే కమీషన్ ధర్మమా అంటూ Peon కు రు. 5/-లు తగిపోయాయి—మరి యిది ఏమి కమీషను, యీ కమీషన్ ఉపయోగం ఏమిటి? ఈ కమీషన్‌ను ఏ దృక్పథముతో ఏ రకాంగా ఆలోచన చేయాలి? రెండవ విషయము. Socialism అంటాము. Socialism గురించి గొప్పగా చెప్పుకొనే కాంగ్రెస్ నాయకులు అసలు దీనిలో వున్న తేడాలు ఏమిటో ఆలోచన చేశారా? తక్కువ జీతం రు. 50/-లు ఎక్కువ జతం రు. 1800/-లు, అంటే Ratio 1; 36. మీ Socialism ఎక్కడకు పోయింది? కనీసం 1; 20 అయినా చేసివుంటే సంతోషించే వారము. కాని అలాంటి Socialism గాక వూరికే Socialism అని కంఠశోషగా చెప్పుకునే యీ నాయక మాణ్యం యీ Ratio చూడాలి. దీనిని ఏమీ అనాలి? ఎట్లా అర్థముచేసుకోవాలి? ముఖ్యమంత్రిగారు బడ్జెటు స్పీచ్‌లో చెబుతారు. డబ్బు లేదని ఆదనపు పన్నుల చట్టం ఆగిపోయిందని, దానివ్వారా డబ్బు వచ్చేది లేదని, Overdraft చేయడానికి కూడా లేదని. అంటే ప్రభుత్వము—ఆయన చెప్పలేదు గాని—ఆయన మాటలనుబట్టి చూస్తే — ఆర్థిక దివాళాకోరుగా వుంది — ఏమిచేయను, ప్రభుత్వానికి డబ్బులేదని పాపం విలపించారు. పరిస్థితులు బాగాలేవని చెబితే అర్థము చేసుకోవచ్చు—కాని అట్లా చెప్పకుండా కమీషన్

అనే నాటకంతో ఉద్యోగులకు లాభంలేకుండా చేయడం మాత్రం వాంఛనీయం కాదని చెప్పదలచుకున్నాను. ఏ ప్రభుత్వమైనాగాని వుద్యోగస్తుల పరిస్థితులను, వారి social conditions ను, పెరుగుతున్న ధరలను, living index ను, వాటి అన్నింటికి లెక్కలోకి తీసుకుంటే సబబుగా వుంటుంది. ఉద్యోగస్థులకు వంద రూపాయలే యివ్వండి, అయితే ప్రస్తుతం ఆర్థికంగా మేము బలహీనంగా వున్నాము కాబట్టి ఆరు నెలల తరువాత యిస్తాము, arrears వగైరా కలిపి, అని చెప్పడం సబబుగాని ఆర్థిక దివాళాకోరుతనంగా వున్నాము కాబట్టి దాదాపు అయిదు సంవత్సరాల పాటు ఉద్యోగస్థులనందరిని wage-freeze క్రిందకు తెస్తామనే యీ pay commission వుంటే ఏమి లేకపోతే ఏమి అని చెప్పదలచుకున్నాను. ఈ కమీషన్‌ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ప్రభుత్వం ఆ రిపోర్టును అమలు జరిపితే మరో అయిదు సంవత్సరాల పాటు వారు ఏమి చెప్పడానికి లేదు—అంటే ప్రభుత్వము Wage-Freeze చేస్తుందన్నమాట. Wage-Freeze చేస్తున్నామని స్పష్టంగా చెప్పకుండా కమీషన్ ద్వారా చెప్పించడమనేది మహాఘోరము. అసలు చెప్పడానికే వీలులేనటువంటి వ్యవహారం. ఏ ప్రభుత్వానికైనా గుండెకాయ అని చెప్పుకునే వుద్యోగస్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరు చూస్తే చాలా గర్హనీయమైనటువంటి విషయమని చెప్పకతప్పదు—ఈ కమీషన్ చెప్పేది ఎంతవరకు న్యాయంగా వుందో ఆలోచించండి. Commission యొక్క 'Rationalization' తీసుకోండి. What is the basis? అంటే రాష్ట్రములో వుండే per capita income తీసుకోండి. Per capita income ఎంత? 426/-. House-hold అంటే ముగ్గురుగా తీసుకోండి. రూ. 426 per capita income గా తీసుకొని ×3 అయితే—అది 1276 రూపాయలుకు వస్తే దానిని 12 పెట్టి భాగిస్తే రు. 106 అవుతుందన్నారు. కాబట్టి per capita income దృష్టిలో పెట్టుకొని, family member ని 3గురిని తీసుకొని, వాళ్లను 12లో భాగిస్తే 100 వస్తుంది కాబట్టి—అందువల్ల 100 రూపాయలు ఇవ్వటం సబబుగదా అని commission hold చేస్తే ఇది ఎటువంటి suggestion నో నాకు అర్థం కావటంలేదు. Per capita income ఏవరెవరివి ఏట్లా ఉందో చూశారా? ఒక వెయ్యి రూపాయలు, 2 వేల రూపాయలు ఆదాయం వచ్చేవారితో-50 రూపాయలు ఆదాయం—అంటే రోజుకి 6 అణాలు గిట్టని వాళ్లని తీసుకొని per capital income కట్టినప్పుడు, లోగా చెప్పిన ప్రకారంగా, 6 అణాలు ఉందన్నారు. కాని నెహ్రూగారు 10 అణాలు అన్నారు. 10 అణాలు తీసుకొన్నప్పటికి కూడా, రోజుకి 10 అణాలు తీసుకువచ్చే వాళ్లని, 2, 3 వేలు తీసుకువచ్చే వాళ్లతో జమకట్టి, లేదా Agricultural field లో వేయి రూపాయలు వచ్చేవాళ్ల income కూడా తీసుకుని - per capita income గా తీసుకొని ఈ విధంగా భాగించినట్లయితే న్యాయంచేసిన వాళ్లం అవుతాం. అసలు Base తప్పు. ఇంకొటి ఉంది. అధ్యక్షా: అది Bureau of Economics. అది ఒక fraud అది వాళ్ళే ఒప్పుకొన్నారు. వాళ్ల లెక్కలు 30% fraud అని ఒప్పుకొన్నారు. అది 30% కాదు. 75% fraud అని మేము అంటున్నాం. దీంట్లో ఒక యుద్ధం జరుగుతోంది అనుకోండి. వాళ్ళే 30% ఒప్పుకొన్నారు. వాళ్లు ఏమి చేస్తున్నారంటే Bureau of Economics వారి incorrect లెక్కలను బట్టి, family budget తయారుచేశారు. Average Budget expenditure walk out చేస్తే 90 రూపా

యులు వచ్చింది. ఆ 90 రూ॥ సరిపోతుందని Bureau of Economics వారి వితండ వాదన. దానిని కూడా ఈ దృష్టిలో పెట్టుకుని, ఇట్లా నిర్ణయించటం అన్నది వాస్తవానికి చాలా దూరంగా ఉంది. అసలు facts ఒక విధంగా ఉంటే, commission ఇంకోవిధంగా అర్థం చేసుకుని చేసిన report ఇది. ఇది కేవలం వాస్తవానికి వ్యతిరేకంగా, actual facts కి వ్యతిరేకంగాను, న్యాయానికి విదూరంగాను ఉంది అని చెప్పదలుచుకొన్నాను.

అధ్యక్షా, ఇంకొటి ఉంది. 15th Indian Labour Conference వాళ్లు చెప్పింది ఏమిటంటే-Need Base-minimum base ఇవ్వాలని అన్నారు. వాళ్ళు work out చేసిన formula ఏమిటంటే, ప్రతి ఒక్కరికి కూడా 2 వేలు 700 callaries of food కావాలని చెబితే, మన commission ఏ విధంగా agree చేస్తారంటే, ఇది వాస్తవంగా మన Defence Council case లేకపోయినా, ఉన్నట్లు ఎట్లా argue చేస్తారో ఆ విధంగా commissioner ఇచ్చట argue చేశాడు. ఎట్లా అంటే end of the IV five year plan కి మనం ఒక్కొక్కరిని ఎంత ఆహారం సాధిస్తాం అంటే 2 వేల 100 కాలరీలు వస్తుంది. కాబట్టి, ఇప్పటి 2 వేల, 100 కేలరీలు రావు కాబట్టి, Indian Labour Conference వాళ్లుచేసిన దానిని మనం అనుసరించలేం కాబట్టి, మనం ఇస్తున్నది వాస్తవమేనని ఇట్లా negative argument తీసుకొని వాదించాడు. అసలు ఈ Indian Labour Conference వాళ్లు చెప్పింది ఏమిటంటే 18 గజాలు గుడ్డ కావాలని చెబితే, ఈయన చెప్పింది ఏమిటంటే 16 గజాలు గుడ్డ ఇవ్వలేం. కాబట్టి దానికి లోనయి ఈ విషయాలన్ని పరిష్కారం చేయాలని ఈయన ఆలోచన చేశాడు. ఈ విధంగా commission సక్రమమైన పరిస్థితులలో గాకుండా, విక్రయ పరిస్థితులకు దారి తీసిందని మనవిచేస్తున్నాను. N.G.G.Os. విషయంలో వారు చెప్పిందేమిటంటే State Government Employees, Central Government Employees ప్రక్క ప్రక్కన కూర్చొని పనిచేస్తూ ఉంటే, ఆయనకు Central Government జీతం వస్తూ ఉంటే, ఈయనకు ఏమీ 80 రూ॥ జీతంకూడారాక ండా అవస్థ పడుతూఉంటే, commission చెప్పినవాదం ఏమిటంటే State Government employee has his route in the locality అన్నారు. అది ఏమో నాకు అర్థం కావటంలేదు. Commission ను పిలిపించి cross-examination చేస్తేతప్ప అర్థంకాదు. State Government employee has his route in the locality అన్నారు. ఎక్కడినుంచి వస్తుంది. Even then, Central Government employee also has his route in the locality. He is also from the same staff. He is also from the same place. అసలు ఈ argument వారి బుర్రలోకి ఎట్లా వచ్చిందో నాకు అర్థం కావటంలేదు. ఇది చాలాదీర్ఘంగా ఆలోచనచేయాలి. అధ్యక్షా, వారి argument ఎట్లా substantiate చేశారంటే U.S.A. లో Central Government Employee కి, State Government Employee కి difference of pay ఉంది. కాబట్టి ఇచ్చట కూడా ఉండటం మంచిదని చెప్పారు. దానికి నేనుసంతోషిస్తాను. U.S.A. లో minimum Government Employeeకి ఎంత ఇస్తున్నారో దానిలో 50% తగ్గించి ఇవ్వండి. తీసుకొంటాం. ఎప్పుడైతే మీరు compare చేసి చెప్పారో, దానికి మీరు సిద్ధపడి ఉంటారా అని అడుగుతున్నాను. కేవలం ఏదో, సమర్థన చేసుకోవటం మంచిదికాదని, చెబుతున్నాను.

అధ్యక్షా, ఒక Bank employee ఉన్నాడు. ఒక చిన్న Bank Peon ఉంటే, అతనికి ఎంత జీతం వస్తుందంటే, 150 రూ॥ వస్తుంది. Where is a clerk is not getting more than Rs. 80/-. Commission వాళ్ల వితండ వాదన ఏమిటంటే, concentration of wealth in small institutions సాధ్యం అవుతుంది, ఇచ్చట సాధ్యంకాదు అనే వితండ వాదన తీసుకువస్తున్నారు. ఇటువంటి వాదన అంతా కూడా felacious అని చెప్పకతప్పదు.

అధ్యక్షా, ఇంకోటి ఉంది. ఈ categories ఈ విధంగా చేయడానికి ఈ commission అవసరంలేదని నా మనవి. ఇది ఒక Superintendent కి అప్పగించినట్లయితే, ఈ commission చేసిన దానికంటె ఇంకా ఎక్కువ detail గా చేసి ఉండేవాడని చెబుతున్నాను. మేము చెప్పేది ఏమిటంటె, Health Minister గారు ఇచ్చట ఉన్నారు. వారిని Director of Medical Health చెప్పిన దానికి కట్టుబడి ఉండమని చెప్పండి. Director of Medical Services చెప్పిన దానిని వారి employees కి ఇవ్వమని చెప్పండి. అదేవిధంగా Director of Printing ఉన్నాడు. ఆయన చెప్పిన suggestion ఒప్పుకోమనండి. అసలు commission ఎందుకు అని అడుగుతున్నాము. అందువల్ల final గా చెప్పేది ఏమిటంటే, ఇన్ని విధాలుగా చూచి నప్పుడు మనకు అర్థం అయ్యేది ఏమిటంటే, commission వల్ల జరిగింది సున్న అని చెబుతున్నాము. రాష్ట్రంలో A.P.P.O. ఉన్నాడు. ఆయన జీతం 225 నుంచి 200 రూ॥లకు తీసుకువచ్చారు. Deputy Collector, Dy. Tahsildar, A.C.T.O. A.P.P.O. వీరంతా ఒక category గా ఉన్నారు. ఇప్పుడు జీతం A.P.P.O. కి తగ్గించేసరికి, Deputy Tahsildar A.P.P.O. ని — legal point ఇచ్చేవానిని తన యింటికి రమ్మని వ్రాశాడు. ఇది చాలా విచిత్రంగా ఉంది. అసలు legal point ఇచ్చే ఈయనను, Deputy Tahsildar, ఏ S.S.L.C. వరకు చదువుకొన్నాడో గాని, B.A.B.L. చదివి legal point చెప్పే ఈయనను, తన ఇంటికి రమ్మని అడిగాడు అంటే ఈ జీతాల్లో వ్యత్యాసం రావటం వల్లనే జరుగుతోందని చెబుతున్నాము.

ఇంకో విషయం ఉంది. మన Telugu Translators ఉన్నారు. మనం తెలుగు భాషను గవర్నమెంటు భాషగా చేయాలని అనుకొంటున్నాం. వీరి పాత scale 200-20-400 ఉండగా, ఇప్పుడు వీరు చేసిన మేలు ఏమిటంటే, 200-12-320-E.B. 13-400. చూడండి. Increment లో తక్కువచేసి efficiency bar పెట్టారు. అసలు పెరిగింది ఏమంటే, సున్నకు సున్న తప్ప, ఏమీ జరగలేదు. వాళ్ల status తగ్గింది. Efficiency Bar ఒక encumbrance వచ్చి పడింది. అందువల్ల చివరగా చెప్పదల్చుకొంది ఏమంటే It is better to scrap this Pay commission. రెండవది ఏమంటే, Negotiate with the employees' organisations and arrive at correct decision అసలు heads of departmentsని, various organisations headsని పిలిచి, Round Table Conference పెట్టండి. వాళ్ల యొక్క సలహాలు తీసుకొని నిర్ణయిస్తే, న్యాయంగా పరిష్కారం చేసినవాళ్లు అవుతారు. Teachers కు కొఠారి కమీషన్ report ని అమలుపర్చండి సరిపోతుంది. Medical Employees ఉన్నారు. Government Press Employees

ఉన్నారు. Local industrial employees ఉన్నారు. వారి organisations heads ని పిలిచి కూర్చోండి. మీరు commission తో నాటకం ఆడి, సక్రమంగా వాళ్ళకి రావలసిన wages వాళ్ళకి రాకుండా, చేయటమా మీ ఉద్దేశ్యం లేక ఈ offices యొక్క Heads ని పిలిచి, న్యాయంగా work out చేసి, వాళ్ళని సక్రమంగా ఇవ్వటమా మీ ఉద్దేశ్యం అని అడుగుతున్నాను. In all, it is better to scrap this commission.

శ్రీ బి.వి. సుబ్బయ్య (అల్లవరం) :—గౌరవనీయఅధ్యక్షా, శ్రీ N. D. కృష్ణారావుగారు Chairman గా వేసిన One Man Pay Commission దాదాపు 5 లక్షల మంది State Government employees యొక్క Socio-Economic conditions ను దృష్టిలో పెట్టుకొని, ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారియొక్క జీవితాలను, జీవిత ప్రమాణాలను పెంచుకొనే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని, గత రెండు సంవత్సరాలుగా ఆశించగా, ఈ లక్షలాది ప్రభుత్వోద్యోగులకు ఈ commission వల్ల ఏమీ ఉపయోగించలేదు సరికదా ఏ commission కోసం అయితే ఈ ఉద్యోగులు అందరూ ఆందోళన చేసి, ఏదో బ్రహ్మాండమైన లాభం కలుగుతుందని ఆశించారో వారికి నిరాశ కలిగింది. Joint Council of Action లో ఉన్న—Teachers, organisation గాని, Labour Union గాని, Trade Union organisation గాని — ఈ Pay Commission ను రద్దు చేయండి, అందుచేత scrap this Pay Commission report అనే ధోరణిలో ఈ Association లో ఉన్నవారందరూకూడా కోరుతున్నారు. ఒక బాధాకరమైనటువంటి విషయం మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను గత సంవత్సరం ఏప్రిల్‌లో ఎంతో ఆందోళన చేయగా వేసిన ఈ Pay Commission ఒక సంవత్సరంలో report submit చేయాలని చెప్పితే, కాలయాపన చేస్తే ప్రభుత్వం యింకో సంవత్సరం వ్యవధి ఇచ్చింది. 66 వ సంవత్సరం జూన్‌లో ఈ Report ఇవ్వాలంటే, 67 జూన్ దాటిపోయినప్పటికి కూడా, అది అనేక రకాల అయిన ఒత్తిడివల్ల — శాసనసభలో అయితేనేమి, ఈ organisation వల్లనైతేనేమి ప్రభుత్వం ఈ Report ను Table మీద ఉంచటం జరిగింది. బాధ్యత కలిగినటువంటి ప్రభుత్వోద్యోగులు 24 గంటలు ప్రభుత్వ యంత్రాంగంలో ఉండి శక్తిసామర్థ్యాలు చూపించారు. నడిబజారులోపడి వీధులవెంట తిరిగితే, class IV నుంచి N. G. Os వరకు ఆశించింది, ఏమిటంటె, సమర్థవంతంగా పనిచేసినందులకు, ప్రస్తుతం ఉన్న ధరవరలను బట్టి cost of living order కి equal గా ఇది పెరగటంలేదని చెప్పి—కొద్దో గొప్పో మంచి wages దృష్టితో పెట్టుకొని కోరారు. కొన్ని లక్షలమంది మన State Government employees "ఏదయ్యా కృష్ణయ్యా, ఏదయ్యా నీ report" అని వీధులవెంబడి ఆందోళన చేయటం జరిగింది. అయితే అనేకమంది మిత్రులు చెప్పినట్లుగా class IV peons కి గాని, ఉద్యోగస్తులకు గాని, Teacher కు గాని, ఎవ్వరికికూడా ఏమీ లాభించలేదు. Local bodies లో ఉన్నటువంటి ఉద్యోగులకుకూడా ఏమీ లాభించినట్లు కనబడదు. అందుచేత దీనిని పూర్తిగా రద్దుచేయండి. ప్రభుత్వం మధ్య ఈ Associations organisations ప్రతినిధులమధ్య direct సంప్రదింపులు పెట్టండి. అంతే తప్ప దీనిని set aside చేయండి అనే ధోరణిలో, ఈ Association లో ఉన్నటువంటివారు, శాసనసభతో

వీరికి ప్రాతినిధ్యం వహించి, వీరి సంక్షేమం కోరేవారు, చాలా మంది అదే ధోరణిని ప్రదర్శించటం గమనించవలసిన విషయం. అదే రకంగా Central Government విషయం మనకందరికీ తెలుసు. అట్లాగే Morarji Desai గారు చాలా కట్టుదిట్టంగా ఉండి wage freeze పెట్టి, certificates ఇస్తాం అని చెప్పినారుగాని, cash payment అంగీకరించిన పరిస్థితులలో, వారు కొంతవరకు దిగివచ్చి wage freeze అనే మాట కూడా లేదని direct గా సంప్రదింపులకు దిగివచ్చారు; ఈ dead-lock ను solve చేయడానికి, ఒక రకమైన సర్దుబాటుకు రావడం, Direct cash payment ఇవ్వటం కోసం గాని, D. A. పెంచటంకోసంగాని, గజేంద్ర గడ్కర్ యిచ్చిన report ఆధారంగా చేసుకొని వారు కొంతవరకు అంగీకరించటం జరిగింది.

Teachers ఈవేళ కోరేది-కొఠారి కమిషన్‌లో ఉన్న recommendations పూర్తిగా అమలుపర్చండని వారు కోరుతున్నారు. గజేంద్రగడ్కర్ న్యాయసమ్మతంగా D. A. విషయమై ఇచ్చిన report ని అమలుపర్చమని కోరుతున్నారు. ఇటువంటి విషయాలన్నీ మనంకూడా సాకల్యంగా ఆలోచించినప్పుడు socialistic pattern of society లో-ఈ glaring inequalities of income groups మధ్య తేడాను చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నప్పుడు, ఒక వ్యక్తి 50 రూ.లు 60 రూ.లు తెచ్చుకొనే peons చప్రాసీగా ఉండటం, మరొకవ్యక్తి public sector లో అయితే 5 వేల రూపాయలు తెచ్చుకొనేవాళ్లు ఉన్నారు. మన State Government లో class officers అందరూ 3 వేలు, 3 వేల 5 వందలు తెచ్చుకొంటున్నారు. ఈ 3,500 తెచ్చుకొనే ఉద్యోగస్తులమధ్య, 75 రూ. తెచ్చుకొనే ఉద్యోగస్తులమధ్య ఆర్థికమైన సమానత్వాన్ని, మనం చెప్పటం అనేది సబబుగా కన్పించటం లేదు. అందుచేత ప్రభుత్వం ఒక ఇదమిద్ధమైనటువంటి Socialistic basis మీద ఒక నిర్ధారణ చేయటం అవసరం. ఏ వ్యక్తి కూడా 100 రూ.ల తక్కువ జీతం పుచ్చుకో కూడదనే కట్టుదిట్టమైన నిర్ణయంచేయాలి. అదేరకంగా 3 వేలు, 4 వేలు తీసుకొనే ఆఫీసర్లనందరిని తగ్గించండి. దీనివల్ల నష్టం ఏమీలేదు. వారు 15 వందలు, 2 వేలకు మించి తీసుకోకూడదని నిర్ణయం చేయటం-ఒ Socialistic Pattern of Society లో అటువంటి Administrative set up ఉండాలని అభిప్రాయ పడు తున్నాను.

అందుచే ప్రస్తుతం దేశంలో శ్రామిక జనం. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఉండే-Trade Union లో ఉండే ఉద్యోగులురాగానే, Secretariat లో గాని, Directorate లో గాని, Teachers కు గాని, మరొకళ్లకు గాని, ఉండాలి. ఉద్యోగ ధర్మం మీద ఆశక్తి కలిగిన వారుకూడా ఈ వేళ open గా వచ్చి, జీవన్మరణ సమస్యగా దీన్ని తీసుకొని, Commission ను రద్దుచేసి direct సంప్రదింపులు జరపమంటున్నారు. రోజు రోజుకు ధరలు పెరిగిపోతున్న ఈ పరిస్థితులలో, ఒకధాన్యం బస్తా—ధాన్యం పుష్కలంగా ఉండే ఉభయ గోదావరి జిల్లాలలో 60 రూపాయలుపెట్టి కొనుక్కోవలసి వస్తోంది. అదేరకంగా సామాన్య మానవునికి అను నిత్యం కావలసినటువంటి జీవితావసర వస్తువులకు విపరీతమైన ధరలు పెరిగిపోయి, ఎంతో ఆశిస్తు ఉంటె, 4,5 రూపాయిలు పెంచితె, దానికి 10 రెట్లు ఒక సంవత్సరంలోనో, 2 సంవత్సరా

లలోనో పెరిగిపోతున్న సందర్భాలు కనబడుతున్నాయి. అందుచేత వీటన్నింటికి ఒక కారణం చెప్పవచ్చు. ఆందోళన చేసినప్పుడల్లా 5, 10 రూపాయిలు పెంచుతూ ఉంటే, అది inflation కు దారి తీస్తుంది. అది సవ్యమైన పద్ధతికాదని వాదన తీసుకురావచ్చు. నా ఉద్దేశ్యం ఏమిటంటే, ఈ Representatives of various Organisations, Workers' Union, Teachers Union and other N.G.G.Os కాని ఒక చోట పెట్టి ప్రభుత్వం, శాసన సభ్యులు కలసి ఒక Joint Council గా కూర్చోని దానిని నిర్ధారణచేసి—వాళ్లకు ఉండే సాధక బాధకాలను సాకల్యంగా ఆలోచించాలి. ఇది అప్పుడే Final Report కాదు. మిత్రుడు మునుస్వామి initiate చేస్తూ ఆ విషయం చెప్పారు. శాసన సభలో గౌరవ సభ్యులు చెప్పిన దాన్నికూడా ప్రభుత్వం సాకల్యంగా ఆలోచించి-రేపు Final Report తయారుచేసే టప్పుడు ప్రభుత్వం కూర్చొని, Report లో ఉన్న సాధక బాధకాలను, ప్రభుత్వం యొక్క ఆర్థిక వనరులను వీటన్నింటినికూడా దృష్టిలో పెట్టుకొని, Final Report రూపొందిస్తారని ఆశిస్తున్నాను.

Pay Commission Report అనేది ప్రభుత్వం యొక్క ఆర్థిక ఇబ్బందులను గాని, Budgetary Provision ని గాని దృష్టిలోపెట్టుకొని— One Man Pay Commission ని వేశారంటే—ఇది చాలా అపసవ్యమైనది. ఇదంతాకూడా ఆయనకు అనవసరం. ప్రస్తుతం దేశంలో వారికి ఉండే Service Conditions ఏమిటి? Cost of living ఏమిటి? Index ఏమిటి? అనేది దృష్టిలోపెట్టుకొని. ఇంతకావాలి, ఇంత పెంచాలి అని చెప్పాలిగాని, ఇన్నికోట్లు అదనంగా అవుతుందని Commission చెబితే, ప్రభుత్వం దానిని అనుకూలంగా, కొన్ని ఖర్చులను తగ్గించుకొని, రాబడి వచ్చే విధానాలకు అన్వేషణచేసుకొని తన సాధక బాధకాలను తేల్చుకోవాలి తప్ప, ఈ విధంగా One Man Pay Commission అనేది చెప్పటం చాలా అపసవ్యంగా ఉందని అభిప్రాయపడుతున్నాను. ఆ సమస్య ప్రభుత్వానికి వదలి పెట్టాలి. తగిన జీవన ప్రమాణాల కోసం ఉద్యోగులు ఆందోళనచేస్తుంటే వారికి తగిన జీతాలు ఇవ్వలేకపోగా—కొన్నిచోట్లతగ్గించటం అన్నది చాలా దురదృష్టకరమైన విషయం. ఇది ప్రపంచంలో ఏ Pay Commission, ఇంత ఆందోళన జరిగిన తర్వాత చేయకూడని పని ఈ One Man Pay Commission చేసిందని అభిప్రాయపడుతున్నాను.

అధ్యక్షా, ఈ విషయాలన్నీ గౌరవనీయ సభ్యులు అంతాముందుచెబుతారు. అవన్నీ దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం రేపు నిర్ణయంచేసేటప్పుడు, చాలా సాకల్యంగా మానవతాదృష్టితో, ప్రస్తుతం ఉండే వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఎవ్వరో తిరుగుబాటు చేస్తున్నారని, మన క్రింద పనిచేసే ఉద్యోగులు మనకు ఎదురు చెప్పకూడదనే ధోరణిలో ప్రవర్తించకుండా మానవతాదృష్టితో, ప్రస్తుతం ఉండే పరిస్థితులనుబట్టి Final Report తయారు చేయగలరని, ఆ రకంగా తయారు చేయవలసిందని కోరుతూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వము, మంత్రులు అయితేనేమి శాసన సభ్యులు అయితేనేమి—ప్రభుత్వ ఉద్యోగుల యందు సానుభూతి లేక, వారి కష్టసుఖాలు అర్థం చేసుకోలేని స్థితిలో

ఉన్నారని మాట్లాడటం మంచిది కాదని అభిప్రాయం ఉన్నది. సంజీవరెడ్డి గారి ప్రభుత్వం ఉన్నప్పుడు బ్రహ్మాండమైన దుమారం లేచింది - ఆంధ్ర దేశంలో N.G.O. strike వల్ల. తరువాత బ్రహ్మానందరెడ్డిగారు ఫైనాన్సు మినిస్టరుగా ఉన్నప్పుడు వారి అధ్యక్ష తన Pay Committee వేశారు. అందులో సుందరయ్యగారు వారంతా ఉన్నారు. ఆ కమిటీ రిపోర్టులో అప్పుడు కొన్ని పద్ధతులు అవలంబించారు. కాని ఆనాడు N.G.O. ల ప్రతిపక్షాల విమర్శ ఏమంటే — ఏ రిటైర్డు జడ్జినో హైకోర్టు జడ్జినో వేసి Pay Commissionను appoint చేస్తే సక్రమమైన పద్ధతిలో cost of living, దేశకాలపరిస్థితులు, అన్నీ నిష్పక్షపాతంగా ఆలోచించ డానికి అవకాశం కలుగుతుందిగాని ఫైనాన్సు మినిస్టరుతో చెప్తే మంచిపద్ధతికాదని — ప్రతిపక్షాలన్నీ మూకుమ్మడిగా చెప్పారు - తదుపరి బ్రహ్మానందరెడ్డిగారు చీఫ్ మినిస్టరు అయిన తరువాత — కాలమాన పరిస్థితులు మారుతున్నాయని, ధరలు పెరుగుతున్నాయని N.G.Os. Salaries పెంచాలనే ఉద్దేశంతో యీ Pay Commission వేయడం జరిగింది. మెంబర్సు కోరిన విధంగా ఒక రిటైర్డు జడ్జిని వేయడం దేశ ఆర్థిక పరిస్థితులను ఆధారం చేసుకొని సక్రమమైన పద్ధతిలో రిపోర్టు తయారు చేయమని ప్రభుత్వం డైరెక్షన్ యివ్వడం, దానిమీద రిపోర్టు తయారు చేయడం జరిగింది. ఇంకొక విషయం ఉన్నది — ఆంధ్ర దేశంలో యీనాడు 3 కోట్ల 50 లక్షల ప్రజానీకం ఉన్నది. 20 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా నిత్య జీవితావసర వస్తువులు అందరికీ లభ్యమయ్యే ఆర్థికస్తోమత యింకా పెరగలేదు. ఈనాడు ఆంధ్ర దేశంలో employees అనుకునేవారు రెండు మూడు లక్షలు ఉన్నారు; salaries increase చేయవద్దని కాదు. ఆంధ్ర దేశంలో ఉన్న 350 లక్షల ప్రజానీకంలో ఈ రెండు మూడు లక్షల మంది అదృష్టవంతులని మనవిచేస్తున్నాను - నేను మనవి చేసేది — comparative గా life ఆలోచించండి. పేద కార్మికుడు ఏ విధంగా జీవితం గడుపుతున్నాడు? పేద రైతు ఏ విధంగా జీవితం గడుపుతున్నాడు? బిక్షగాడు ఏ విధంగా జీవితం గడుపుతున్నాడు? అన్నం లేక, ఉండటానికి వసతి లేక ఉన్న లక్షలాది ప్రజానీకం ఆంధ్ర దేశంలో ఉన్నది. మనం తెల్ల బట్టలు కట్టుకొని కార్లలో, రైళ్ళలో తిరుగుతుతూంటే, అటువంటి వారికి ఏ వసతీ లేనప్పుడు వారి మనస్సంక్షోభం ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. ప్రతి వ్యక్తి కూడ — యీ employees — చదువుకున్నవారు, సంస్కారవంతులు, ప్రజాస్వామ్యంలో విశ్వాసం కలిగి దేశంలో జాతీయ భావాలను బోధించవలసిన వారు కూడ చేరి right గురించి మాట్లాడుతారే గాని, duties గురించి మాట్లాడేవారు లేరని మనవిచేస్తున్నాను. ఈనాడు చూస్తున్నాము — N.G.Os అవస్థ కాదనడంలేదు. కుటుంబంతో ఉన్న వారికి రూ. 300 లు కావలసి వస్తున్నది. Cost of living పెరిగింది - కాదనడంలేదు. రూపాయి చింతపండు నాలుగు రూపాయలు అమ్ముతోంది; చక్కెర రూపాయి అమ్మేది నాలుగు రూపాయలు అమ్ముతోంది; కాదనడంలేదు. దానికి తోడు మనం ఒకటి realise చేయాలి. The so-called English educated society or super class people in the society have got somehow adopted to luxuries. I am not criticising them. But it has become a necessity and the cost of living index has increased to such an extent that the N.G.Os are not in a position to cope with the new hard necessities.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, చిన్న ఉద్యోగస్థునికి ఉన్న luxuries ఏమిటో చెప్పమనండి.

Sri G. Venkata Reddy :—I am coming to the point. Whether people may like it or not, I want to express my opinion. చదువుకొన్న వారిని గురించి చెబుతున్నాను. 10 సంవత్సరాల క్రితం ఏ విధమైన జీవితం గడిపేవారు యీనాడు ఏ విధమైన జీవితం గడుపుతున్నారు-ఆనాడు తినే ఆహారం, ఆ వస్తువులు ఎటువంటివి ? ఈనాడు ఎటువంటివి ? ఆనాడు కట్టుకున్న బట్ట నెంబరు ఎంత ? ఈనాడు కట్టుకునే బట్ట నెంబరు ఎంత ? ఆనాటి పరిస్థితులు, యీనాటి పరిస్థితులు ఆలోచిస్తే వ్యత్యాసం తెలుస్తుంది. ఆనాడు 10 బట్టలుంటే యీనాడు 15 బట్టలు కావాలని, 15 బట్టలుంటే 20 బట్టలు కావాలని అంటున్నారు.

Mr. Chairman :—Does he want to say that they are luxurious.

శ్రీ జి. వెంకటరెడ్డి :—Necessitives ఎక్కువైనవి.

For all these, automatically we cannot cope witn. We want to have terylene pants. How much will it cost? Nearly Rs. 70 to 80. N.G.Os cannot bear, with their salaries of Rs. 150 or so. I am not criticising people, who are wearing teylenes. Circumstances in the country and society are like that. But the Government alone is not responsible for that. The social conditions are responsible to some extent for meeting the demands which we require. Every one is involved in this. 35 కోట్ల బడ్జెటుతో 56 లో start అయినది యీనాడు 180 ; 200 కోట్లు వస్తోంది. 50 ; 60 వచ్చేవానికి 140 వస్తోంది. పెంచుతూనే ఉన్నారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే—the trade union tendency has developed in these N.G.O's associations. సమ్మెలు చేస్తాము, నాలుగు నెలలకొక సమ్మె చేయడం, సంవత్సరం అయిన తరువాత సమ్మె, రెండు సంవత్సరాలయిన తరువాత సమ్మె—నేను మనవిచేసేది—there must be a true settlement between the Government and the employees. The N.G.Os should not ask for enhancement for some time so that we can proceed with the developmental activities. ఎప్పుడు strike చేస్తారో మనకు అర్థం కాదు. We are in a very bad state of affairs.—

శ్రీ పి. సుబ్బయ్య :—ధరలు 1962 లో ఉండినట్లు చేయండి, చాలు.

Sri G. Venkata Reddy :—These are the states of affairs. In 1951, example కు చెబుతున్నాను—I was then a very young boy. అప్పుడు 6 గిద్దలు 8 గిద్దలు అమ్మినారు. But there is no difference. The salaries of the employees from 1951 to 1961, there is lot of increase-2' times. Rationing time లో మద్రాసులో ఉండగా కాంగ్రెసు ప్రభుత్వం పడిపోవడానికి కారణం—రేషనింగ్ సరిగా అమలుజరిపి బియ్యం సప్లయి చేయలేక కాంగ్రెసు వారు ఓడిపోయారు. మనం comparative గా చూడాలి. Social conditions ఎట్లా ఉన్నవో చూడాలి. వచ్చిన జీతాలు చాలకుండ పోతున్నవి. Social conditions' environmental conditions, civilised society ఏ విధంగా develop అవు

తోంది ? But the State is not in a position to meet all the demands they require. That is my fundamental point.
లెజిస్లేటర్స్ ఉన్నారు, మంత్రులు ఉన్నారు; ఆర్డర్స్ పాస్‌చేస్తారు. Regarding the salaries, there must be a truce agreement between the Government and the employees. They are the real people who administrate. అందువల్ల మేము యీ 5 సం.లు, 10 సం.లు అడగకుండా ఉంటాము; మాకు యీ జీతాలు ఇవ్వండి- అని అడగండి. ప్రభుత్వంతో నెగోషియేషన్ జరపవచ్చును. అది బాగాఉంటుంది. ప్రస్తుత పరిస్థితులలో యీ పే కమిటీ రిపోర్టుయొక్క వ్యవహారం ఎలాఉన్నదంటే—Unless it is executed, carried out and implemented there is no Government. We have to feed you, definitely. But you must also realise the responsibility of the Government. That is the point. In the present circumstances there is no enhancement so far as N.G.Os are concerned. I expected more for Class IV employees, Typists, and Stenographers but for Gazetted officers. I am not for Gazetted Officers. ఇప్పుడు వీళ్ళవరకైనా- కొంతవరకు పెంచిఉంటే బాగుండేదేమో. ఈ పే కమిటీ రిపోర్టులో on the verge of retirement ఉన్నవారికి 650 ని 750; 700 ను 800 లు చేయటం జరిగింది. అంతేతప్ప. మామూలుగా వెంటనే బెనిఫిట్ లేదనేది నిర్వివాదాంశము. ఇది అందరు చెబుతున్నారు. It can be scrapped no doubt, but the same story should not be repeated. people? పబ్లిక్ పీపుల్ అయినపుడు రిటైర్డ్ జడ్జి కావాలి అన్నారు. రిటైర్డ్ జడ్జి ఉన్నప్పుడు పబ్లిక్ పీపుల్ కావాలి అన్నారు. That is the possition. Let us understand. The N.G.Os also have to take the heavy responsibility of understanding. We have no funds to give salaries to-morrow. You are not realising the situation and the employees are not realising. గవర్నమెంటుకు డబ్బులేదనేది అందరం ఒప్పుకొంటున్నాము ఈనాడు ఆంధ్రదేశంలో ఎంప్లాయీస్‌లో, ప్రజలలో చైతన్యం ఉండటం సంతోషించతగ్గ విషయము. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు:—అధ్యక్షా, ఈనాడు మనం జీతాలమీద ఆధారపడే 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగస్థులకు సంబంధించిన పేకమిటీ రిపోర్టు చర్చిస్తున్నాము. ఐదులక్షలమంది కుటుంబాలకు సంబంధించిన సమస్య- అంటే మన రాష్ట్రంయొక్క ఎక్కువభాగానికి సంబంధించినవారి జీతాలకు సంబంధించిన పేకమిటీ రిపోర్టు గురించి చర్చిస్తున్నాము. ఈ పే కమిటీ రిపోర్టు- భారతంకన్నా చాలా పెద్ద వాల్యూమ్ మనముందు పెట్టబడింది. ఒక మంచిపని చెప్పటానికి ఎక్కువమాటలు అవసరంలేదు. మంచి చేసేవాడికి మాటలు అవసరంలేదు. మంచి చేయనివాడే ఎక్కువ మాటలు చెబుతాడు అని మనపెద్దలు చెబుతారు, అట్లాగే యీ కమీషన్ మొదటనే ఉద్యోగులకు ఏమీ ఉపకారం చేయకూడదనే ఉద్దేశ్యంతోనే స్టార్టుఅయి, అందుకు ఆర్గ్యుమెంట్‌కోసం అంత వాల్యూమ్ వ్రాశారని అనుకోవాలి. వారు ఒక మంచిపని చేయటానికి ఇంత వాల్యూమ్ అవసరం లేదని నా ఉద్దేశ్యం. ఈ రిపోర్టులో ఏ ఒక పేజీలో కూడ ఉద్యోగస్థులకు ఉపయోగపడే సలహా ఆయన ఏమీచేయలేదని నేను మనవిచేస్తున్నాను. టీచర్స్‌కు ఇపుడు స్కేల్స్ పెంచే అవసరంలేదని ఇందులో ఒక మాట వ్రాశారు. ఆ ఒక్కమాట బట్టియే, యీ పే కమిటీయొక్క అభిప్రాయమంతా

ఎట్లాఉన్నదో చెప్పవచ్చును. టీచర్స్ పరిస్థితి అందరికి తెలుసు. మనరాష్ట్రంలో వారు ఏవిధంగా బ్రతుకుతున్నారో, వారు జీతాలు చాలక ఏవిధంగా కష్టపడుతున్నారో మనకు తెలుసు. కానీ, యీ పే కమీషన్ టీచర్స్‌కు ఒక అణా కూడ పెంచనక్కర లేదని చెప్పారంటే ఆయన ఉద్యోగస్థులకు ఏవిధంగాకూడ ఉపకారం చేయకూడదు అనే దృఢనిశ్చయంతో యీ రిపోర్టు వ్రాశారేతప్ప, ఉద్యోగులకు ఉపకారం చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన యీ రిపోర్టు ఇచ్చినట్లు లేదని మనవిచేస్తున్నాను. ఉద్యోగస్థుల యొక్క జీతాలు, వారియొక్క కష్టాలు తెలిసిన వ్యక్తిని ఆ కమిటీలో ప్రభుత్వంవేస్తే మంచి రిపోర్టు వచ్చిఉండేది. ఉద్యోగస్థుల కష్టాలు తెలియనివ్యక్తిని, వర్కింగ్ క్లాస్ యొక్క పరిస్థితి తెలియని వ్యక్తిని వారిజీతాలయొక్క పరిస్థితిగురించి వ్రాయమంటే ఇట్లాంటి సలహాలే వస్తాయిగాని, మంచిసలహాలు రావు. ఈనాడు రాష్ట్రంలో రోజురోజుకు నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెరుగుతున్న ధరలకు తగినట్లుగా వారికి జీతాలు ఇవ్వాల్సివున్నది. అసలే ఇది సింగిల్‌మేన్ కమీషన్. అందులో రెండవమనిషి లేడు. మీరు వ్రాసింది తప్పు, మీరు ఇట్లా వ్రాయకూడదు; ఇట్లాచేస్తే బాగుంటుంది; అని చెప్పటానికికూడ రెండవ వ్యక్తి లేకుండా- ఇది సింగిల్‌మేన్ పే కమీషన్ రిపోర్టు. ఆ ఒకరూ ఆయనకు తోచినవిధంగా వ్రాసినట్లుగా ఉంది. దేశపరిస్థితులుచూసి, వర్కింగ్‌క్లాస్ పరిస్థితులు చూసి ఆయన వ్రాసినట్లులేదు. ఈనాడు మనదేశంలో రాజకీయవాతావరణం చాలా చెడుగా ఉన్నదని మనకుతెలుసు. మనదేశంలో ప్రతివాడికి, యీదేశం నాది, యీ రాష్ట్రంనాది అనేతత్వం రావాలంటే- తనకు న్యాయం జరుగుతున్నదని, తనకు ఇవ్వవలసిన సౌకర్యాలు సక్రమంగా ప్రభుత్వం ఇస్తున్నదనే భావం కలిగినపుడే యీ దేశంయొక్క ఐక్యత జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈనాడు వర్కింగ్‌క్లాసలో, ఉద్యోగస్థులలో, రైతులలో తమకు న్యాయం జరగటంలేదనే భావం ఉండటమే, ఈనాడు మనదేశంలోని అనిశ్చితకు కారణమని మనవిచేస్తున్నాను. ఈ వర్కింగ్ క్లాస్‌కు సరైన ఆధారం, సరైన ప్రొటెక్షన్ ఇచ్చినపుడే వారంతా దేశాభివృద్ధికి పాటుపడే అవకాశం ఉంటుంది. ఈనాడు ఉద్యోగస్థుల, టీచర్స్‌యొక్క టైమ్ అంతా మాకు జీతాలు పెంచండి, రోజురోజుకు ధరలు పెరిగిపోతున్నాయి అని ఆందోళన చేయటంతో సరిపోతోంది. వారు ఆఫీసుపని దేశ అభివృద్ధి కార్యక్రమా లలో కృషిచేసే పరిస్థితి లేకుండాపోయి, రోజూ నిత్యఅవసరాలకోసం పోరాడటానికే వారి టైమ్ అంతా సరిపోతోంది. ఈనాడు ఉద్యోగస్థులలో లంచగొండితనం పెరుగుతున్నది అంటున్నాము. దానికి కారణం ఎవరు? ఏ వ్యక్తి సరదాకోసం లంచం తీసుకోటానికి సిద్ధపడడు. తనకు వచ్చే జీతంతో తన భార్యాబిడ్డలను పోషించుకోటానికి వీల్లేని పరిస్థితులలో తప్పనిసరై, జీవితం గడపక లంచం తీసుకొంటున్నాడేగాని సరదాకోసం లంచం తీసుకొంటున్నాడని నేను అనుకోను. ప్రభుత్వమే వారు లంచగొండులు, కరప్టెడ్ అయ్యేటట్లుగా చేస్తున్నది. వారు గౌరవంగా, హాయిగా, ఏ కళంకంలేకుండా బ్రతకాలంటే మన ప్రభుత్వం వారియొక్క పరిస్థితి అవగాహన చేసుకొని వారికి ఎంత జీతం ఇస్తే వారి జీవితం సక్రమంగా వెడుతుందో ఆలోచనచేసి, సరైన జీతాలు ఇవాలి. కమీషన్ రిపోర్టు ఇచ్చింది, దాని ప్రకారం చేస్తాము అన్నట్లుగా కాకుండా, ప్రభుత్వం

ఉద్యోగుల నిత్యావసరాలు గుర్తించి పెరిగే ధరలను దృష్టిలో పెట్టుకొని వారి అవసరాలు తీర్చటానికి, వారి జీతాల స్కేళ్లు నిర్ణయిస్తారని ఆశిస్తూ యీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ టి. వి ఎస్. చలపతిరావు:—అధ్యక్షా, పే కమీషన్ రిపోర్టు చాలా వివాదానికి గురి అవటం దురదృష్టము. ఇపుడు ఉన్న సమస్యలను పరిష్కరించటానికి అది దోహదం అవుతుందని అందరు ఆశిస్తే, దానికి విరుద్ధంగా కొంత ఆశాభంగం కలిగించటం ఇంకా విచారకంగా ఉంది. ఈ పే కమీషన్ అన్నది— యీ ఉద్యోగస్థులు, యీ జీతాలు అన్న సమస్య యీ నాడు ఉదయించింది కాదు. ప్రభుత్వాలు ఎపుడైతే అమలులోకి వచ్చినవో, అప్పటినుండి, ఉద్యోగస్థులు, ఉద్యోగస్థుల జీతాలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నవి. ఎప్పటికప్పుడు వాటి పరిష్కార మార్గానికి అనేక కమిటీలు — సింగిల్ మేన్ కమీషన్‌లుగాని, డబుల్ మేన్ కమీషన్‌లు గాని వేయటం, విచారణ జరపటం, రిపోర్టులు రావటం జరుగుతున్నది. అయితే అవి ఏవైనా సంతృప్తి కలిగిస్తున్నవా అన్నది విచారిస్తే—ఆ సంతృప్తి తాత్కాలికంగా వీరు విచారించటానికి ఎంత కాలం పడుతుందో అంత కాలంలో సగమైనా—వారికి సంతృప్తి కలిగేటట్లుగా యీ నిర్ణయాలు ఉండకపోవటం మరీ విచారంగా ఉంది. అసలు యీ సమస్యా పరిష్కార మార్గం ఏమైనా ఉన్నదా అన్నది ఆలోచిస్తే-దానికి విట్లీ కమీషన్ బేసిస్‌మీద ఉద్యోగస్థులు, పరిపాలకులు యీ జాయింట్ కమిటీలలో ఉండి వారివారి యొక్క సాధకబాధకాలు గురించి పునర్విచారణ, పరిశీలన చేసుకొంటూ ఒక ఆమోదకరమైన నిర్ణయానికి రావటం మంచిదనే అభిప్రాయం కలిగి, అవి వారి సర్వీసు కండిషన్స్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటానికి ఉపయోగపడుతున్న సందర్భంలో యీ జీతాల విషయంలోకూడ సంప్రతించుకొంటే యీ సింగిల్ మేన్ కమీషన్‌లు, డబుల్ మేన్ కమీషన్‌లు లేకుండా పోతాయని నా అభిప్రాయం. జ్యుడిషియల్‌గా మనది ప్రజాస్వామ్యం కనుక, ఆదర్శ ప్రజాస్వామ్యంగా నడపాలనే తాపత్రయంతో మన నాయకులు పట్టుదలగా ఉన్నారు కనుక, జ్యుడిషియల్ మేనర్‌లో అక్కడ సుప్రీమ్‌కోర్టు జడ్జిని, ఇక్కడ హైకోర్టు జడ్జిని వేస్తున్నారు. అందులోనే ఇమిడి ఉన్నది ఎక్కువ కాలం తీసుకోవటం అన్నది. 65 లో యీ పే కమిటీలో వారిని నియమించారు. ఇప్పటికి రెండు ఏండ్లు పట్టింది. రెండు ఏండ్లు పట్టిన తర్వాత, ఎవరికోసమైతే ఇది ఉద్దేశించబడిందో—వారి తీర్మానాలు, వారియొక్క స్టేట్‌మెంట్స్, వారియొక్క కామెంట్స్ చూస్తే—ఇది కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు అయినది. రెండు సంవత్సరాలు తీసుకొని.. వారు నూటికి నూరుపాళ్లు ఆదర్శవంతంగా నిర్ణయాలు చేయలేకపోయినప్పటికీ—కొంచెం దానికి దగ్గరలో ఉన్నట్లుగా చేసినా చాలా సంతృప్తికరంగా ఉండేదేమో, నేను గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో చెప్పాను. ప్రతి ప్లాను పీరియడ్‌కు ఒక టాక్సేషన్ పాలసీ, ఒక వేజ్ పాలసీ—నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఇంత, ఎగ్రికల్చర్‌కు ఇంత, ఇండస్ట్రీస్‌కు ఇంత, లేబర్‌కు ఇంత, అని మనం ఎట్లాగైతే కేటాయించి బ్లాక్ ఎలాట్‌మెంట్స్ చేసుకొంటున్నామో, అట్లాగే సర్వీసెస్‌ను మనం దృష్టిలో పెట్టుకొని వారికి కూడ వేజ్‌ఫ్రీజ్ యీ ఫోర్త్ ప్లాన్ పీరియడ్ వరకు — మార్కెట్ పొజిషన్ ఎట్లా ఉన్నప్పటికీ—ఇదిగో మీకు ఇది ఇస్తున్నాము; మళ్లీ మీరు ఆందోళన చేయకుండా

ఉండాలి — అని నిర్ణయం చేసుకొన్నట్లయితే యీ పదేపదే ఇలా చేసుకోవలసిన అవసరం లేకుండా పోయేదని అభిప్రాయపడి నేను ప్రభుత్వానికి సూచన చేశాను. అయితే అప్పట్లో ఈనాడు విడుదలైన Pay Commission Report మీద పెద్ద ఆశలు పెట్టుకొని అది జరిగి ఉండకపోవచ్చును. ఇప్పటికైనా సరే, ఈ Pay Commission సిఫార్సులు అలా ఉన్నప్పటికీ N.G.Os association ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు ఒక సమావేశం జరుపుకొని ఉన్న విషయాలన్నీ కూలంకషంగా పరిశీలించి ఒక ఆమోదకరమైన నిర్ణయానికి వచ్చినట్లయితే చాల బాగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. వారు వైట్ కాలర్ అని ఒక జర్నల్ issue చేస్తున్నారు. ఆ జర్నల్‌లో చూస్తే మన basis of budget నే వారు శంకిస్తున్నట్లు కనబడుతున్నది. అసలు N.G.O. లే యిదంతా చేస్తున్నది. పరిపాలన నడుపుతున్నదంతా వారే. Services are the back bone of the country అని అందుకు ఒప్పుకుంటున్నారు. వారి చేతులలో నుంచే files అన్నీ move అవుతున్నాయి. వారు నడిపే journal లో సంపాదకీయం చదివితే నాకు కనబడింది ఏమిటంటే ఉదాహరణ_Budget లో land revenue ఉన్నది. దీని క్రింద సూచించే దాని కన్న ఎక్కువ వస్తున్నది. కాని తక్కువ సూచిస్తున్నారు కావాలని. దానికి రుజువు ఎలా అంటే audit report చూడండి, factuals చూడండి. 13 కోట్లు land revenue చూపిస్తే 16 కోట్లు actual గా arrears కాకుండా వస్తున్నది. Audit report confirms this. వారు చెపుతున్నారు. ఇది యదార్థమైనది. ఇప్పుడు Pay Commission వ్రాసిన 4 వాల్యూములు చూడడానికి నాలుగు నెలలు అయినా నాబోటి సామాన్యుడికి పడుతుంది. వెనక చెప్పుకొనేవారు మహాభారతం అని దానికి ఎందుకు పేరు వచ్చినది అంటే చాల భారమైన గ్రంధం కనుక దానికి మహాభారతం అని పేరు వచ్చినది అన్నారు. ఇప్పుడు తయారయ్యే మహాభారతాలు యిది వరకు భారతం కన్న చాలా భారంగా కనబడుతున్నాయి. అలాంటప్పుడు ఈ మహాభారం అయిన గ్రంధం చదవడానికి నాబోటి సామాన్య శాసన సభ్యుడిగా ఉండే వాడికి ఎన్నో మాసములు సంవత్సరాలు పడుతుంది. దానిలో ఉన్న విషయాలు అర్థం చేసుకోడానికి ఎన్నాళ్ళో పడుతుంది. నాకు ఒక్కటే న్యాయమైన పరిష్కార మార్గం కనబడుతున్నది. మన ప్రభుత్వమునకు services ను, వారికి ఉన్న చిక్కులను గుర్తించకుండా చేయాలనే ఉద్దేశ్యము లేదు. Terms of references లోనే జడ్జిగారు వ్రాసిన దానిలో ఉన్నది. "Going to the representations made by the diversc persons and organisntions, the Government felt a doubt as to whether the existing scales of pay and allowances and the conditions of the service of its employees are equal to the situation that has developed" అని వారికే సందేహం ఉన్నప్పుడు ఈ సమస్య పరిష్కారం చాల తేలిక. వెనుక మన ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన economy committee అని administration లో వేశారు.

అప్పుడు దాదాపు 14లక్షల రూపాయల మేరకు services extra గా ఉన్నారు అని డిపార్టుమెంటు వారీగా comb చేసి సుబ్రహ్మణ్యంగారు సెక్రటరీగా ఉన్నప్పుడు ఆ కమిటిలో వారు సిఫార్సు చేయడం జరిగింది. అది ఎంతవరకు అమలు జరిగిందో నాకు తెలియదు. మళ్ళీ మనకు ఆర్థిక చిక్కులు లేనప్పుడు ప్రతి services లో

కావలసిన staff ను recruit చేస్తున్నారు. మళ్ళీ ఏదో ఆర్థిక చిక్కు కారణం చేత, drought వల్లనో, యుద్ధం వల్లనో, యింకా ఊహకు అతీతమైన కారణాలవల్ల అతీతమైన చిక్కులు వచ్చినప్పుడు గభాలున retrenchment చేస్తున్నారు. ఇది ఒక routine అయిపోయింది. Services కు మనకు cordial relationship ఉండాలని మన ప్రభుత్వ నాయకులు, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి యొక్క ఆశయం అనేది వారి 11 ఏండ్ల మంత్రి పదవి చరిత్రలోనే సూచిస్తున్నది. N. G. O's annual conference కు ముఖ్యమంత్రిగారిని వారు ఆహ్వానించినప్పుడు వీరిని వారు కొనియాడారు. వీరు సమస్యలను చక్కగా అర్థం చేసుకుటున్నారని, వాటి పరిష్కారానికి చాల న్యాయమైన మార్గాలను అవలంబిస్తున్నారని వారి నాయకత్వం మీద సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు. కొలది మాసాలలోనే దానికి తల క్రిందులుగా వచ్చింది. ఎందువల్లనంటే అనుకొన్న నిర్ణయాలు మాకు అనుకూలంగా రాలేదు అని. దీని గురించి పెద చర్చ చేస్తే ప్రతి పక్షం వారు ఏమి చెపుతారు? తప్పకుండా ప్రభుత్వం ఉద్యోగులకు యిప్పుడు అడిగిన దానికంటె ఎక్కువ యివ్వాలని చెపుతారు. పన్నుల దగరకు వచ్చేటప్పటికి మొత్తం పన్నులే రద్దు చేయమంటారు. మరి యివి ఎట్లా చేస్తారో నాకు తెలియలేదు. కమ్యూనిస్టు పార్టీ గవర్నమెంటు వచ్చిన చోట నంబూద్రిపాద్ చాల ఆదర్శంగా నడుపుతున్నారు. ఆయన leftist కాదు, rightist కాదు. Centralist. Balance పట్టుకొస్తున్నారు అక్కడ N. G. O's కు చక్కని పరిష్కార మార్గం దొరికితే యిక్కడ మనం కూడ దానిని అవలంబించడానికి ప్రయత్నం చేద్దాము అని నేను అనుకొన్నాను. అక్కడా N. G. O's strike మొదలు పెట్టారు. అక్కడ జరగవలసిన agitations అన్నీ జరుగుతూనే ఉన్నాయి U. P. తీసుకోండి, బీహార్ తీసుకోండి. ఎక్కడైనా యిదే ఉన్నది కమ్యూనిస్టు ప్రభుత్వమా, కాంగ్రెసు ప్రభుత్వమా, లేక యిప్పుడు mixed ప్రభుత్వాలా అని కాదు. Mixed ప్రభుత్వాల యొక్క పరిపాలన కూడ మనం చూశాము. వారు కూడ employees కు సంతృప్తికరంగా పరిష్కారం చేయలేక పోతున్నారు. కేంద్రంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం Supreme Cout Judge ని వేయడం, వారు యిచ్చిన దానిని ఆలోచించడం, మొదట వారు కూడ హడావిడి చేయడం, అమోదకరంగా లేదు. మేము అంతా September 11 న సమ్మె తీసుకు వస్తాము అని చెప్పడం తరువాత యదార్థ విషయాలన్నీ తెలుసుకొని, వారు కూడ బాధ్యతగల పౌరులే, వారు కూడ దేశభక్తులే అందువల్ల వారు విరమించు కొన్నందుకు చాల సంతోషంగా ఉన్నది. కాని యిక్కడ మన State లో చూసినట్లయితే కేవలం ప్రతి పక్షం వారి ధోరణిలో పోతే అసంభవం. ఏమి జరగదు. పన్నులు రద్దు చేయడం జీతాలు ఎక్కువ చేయడం అప్పుడు ఏమీ చేయలి? నాసిక్ ఫాక్టరి బాగా పని చేయాలి. నాసిక్ ఫాక్టరి పని చేస్తే inflationary pressure. మళ్ళీ ధరలు ఎక్కువ ధరలు ఎక్కువైతే wages పెంచాలి. అందువల్ల అట్లా కాకుండా పరిపాలకులు, ఉద్యోగస్థులు ఉభయులు ఒక రథానికి రెండు చక్రాల మాదిరిగా కలిసి సామరస్య మార్గాన్ని అన్వేషించాలి. అతి అట్టడుగునపడి, ఈ రోజున గంజి త్రాగడానికి కూడ యోగ్యత లేనటువంటి కడుబీద వారినందరిని ఉన్నత స్థాయికి కాకపోయినా గంజి దొరికే స్థితికైనా తీసుకు వెళ్ళడానికే మన ప్రణాళికలు ఉద్దేశింప

బడ్డాయి. అలాంటి ప్రణాళికలు జయప్రదంగా అమలు జరపాలంటే services యొక్క హృదయ పూర్వకమైన సహకారం అవసరం. ఈ Pay Commission ను dismiss చేయమని చెప్పను. నేను దానినంతా చదవలేదని మొదటే మనవిచేశాను. చదవడానికి అవకాశం లేదు. Paper లో పడ్డది. వైట్ కాలర్ report ను బట్టి చూస్తే ఏ ఉద్యోగస్థుల యొక్క సమస్య పరిష్కారం కోసం ఉద్దేశింపబడ్డదో వారికి సంతృప్తి కలిగించినట్లు లేదు. ప్రజల డబ్బు waste చేయకుండా ఉండడానికి commission ను రద్దు చేయమని వారు తీర్మానం చేసినట్లుగా పత్రికల ద్వారా మనం చూస్తున్నాము ఇందాక నేను మనవి చేసినట్లుగా సామరస్యంగా పరిష్కారం చేయడానికి అందె వేసిన చేయిగా అందరి చేత గుర్తింపబడి గౌరవింపబడిన బ్రహ్మానందరెడ్డి గారు ఈ సమస్యను కూడ services వారందరితో, అవసరం అయితే Round Table conference ఏర్పాటు చేసి లేక annual conference అంటున్నారు, అందులో సంప్రదించి పరిష్కారం చేయాలి. ఈ budget figures ఎట్లా తప్పో వారినే చెప్పమనండి. Budget లో print అయినప్పుడు రు. 13 కోట్లు కాదు రు. 12 కోట్లు అని యిచ్చేది వారే. వైట్ కాలర్ దగ్గరకు వచ్చేటప్పటికి కాదండి యివన్నీ under figures అవుతున్నాయి, ఇవన్నీ సరైన ఆదాయం చూపిస్తే ఉద్యోగస్థులకు జీతాలు ఎక్కువ యివ్వాల్సి వస్తుందని విమర్శిస్తున్నవారు వారే. ఒక పాత్ర నిర్వహిస్తున్నప్పుడు తప్పుడు అంకెలు అంటున్నారు. ఒక పాత్ర నిర్వహిస్తున్నప్పుడు యివన్నీ సరైన అంకెలు అని మనలనందరిని నమ్మమని యిక్కడ అసెంబ్లీలో చెప్తున్నారు. ఈ వివాదం avoidable controversy. అలాంటి దానిని పరిష్కారం చేయడానికి నాకు తోచిన ఆలోచన, రాజబాట ఒక్కటే కనబడుతున్నది. Contented Services అభ్యుదయ ప్రభుత్వాలకు చాల అవసరం. ఉన్నటువంటి యధార్థ పరిస్థితులు తెలిసి వారు వీరు కలిసి ఒక ఆమోద యోగ్యమైన నిర్ణయం చేసుకున్నట్లయితే ఈనాడు మనం, State ఎదుర్కొంటున్న కష్టాలలో నుంచి త్వరితగతిని బైట పడడానికి అవకాశం ఉంటుందని నేను అభిప్రాయపడుతూ ఈ సూచన చేశాను. దానిని తప్పకుండా ప్రభుత్వం మన్నించి గుర్తిస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, మనకు Pay Committee అనేది ఒక విషాద ఘట్టంగా తయారు అవుతున్నది. వెంకటరెడ్డిగారు చెప్పినట్లు non-official committee గా వేస్తే అది లాభంలేదు. Judiciary గా ఉంటే High Court Judge ని వేస్తే బాగా ఉంటుంది అన్నాము. ఇంగ్లీషువాళ్ళు ఉంటే బాగా లేదు స్వరాజ్యం రావాలని కోరాము. స్వరాజ్యం వచ్చిన తరువాత బాగా లేకపోతే ఏమిచేయాలి. వాళ్ళు దానిని తప్పుఅని చెప్పుకోడానికి తప్పుఅవుతుందా? Judiciary కావాలని కోరితే judicious గా arrange చేయడానికి బదులు judicial department మీద అతి అభిమానంతో వారికి కావలసినంత ఎక్కువగా యిచ్చుకొన్నారు. మనం ఏదైతే అభిమానం దురభిమానంగా ఉంటారు అనుకున్నామో, అది High Court జడ్జిగారికికూడి, retire అయిన తరువాత ఆ మనోభావం పోలేదు అనేది మొట్టమొదటగా దీనిలో ప్రతిఫలించింది. ఈ report చాల నిరుపయోగం అని చెపుతున్నాను. దీనిలో వారు దేనిమీద base అయినారు అనేది question.

"The most important thing that was borne in my mind is rationalisation of pay structure. So under the very difficult financial position of the Government, the scheme of rationalisation has had to be such that the immediate commitment to the Government was as small as possible." గవర్నమెంటుకు ఎంత తక్కువ ఖర్చు కావడానికి వీలయితే అంతగా తయారు చేయడానికి యీయన తయారైనాడు. అందుచేత మొత్తం తలక్రిందులు అయింది. రెండవది.—"The scale of pay in Andhra Pradesh if at all have to be fixed in relation to the other States in the Southern Zone in comparison with the pay fixed for similar posts in Andhra Pradesh Departments, the pay fixed for posts in those States is however higher even for most other administrative posts." దేశంలో వున్నటువంటి అన్ని అడ్మినిస్ట్రేటివ్ పోస్టులుగనుక తీసుకున్నట్లయితే సదరన్ స్టేట్సులోని హయ్యర్ పోస్టులకు జీతాలు ఎక్కువగా వున్నాయని చెప్పారు. తరువాత వీరు వారికి కావలసిన పద్ధతిలో, గవర్నమెంటుకు యిబ్బంది లేకుండా చేస్తామన్నారు. మూడవది చాలా ఫయిన్ థింకింగ్. It is normally obligatory and administratively expedient for the Government to see that their employees particularly in the lowest income bracket get atleast as fair treatment as compared in the private sector." వారితో సమానంగా అయినా యివ్వడం బాగుంటుంది అని ఫయిన్‌గా చెప్పారు. కాని, ఉద్యోగాలకు వచ్చేటప్పటికి తలక్రిందులు అయింది. అసలు యీ సందర్భంలో వారి చరిత్ర కొంత చెప్పాలి. ఈ కమిషన్‌ను నియమించే ముందు ఫోర్తు ఫైనాన్సు కమిషన్ వచ్చింది. అప్పుడు డి. ఎ. కు సంబంధించి ఎట్లాగైనాసరే కాంపెన్‌సేట్ చేసేందుకు వత్తిడి చేయాలని మనం అనుకున్నాం. అప్పుడు ప్రభుత్వం చాలా అశ్రద్ధవహించింది. ఆ విధంగా అశ్రద్ధవహించిన కారణంగా ఏమైనది? ఆ ఫైనాన్స్ కమిషన్‌వారేమన్నారు? 30 జూన్‌లోపలగనుక మీరు జి. ఓ. యిష్యూ చేసినట్లయితే డబ్బు యిచ్చే విషయం మేము కన్‌సిడర్ చేసేవారం, యిప్పుడు కన్సిడర్ చేయడానికి అవకాశం లేదన్నారు. అయితే మాతో బాటు వచ్చిన మా స్నేహితుడు మోహన్‌లాల్ గౌతమ్, యు. పి. నుంచి వచ్చాడు. యు. పి. గవర్నమెంటుకూడా యీ పొరబాటు చేసినట్లుగా వుంది, అందుచేత వారు పట్టుబట్టి మళ్ళీ కన్సిడర్ చేయమన్నారు. ఆయన డిసెంట్ నోట్ యిచ్చినతరువాత, అందులోని సభ్యులు, రాజమన్నార్, వారంతా యీ సమస్య వున్నది, ఆలోచిస్తే బాగుంటుంది అని మధ్యలోనే వదిలేశారు. మన ప్రభుత్వం ఆ తరువాత చెప్పినదానినేమీ కేంద్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ఒకవైపున మన ప్రభుత్వంవారు భారం ఎక్కువ అవుతున్నదని చెబుతారు; భారం ఎక్కువ అయినప్పుడు, పంచుకునే వారు వుండగా వారిదగ్గరకు వెళ్ళడానికిమాత్రం వెనక్కు జంకుతారు. వారిదగ్గరకు ఆ సమయంలో వెళ్ళివుంటే యీ పరిస్థితి మనకు యిప్పుడు వచ్చేది కాదు. మద్రాసువారు చాలా తెలివిగలవారు. వారు ముందు ఖర్చుచేసి, తరువాత థర్డు ఫైనాన్స్ కమిషన్ వద్దకు, తరువాత ఫోర్తు ఫైనాన్సు కమిషన్‌వద్దకు వెళ్ళారు. ఆ విధంగా తమకు కావలసిన మొత్తాన్ని వారు రాబట్టుకున్నారు. మనవారు మనకు రావలసినదానికికూడా సరియైన సమయంలో వెళ్ళకపోవడం వలన వచ్చేదికూడా రాబట్టుకోలేక పోయినారు. పైగా రాష్ట్ర ప్రభుత్వంపై భారం ఎక్కువగా వుందనిమాత్రం స్టేటుమెంట్సు యిస్తూ వుంటారు. ఈవిధంగా వుంది మన ప్రభుత్వం చేస్తున్న పని. ఒక జడ్జిగారిని

వేశారు. అంతకు ముందువున్న స్ట్రిక్చర్ అంతా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆ విధంగా యిదివరకు వున్నదికూడా వారికి లేకుండా చేయడానికి ప్రయత్నం చేశారు. కొత్తగా వచ్చేవారికి కాస్త మెరమెరగా కనబడినా, వెనక్కుచూస్తే ఎంత చిక్కుగా వుంటుందో తెలుస్తుంది. అదంతా ఒక పెద్ద ఓపన్. అందులో పడితే మళ్ళీ బయటకు రాలేము. అందుచేత యిప్పుడా వివరాలలోకి నేను వెళ్ళడం లేదు. మొన్న ఎలక్షన్సు సమయంలో ఎన్. జి. ఓస్ ఆందోళన చేశారు. అందరం ఎలక్షన్సులో వున్నాం కాబట్టి, అందరూ పొలిటికల్‌గానే ఆలోచించవలసి వచ్చింది. చివరకు పొలిటికల్ ఎగ్జూబరెన్స్‌వారు ఉపయోగించుకొనడంవలన ఆ రోజున వారు సక్సీడ్ అయినారు. కొంతవరకు వారి డి. ఎ. సాధించుకున్నారు. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం నియమించిన వన్‌మాన్ కమిటీ క్లియర్‌గా చెప్పింది. ఇందాక వెంకటరెడ్డిగారు అన్నారు — ప్రతి తడవా వీరు డి. ఎ. అడుగుతున్నారేమిటి? నేను ఒకటి చెబుతున్నాను. కరువు లేకుండా ప్రభుత్వం చేస్తే, ధరలు పెరిగే పరిస్థితి లేకపోతే వారు డి. ఎ. పెంచమని అడగడానికి వీల్లేదు. దానికి మేముకూడా వ్యతిరేకిస్తాము. ఒక ప్రక్కన కరువు క్రియేట్ చేస్తున్నాం, వారు కరువుభత్యం అడుగుతున్నారేమిటని అంటున్నాం. ఈ పరిస్థితిని బేసిస్‌గా పెట్టుకుని ఆలోచించమన్నారు. ఇందులో లాలూచీ కుస్తీ జరిగిందని నా నమ్మకం. ఇంటీరియమ్ రిపోర్టు యిచ్చేముందు సెక్రెటరీగారి ముందు కూర్చుని, వారు బెంగుళూరు వెళ్ళి, మళ్ళీ యిక్కడకు వచ్చి అదంతా వ్రాసి యిచ్చేంతవరకూ ఆయనకు బయటపడడానికి సాహసం లేకపోయింది. నేను ఒకటే ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను. హైకోర్టు జడ్జెస్‌ను వేయడానికి నేను వ్యతిరేకిని కాను. అయితే రిటైరైన హైకోర్టు జడ్జెస్‌ను వేస్తే వారికి వేరే రిహాబిలిటేషన్ దొరుకదు కాబట్టి ఏడెనిమిది వేలు యిందులో వస్తుంది కాబట్టి ఆ పనిని పూర్తి చేయకుండ ఎంతోకాలం నడిపించుకుంటూ పోతారు. పైగా అత్యంత సౌఖ్యవంతమైన జీవితాన్ని అనుభవించిన వున్నతాధికారిని వేస్తే వారిలో హ్యూమన్ ఎలిమెంట్ మిస్ అవుతుందని ఋజువు చేస్తుందీ రిపోర్టు. మనం తెలుగును అధికార భాష చేయవలయుననుకున్నాం. ఈ సమయంలో ట్రాన్స్‌లేటర్స్ అవసరం ఎంతయినా వున్నది. మన ప్రభుత్వంలో మూడుచోట్ల ట్రాన్స్‌లేటర్స్ వున్నారు. ట్రాన్స్‌లేషన్ డిపార్టుమెంటులో వున్నారు, లా డిపార్టుమెంటులో వున్నారు, అసెంబ్లీ డిపార్టుమెంట్‌లోవున్నారు. అసెంబ్లీ డిపార్టుమెంట్‌లో ట్రాన్స్‌లేటర్స్‌కు వారికి వున్నజీతం తగ్గించి ఆంధ్ర అభివృద్ధికి వ్యతిరేకమైన పని చేశారాయన.

స్టెనోగ్రాఫర్స్‌కంటె తక్కువచేశారు వాటన్నింటినీ సమగ్రంగా చర్చించే సమయం లేదు కాబట్టి నేను వివరాలలోనికి యిప్పుడు వెళ్ళలేకపోతున్నాను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు తీసివేశారు. జడ్జెస్‌కు ఎక్కువ యిచ్చారు; మున్సిఫ్స్‌కు ఎక్కువ యిచ్చారు. టీచర్సుకు జీతం ఎక్కువ ఇవ్వనక్కరలేదన్నారు. టీచర్స్ సంగతి ఆయనకేమి తెలుస్తుంది? కన్నతల్లికి తెలుస్తుంది బిడసుఖం. గొడ్రాలికేమితెలుస్తుంది? ఉన్నతస్థానంలో ఉన్నవారికి జీవితాన్ని సుఖంగా గడిపినవారికేమి తెలుస్తుంది? ఈ నడుమ మరికొన్ని కమిటీల రిపోర్ట్సు వచ్చాయి. ఇదివరకు వన్‌-ఇండిపెండెంట్-మాన్ కమిటీనొకదానిని సెంట్రల్ గవర్నమెంట్ వేసింది. వారు ఒక మాట క్లియర్‌గా చెప్పారు. "I consider that it would be unfair and unjust to

give Government employees adjustment of Dearness Allowance to compensate for all the fall in their real income" ఈ రియల్ ఇన్‌కం ఏదయితే పడిపోతున్నదో ఆ ఇన్‌కంను పరిరక్షించడం చాలా అవసరం దానికి సర్దుబాటు చేయడం చాలా అవసరం అని చెప్పారు. తరువాత, గజేంద్రగడ్కర్ కమిటీ రిపోర్టు వచ్చింది. వారు ఒక మాట చెప్పారు. "So far as the salaries or the subsistence allowances are concerned, the employees's capacity to pay is irrelevant." కృష్ణారావుగారు—మన గవర్నమెంటుయొక్క కెపాసిటీ ఎంతవుందో అంత... as far as possible to the commitment ...ఎక్కువ కమిట్‌మెంటు యివ్వను అంటున్నారు. హైకోర్టు జడ్జి ఇలా అంటే సుప్రీంకోర్టు జడ్జి ఏమన్నారు? "So far as the salaries or the subsistence allowances are concerned, the employees' capacity to pay is irrelevant." ఇందులో మూడు అంశాలున్నాయి. ఒకటి-సబ్సిస్టెన్స్ ఎలవెన్స్, రెండు ఫెయిర్‌వేజ్, మూడు-లివింగ్‌వేజ్. సబ్సిస్టెన్స్ ఎలవెన్స్ అంటే బ్రతకడానికి, ఫెయిర్‌వేజ్ అంటే పిల్లలకు చదువు చెప్పించుకోవడం, మూడు లివింగ్‌వేజ్ గూర్చి గజేంద్ర గడ్కర్‌గారు డెఫినిషన్ యివ్వకుండా వదలిపెట్టేశారు. కాన్‌స్టిట్యూషన్‌లోని ఆర్టికల్–43 లో క్లియర్‌గా వుంది. The State shall endeavour to secure, by suitable legislation or economic organisation or in any other way, to all workers, agricultural, industrial or otherwise, work, a living wage, conditions of workensuring a decent standard of life and full enjoyment of leisure and social and cultural opportunities ....."

గజేంద్రగడ్కర్‌గారు చెప్పింది ఏమంటే—లివింగ్ వేజెస్ సంగతి. ఈవేళ ఫెయిర్ వేజెస్ యివ్వాలని—యీవేళ మన ఫినాన్సెస్ ఇట్లా వున్నప్పుడు వెనుకనుంచీ పదికోట్ల రూపాయల అప్పు తెచ్చుకోగలుగుతున్నాము. పన్నులువేసి వసూలుచేసుకోగలుగుతున్నాము—యీ కుటుంబాలకు వేరే ఇన్‌కం లేదు, ఫిక్సెడ్ ఇన్‌కం గ్రూపు వారు ధరలు యిట్లా పెరుగుతూ వుంటే రోజురోజుకూ—యీ కుటుంబాలవారు ఇట్లా బ్రతుకుతారు? వారికి మనం సబ్సిస్టెన్స్ అలవెన్సు యిస్తున్నామా, లేకపోతే దోల్సు యిచ్చి కమిషను ఏజెంటుగా చేస్తున్నామా? ఈ రెండు పద్ధతులు ఆలోచించినప్పుడు ఆయన అసలు బేసిక్ ప్రిన్సిపుల్స్ మరిచిపోయాడు కనుక యీ రిపోర్టును రిజెక్టు చేయాలని చెబుతున్నాను. టీచర్స్‌నుంచి మహబూబునగర్, బూరుగంపాడు, ఖమ్మం, కోదాడ, గుంటూరు, మదనపల్లి, నిర్మల్, చిత్తూరు—ఇట్లా అనేక ప్రాంతాలనుంచి టెలిగ్రాములు వస్తున్నాయి. మాకు కొఠారి కమిషను చెప్పినవాంట్లో కొన్ని అమెండు మెంట్సు వున్నాయి. ఆ అమెండుమెంట్సుకూడ కలిపి, గజేంద్రగడ్కర్ కమిటీ రిపోర్టు, ఇది–యీ మూడింటినీ సమన్వయం చేసే పే కమిషను రిపోర్టుగా ఆలోచించి యివ్వవలసింది, యీ పే కమిషను రద్దుచేయవలసింది అని చెబుతున్నారు, ఇంకొకటి వుంది. ఇది నేను తమకు మనవిచేస్తున్నాను. జాయింట్ యాక్షను కమిటీ—ఇండస్ట్రియల్ యూనియన్స్ ఇన్‌గ వర్నమెంటు డిపార్టుమెంట్స్ అండ్ స్టేట్ అండర్ టేకింగ్స్—వారు తమకు అందించమని నాకు పంపించారు. వీరు గవర్నమెంటు అండర్‌టేకింగ్సు సంగతి మరచిపోతున్నారు. స్టేటు వ్యవహారంమాత్రమే ఆలోచిస్తున్నారు. ఇక్కడ రెండు సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు వాల్యుమనస్ రిపోర్టు

వచ్చింది. చూస్తున్నాము. ఇదివరకు వున్నవారికి యిక్కడ లేదు. మొత్తం 28 కేటగిరీస్ – స్పెషలు గ్రేడ్స్ అవన్నీ కలిపి చేశారు. ఉన్నతాధికారులకు ఎక్కువ జీతాలివ్వడములో ఏమీ మొహమాటపడలేదు. వారికి ఇప్పుడున్నదానికంటె ఎక్కువ యివ్వడానికి ప్రయత్నించారు. జడ్జిని వేస్తే మేము కోపపడడం లేదు. ఆ జడ్జి వ్రాసిన రిపోర్టు తప్పుఅని చెబుతున్నాము. గజేంద్రగడ్కర్ రిపోర్టు — అది సెంట్రల్ వ్యవహారం. వారు ఆలోచిస్తున్నారు. ఇందులో కాటగిరైజ్ చేశారు, 70-109 రూ ల వరకు వున్నవారికి జీతం 47 రూ.లు పెంచాలన్నారు. ఇది దేనిమీద ఆధారపడింది అంటే....దేశంలోవున్న కాస్ట్ ఆఫ్ లివింగ్ మీద ఆధారపడింది. కాస్ట్ ఆఫ్ లివింగ్ గురించి నాలుగవ పంచవర్ష ప్రణాళిక మెమొరాండములో ఒకమాట చెప్పారు. ఆ క్రిందటి మూడుసంవత్సరాలు లెక్కవేస్తే 36 పాయింట్స్ రెయిజ్ అయిందన్నారు. అది చాల అలార్మింగుగా వుందని మెమొరాండంలోని 4 వ పేజిలో దానిని కంట్రోలు చేయకపోతే ఎకానమీ అప్‌సెట్ అవుతుందని, కనుక యీ వేళ దానిని రెస్ట్రిక్టు చేసుకొనే పరిస్థితి వుంది. ఆ కాస్ట్ ఆఫ్ లివింగునే యీవేళ చూచినట్లయితే 1966 జులైలో ఫుడ్ కాస్ట్ 201 పాయింట్స్ వుంటే జూలై 67 లో 267 పాయింట్స్ వున్నది. అంటే ఒక్క సంవత్సరంలో 60 పాయింట్స్ రెయిజ్ అయిపోయిందనేది మరచిపోవడానికి వీలులేదు. ఈ అంకెలు సెంట్రలుగవర్నమెంటు ఎకనామిక్ సర్వేవారు— ఇది వారానికి ఒకసారి వస్తుంది – పి. ఐ. బి వారు యిస్తున్న లెక్కలు. ధరల పెరుగుదలకు అనుగుణంగా యివ్వడానికిబదులు ఆంధ్ర ఫైనాన్సెస్ యిబ్బందిగా ఉన్నాయి కనుక తగ్గించేపద్ధతిలో వారికి యిబ్బంది లేకుండా చేస్తున్నామని, వున్నవాటినే అన్యాయం చేసినట్లయితే ఏమిచెప్పుకోవాలో అర్థంకాకుండావుంది. ఈ రిపోర్టు అచ్చువేయనందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆయనకు యిచ్చిన డబ్బే వేస్టు, అటువంటప్పుడు ఈ పుస్తకాలగురించి ఖర్చు మరింత వేస్టు ఎందుకు? ఆయనమీద వేస్టే కాకుండా, దీనిని అచ్చువేయించడం యింకొక వేస్టు. మనమంతా ఒక ప్రొసెషను నడిపి ఊరుబయటకు తీసుకుపోయి అగ్నిహోత్రునికి ఆహుతిచేస్తే దేశానికి కొంత సహాయం చేసినట్లవుతుంది ఇదికూడా పోతే యేమిచేస్తారు అన్నట్లుగా చలపతిరావుగారు అన్నారు. ఇది పోయినంత మాత్రాన యేమీ ప్రమాదం లేదు. మళ్ళా వున్న రేషనల్‌తో ఒక రిపోర్టు తయారు చేయాలి. అయితే, ఒక రిపోర్టు తయారుచేయమనడం, అది కాదనడం, మళ్ళా యింకో రిపోర్టు అనడం–ఇదంతా మంచిది కాదనవచ్చు. కాని చలపతిరావుగారుకూడ యీ రిపోర్టుమీద సంతృప్తి ఎక్స్‌ప్రెస్ చేయలేకపోయారు. అయితే యేమి చేయాలనేది నేను చెప్పినంత గట్టిగా చెప్పలేదు. ఈవేళ కాస్టు ఇండెక్స్ కట్టేటప్పుడు చాలతప్పులు వున్నాయి. మన ఎకనామిక్‌బ్యూరో ఉన్నది. వీరు చెప్పేవాటికి అసలువాటికి ఎంతో తేడాలు వుండవు, తేడా ఒకటి రెండు లక్షలు మాత్రమే వుంటుంది. గుంటూరుజిల్లాలో పొగాకుపంట యెంత ఉందంటే ఎక్సయిజు డిపార్టుమెంటువారు రెండులక్షల అరవై వేలు అంటే వీరు లక్ష అరవైవేలు అన్నారు ఒక లక్ష మాత్రమే తేడా. తప్పో, రైటో-ఇన్‌స్టిట్యూషను వుంది. దానిమీద ఆధారపడాలి. వారు యిస్తున్న లెక్కలప్రకారం మనం చేయవలసింది ఏమంటే స్టాటిస్టిక్స్ తీసుకొని. బేసిక్‌గా ఎక్కాలపుస్తకంమాదిరిగా చెప్పవచ్చు. కాస్టు ఇండెక్స్ పది పాయింట్స్

పెరిగినప్పుడు 'ఇంత' ఇవ్వాలనే ఫార్ములా ఒకటి పెట్టుకోవాలి. అట్లాచేస్తే సెంట్రలు గవర్నమెంట్లు, ప్రొవిన్షియల్ గవర్నమెంటు రెండుకూడ యిస్తాయి. ప్రొవిన్షియల్ గవర్నమెంటు రూరలు ఇండెక్సు తయారుచేస్తోంది, కాని మనకు యిచ్చే రిపోర్టులో అది యెప్పుడూ యివ్వడంలేదు. తప్పించుకుంటున్నారు. సిటీకి సంబంధించిన యిండెక్సు, ఆల్ ఇండియా ఇండెక్సు, హోల్‌సేల్ ఇండెక్సు యిస్తున్నారుకాని గ్రామసీమలకు సంబంధించినది యివ్వడంలేదు. అడివరం, మాధవరం అలమూరు, పుట్టంగి-యీ నాలుగు గ్రామాల లెక్కలు తీస్తున్నారు. అవి ఎవరికైనా కావాలంటే యిస్తారుకాని ఎకనామిక్ ఎఫెయిర్స్ డిస్కస్ చేసినప్పుడు ఎకనామిక్స్ బ్యూరోలో యివ్వడంలేదు. ఎకనామిక్ సర్వే అని బడ్జెటులో యిస్తారు. అందులోకూడ ఎప్పుడూ యివ్వలేదు. ఇది చాల ఘోరకలిగా వుంది. పుట్టంగిలో లెక్కవేసినట్లయితే 601 పాయింట్లు అయింది. మాధవరంలో 801 పాయింట్లు అయింది. హయ్యస్టు పాయింట్సు అగుపడుతున్నాయి కనుక అది కంటికి కనబడకుండా వుండడానికి; స్టేటులో కాకుండా సిటీలలో ఉన్నది యిస్తున్నారు. ఎకానమీ అంతా అధ్వాన్నమవుతోంది. ధరలు పెరుగుతున్నాయి. దీనిని విచారించడంలేదు. అంతా లంచగొండితనం అంటున్నారు. తెలుగులో ఒక సామెత ఉంది. అత్త కోడలికి దొంగతనం నేర్పుతుందిట. సఫిషియంట్‌గా అన్నం పెట్టకపోతే ఆమె లేనప్పుడు తినడానికి ప్రయత్నంచేస్తుంది. ప్రభుత్వం ఉద్యోగస్థులకు యిబ్బందిపడకుండా తాళలసినంతగా యివ్వలేకపోతున్నది. కంటెంటెడ్ అడ్మినిస్ట్రేషన్ పెట్టుకోలేకపోతే దెబ్బతింటున్నాము. స్టాఫును ఎక్కువగా ఖర్చుచేస్తున్నామని అంటారు. ఇదంతా ప్లానింగు పేరుతో చేసిన పొరపాటని జ్ఞాపకం పెట్టుకోవాలి. ప్లానింగు పేరుతో ఉద్యోగాలు పెంచారు, పెంచారు, బాగా ఎక్కువగా పెంచారు. అవి యిప్పుడు మాన్‌స్టరుగా తయారై, ఎటుచూచినా మింగటానికి తయారవుతున్నాయి. జీతాలు యివ్వడానికి డబ్బు లేదు. పాపుమ్మంటే పర్ఫెక్షన్ ప్రాబ్లెమ్, వుంటాలంటే ఎకనామిక్ ప్రాబ్లెమ్ — ఇదంతా ఎవరినైనా నెట్టడానికి ఇటువంటి కమిషనులు వేస్తున్నాం. ఇవాళవున్న ఆర్థిక విధానం సమన్వయంచేసి క్రిందివారికి కావలసిన సౌకర్యాలు యివ్వాలి. పైవారికి యివ్వకపోయినా పరవాలేదు. ఇండస్ట్రియలు లేబర్లు, గవర్నమెంటులో వున్న లేబర్లు వుండి, వారిని లేబరు క్రింద లెక్కకట్టము, ఉద్యోగస్థుల క్రింద లెక్కగట్టము. వారిలో డిస్‌కంటెంటుమెంట్ వచ్చింది, స్ట్రయిక్సు వచ్చాయి అంటారు. మనం యిచ్చినదబ్బు వారి పొట్టమీద స్ట్రయిక్ చేస్తోంది. బజారుకుపోతే అది స్ట్రయిక్ అవ్వడంవల్ల గత్యంతరంలేక స్ట్రయిక్ చేస్తున్నారు. తరిమికొట్టడం తప్పకుండా స్థాపితంచేసి, ఫ్రాంక్‌గా థింక్ చేస్తే, న్యాయంగా యిస్తే సంతోషిస్తాము. లేకపోతే వున్నవారు ఇంతవరకైనా సంతోషిస్తారని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. శివయ్య:— అధ్యక్షా, జీతాలవిషయం గురించి ఒక విధమైన స్పష్టమైన అభిప్రాయం ఎవరికీ లేదని, మనవిచేయవలసి ఉన్నది. జీతాలు ఏ basis మీద fix చేయాలనేది ప్రధానమైన సమస్య. ఈరోజున ఉన్న ఆర్థిక పరిస్థితులు ఏమిటి? ఒక్క కుటుంబానికి ఎంత కావాలి, ఎంత అవసరం ఉన్నది? జైలులోవేసినవారికి బ్రతకడానికి కొంత వేస్తారు. కనీసం ఉద్యోగులైనా మరొకరైనా రెండుపూటలు తిండితిని జీవించడానికి ఎంత అవసరం ఉన్నదో ఆ ప్రాతిపదికమీద ఆలోచించి జీతాలు

fix చేస్తే ఇంత గందరగోళం రాదని నా అభిప్రాయం. నేను ప్రత్యక్షంగా పుత్తూరు తాలూకాలో నాలుగు చిన్న పట్టణాలలోను నాలుగు చిన్న గ్రామాలలోను వెళ్ళిచూచాను. సామాన్యమైన ఒక clerk, Teacher, Peon ఇండ్లకువెళ్ళి అక్కడ కూర్చుని ఆడవారిని అడిగాను. తెల్లవారితే చలిదిఅన్నం, ఊరగాయ; మధ్యాహ్నం చారు-రసం అంటారనుకోండి- ఆకుకూర, ఊరగాయ, మజ్జిగ తరువాత మధ్యాహ్నం రసమే రాత్రికి ఉంచుకుని మధ్యాహ్నం item ఒకటి తీసివేసి లెక్కవేస్తే ముగ్గురు adults, 2 childern కు రు 150 లు అవుతుంది. ఇంతకు తక్కువ అయితే సాధ్యంకాదని మీకు మనవిచేస్తున్నాను. ఇందులో గుడ్డలు మందులు చేరలేదు. అవికూడా include చేస్తే 10 వేల జనాభాకలిగిన ఏ Town అయినా రు 200 లు నెలకు ఖచ్చితంగా అవసరమని రుజువైనది. నేను ఒకణ్ణేకాదు; కొంత మంది స్నేహితులముకూడా కలిపి calculate చేసాము. కనీసం రు 150లు-రు 200 లు లేనిదే జీవించలేరనేది స్పష్టం. ఈ దేశంలో రెండవప్రపంచయుద్ధం అయిపోయినతరువాత లంచగొండితనం విపరీతంగా పెరిగింది. It has reached the highest climax now. This can be termed by another name. There is no corruption; it is replaced by 'mamool'. ఎక్కడకుపోయినా మామూళ్లు ఇచ్చుకుంటూ ఉంటారు. From top to bottom, these things are there, whether some agree with me or not facts are facts; it is in existence. కారణం-రెండవప్రపంచయుద్ధం అయినతరువాత ధరలు పెరగటవల్ల కొద్ది జీతాలు పెంచలేదు. కాబట్టి వేరేమార్గంలోనైనా కుటుంబాలను పోషించుకోడానికి ఇటువంటి కార్యక్రమాలకు దిగాడు. ఈరోజున ఆస్తులు సంపాదించుకోవాలని లక్షలు, కోట్లు సంపాదించుకోవాలనే సమస్యలోకివచ్చింది. స్థూలంగా ఆలోచనచేసి సరియైన జీతాలు ఉద్యోగులకు ఇవ్వగలిగితేనే ఒక పటిష్టమైన ప్రభుత్వం ఏర్పరచడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే సాధ్యంకాదు. మొన్ననే ఎన్నికలు జరిగాయి. పోరాటం చేసుకున్నాము. కాంగ్రెసువారు గెలిచారు. అయిదు సంవత్సరాలు సుస్థిరంగా ఉంటామని అనుకుంటున్నారు. ఉండవచ్చును. ఫరవాలేదు. ఈ అయిదు సంవత్సరాలైనా పటిష్టమైన ప్రభుత్వం ఇవ్వగలుగుతారా, మీరు చెప్పేది ఆచరణలో పెట్టగలుగుతారా. [illegible] మీరు చెప్పేది ఆచరణలో పెట్టడం సాధ్యంకాదని చెబుతున్నాను. కారణం ఏమిటంటే corruption root out చేస్తేనేకాని a sort of national interest create చేస్తేనే కాని సక్రమమైన ప్రభుత్వం నడిపించడం సాధ్యంకాదు. మొట్టమొదట ప్రాతిపదిక ఏమిటంటే- డిపార్టుమెంటులోని officials విషయం ఆలోచించి సక్రమమైన line లోనికి తెస్తేనే ప్రభుత్వం ఆర్డర్లు యిచ్చినా ఆచరణలోనికి వస్తాయికాని లేకపోతే సాధ్యంకాదు. ఏ ఆర్డర్లు వేసినా in effective అవుతాయి. నేను ఎంతోమంది petty peons ను constables ను lower class వారిని అడిగాను. వాకు రు 75 లు వస్తే ఏమి చేయాలని అంటున్నారు. ధాన్యం ధర ఎంత? ఏవిధంగా మిగతా వస్తువుల ధరలు పెరుగుతున్నాయి? వీటిని దృష్టిలోపెట్టుకుని కనీసవేతనాలు నిర్ణయించకపోతే ప్రభుత్వం ఉన్నప్పటికి ప్రభుత్వ ఆదేశాలను సక్రమంగా implement చేయడం జరుగదని నా బాధ. N. G. Os. జీతాలు, G. Os. జీతాలనికాదు, ప్రభుత్వం సక్రమంగా నడిపించడానికి చెప్పే ప్రణాళికలు సక్రమంగా అమలుచేయడానికి ఏవిధంగా సాధ్యం అవుతుంది? కరప్షన్ అనేదితీసివేసి మామూళ్లు అంటున్నారు. ఈవిధంగా అయితే

రేపు మేము అధికారంలోకివచ్చినా ఏమి చేయాలని మా బాధ. కేరలో యిచ్చారాఅని చలపతిరావుగారు చెప్పారు. వారి విషయం వదలివేస్తే మనమైనా సక్రమమార్గంలో పోవాలికదా. హైకోర్టు జడ్జీగారిని పే కమీషనర్‌గా వేశారు. కామర్స్ కాలేజి ప్రిన్సిపాలుగా ఉండి కరప్షన్ కారణంవల్ల ఉద్యోగంలోంచి తొలగించిన అనంతరామన్ అనే వ్యక్తిని Adviser గా వేశారు. He is the adviser to this commission, most absurd in my view. The very basis itself is wrong. కామర్స్ కాలేజి ప్రిన్సిపాలుగా ఉంటూ కరప్షను కారణాలపై remove చేయబడిన వ్యక్తి adviser గా ఉండి తయారుగావించిన రిపోర్టుయిది. మొదట యీ కమిషన్ అప్పాయింట్ చేయడంలోనే పొరపాటు జరిగింది. ఎవరెవరికి ప్రాతినిధ్యం ఉండాలనేది చూడకుండా జుడీషియల్ డిపార్టుమెంటులోమాదిరి behave చేసినది. బెంగుళూరు పై జాగ్‌లోను కూర్చుని ఎంక్వయిరీలు పెడితే ఏమైనా సాధ్యపడుతుందా? Basic గానే తప్పు జరిగిందని నా అభిప్రాయం. The basis of the commission. is to fix up the scales of pay. Main గా తీసుకున్నప్పుడు per capita income తీసుకుని ఆలోచిస్తారా? కోట్లు ఆదాయం వచ్చే టాటా బిర్లాలకు సామాన్యులను కలిపి 426 రూపాయిలు per capita ఉందని తీసుకుని దానిని మూడుచేత హెచ్చించి లెక్కవేసి, నిత్యజీవితానికి రు. 100 లు basic గా ఉంటే చాలునని ఆలోచిస్తారా? A family needs Rs. 94 per month, according to the Bureau of Statistics and Economics. వారికి ఈ figures ఎక్కడనుంచి వచ్చాయి? గ్రామాలకువెళ్ళి చూచారా? Towns లో వెళ్ళి విచారించారా? ఏవో కొన్ని figures పట్టుకుని 96 are sufficient for a family అని దానిని తీసుకుని scales fix చేస్తారా? అది సాధ్యం అవుతుందా? ప్రభుత్వానికి capacity లేదుకాబట్టి ఈవిషయందృష్టిలో increase చేయడానికి సాధ్యంకాదని ఒక కారణంగా చెప్పారు. ప్రభుత్వానికి capacity లేదా? ఎందుకులేదు..ఆలోచించండి. 1958-59లో ఆంధ్రప్రదేశ్ బడ్జెటులో 28% జీతాలక్రింద పోతే 1966-67 లో 24% కు దిగింది.

Mr. Chairman:— The House stands adjourned to 8-30 A. M. tomorrow.

(The House then adjourned till Half-fast Eight of the clock on Tuesday, the 12th September 1967)